ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

శనివారం 12 ఆగస్టు 2017



బ్రహ్మానందరెడ్డి(టీడీపీ)

శిల్పా మోహన్‌రెడ్డి (వైసీపీ)

నంద్యాల పందెం

◆ ఉత్కంఠ రేపుతున్న బెట్టింగ్‌లు

◆ ప్రస్తుతానికి అడ్వాన్స్‌లు ◆ చివరి మూడు రోజులు కీలకం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):
బెట్టింగ్‌లు అంటే చాలు చెవి కోసుకుంటారు. అది క్రికెట్ కావచ్చు.. కోడి పందాలు కావచ్చు. ఎక్కడో జరిగే కబడ్డీ పోటీలు కావచ్చు. ఎక్కడ ఏం జరిగినా.. ఇక్కడి వారు బెట్టింగ్‌లకు దిగుతారు. బెట్టింగ్ అంటే అంతపిచ్చి. అలాంటిది అత్యంత కీలకమైన నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు ఎవరిది అనే దానిపై చర్చ జరుగుతున్నప్పుడు పందెం కట్టకుండా ఊరుకుంటారా.. అందుకే రెండు వారాల ముందుగానే రంగంలోకి దిగారు. ఈ ఎన్నిక ఫలితం ప్రధాన పార్టీల భవితవ్యం పడనుంది. అందుకనే ఇప్పుడు ఎవరిని కదిపినా నంద్యాలలో సీను ఎలా ఉండబోతుంది అనేది ప్రశ్న. దీనికి సమాధానంగా టీడీపీ, వైసీపీ అనుకూల వర్గాలు ఎవరు మట్టుకువారు రకరకాల అంచనాలు వేస్తున్నారు. పనిలో పనిగా మా పార్టీ గెలుస్తుందంటే కాదు కాదు మా పార్టీయే గెలుస్తుందంటూ పందాల రూపంలో కాలు దువ్వుతున్నారు. ఇప్పుడిప్పుడే ఎన్నికల వాతావరణం వేడెక్కుతుండగా బెట్టింగ్‌లు పుంజుకోబోతున్నాయి. ఫలితం తాము కోరుకుంటున్న పార్టీవైపే ఉండబోతుంది అనే ఒకే ఒక్క ధీమాతో వేల రూపాయలు పందాలు కాస్తున్నారు. రానురానూ ఇది ముదిరే పరిస్థితి కనిపిస్తోంది. అయినా తొలి అడుగులోనే కొందరు వైసీపీ, టీడీపీలు గెలుస్తాయని విడివిడిగా లక్ష రూపాయల వరకు పందాలు కాస్తున్నారు. ఇంకొందరు ■మిగతా 15వ పేజీలో..

ఏలూరులో గరగపర్రు టెన్షన్

■ పూర్తిస్థాయిలో పరిహారం అందలేదని బాధితుల ఆరోపణ

■ కలెక్టర్‌ను కలిసేందుకు బస్సులో వెళుతుండగా అడ్డుకున్న పోలీసులు

■ దళితుల వాగ్వాదం.. ఉద్రిక్తత

■ కలెక్టర్ భాస్కర్ హామీతో సద్దుమణిగిన సమస్య

■ వివరాలు 7వ పేజీలో..






జీఎస్టీ దో చెయ్..

● అమాయకులతో ఆటలు

● సరుకులన్నీ పెరిగాయంటూ ప్రచారం

● అదుపాజ్ఞలు లేవు.. మార్కెట్‌లో ఎవరిష్టం వారిది

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):
జీఎస్టీతో ధరలు పెరగడం ఖాయం. జీఎస్టీ అమలుకు ముందు జరిగిన ప్రచారం ఇది. దీనినే అక్షరాల మార్కెట్ చేసి చూపిస్తున్నారు. అమాయకుల జేబులు ఖాళీ చేస్తున్నారు. అదుపుచేసే వారు లేరు.. పరిశీలించి తప్పని చెప్పేవారు అంతకంటే లేరు. వ్యాపార వర్గాలకు ఇదే కలిసొచ్చింది. ఒక వస్తువుపై పెరిగిన, తరగిన పన్ను ఎంతనే విషయంలో ఇప్పటికే దఫాలు వారీగా అవగాహన సదస్సు నిర్వహించారు. అది కూడా వ్యాపార వర్గాలతోనే. ఇంకేముంది దీనినే సాకుగా తీసుకున్నారు. మార్కెట్‌లో ఏ వస్తువు కొనుగోలు చేసినా ఇప్పుడు ధర పెరిగింది. దీనివెనుక జీఎస్టీ మహిమ ఉంది. కేంద్రం కొత్తగా పన్నులు పెంచింది. దీని ప్రకారమే ధరలు పెరిగాయని చెబుతున్న వ్యాపారవర్గాలు ఒక్కోచోట ఒక్కో రకంగా వస్తువుల ధరలు పెంచారు. నిలదీసి అడిగితే తప్ప ధరలు తగ్గే పరిస్థితి లేదు. వాస్తవానికి రెండు నెలలుగా జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఏం జరగబోతోందనే చర్చల్లో రకరకాల అపోహలు బయటకు వచ్చాయి. వీటిలో కొన్నింటికే పరిష్కారమార్గాలు చూపారు. మరికొన్నింటిని గాలికొదిలేశారు. వినియోగదారులకు దీనిపై పూర్తిస్థాయి అవగాహనకు రాలేదు. అంతకంటేమించి వ్యాపారులు చెప్పిందే ధర అన్నట్టుంది మార్కెట్ పరిస్థితి. దీంతో ఇప్పటికే లక్షలాది రూపాయలు వ్యాపారులకు అదనంగా చేకూరుతుండగా వినియోగదారుల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. ఉదాహరణకు ఒక వస్తువు ధరపై 12 శాతం ■ మిగతా 15వ పేజీలో..



పెళ్లి సీన్ మార్

పెళ్లి సీన్ మారింది. కట్న కానుకలకంటే.. కల్యాణాన్ని ఘనంగా చేయాలని కోరుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఈవెంట్ మేనేజర్ల రాకతో ఇది మరింత సులభమైంది. ఖర్చు ఎంతైనా పర్వాలేదు. మా పిల్లల పెళ్లిని ఊరూరా చెప్పుకోవాలని తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టే ఇటీవల కాలంలో పెళ్లిళ్లు సినిమాలను తలపిస్తున్నాయి. నయాట్రెండ్ వివాహాలపై ప్రత్యేక కథనం.

(జంగారెడ్డిగూడెం):
'పెళ్లికి ఇంకా ఇరవై రోజులే గడువుంది. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. బంధువులు, స్నేహితులు తలో చేయి వేస్తే కానీ పనులు ఓ కొలిక్కి రావు' అంటూ కంగారు పడాల్సిన పని లేదు. ఇప్పుడు ట్రెండ్ మారింది. డబ్బుంటే చాలు.. పెళ్లిళ్లు ఘనంగా జరిపించేందుకు ఈవెంట్ మేనేజర్స్ సిద్ధంగా ఉన్నారు. నేరుగా ■ మిగతా 15వ పేజీలో..

◆ ఈవెంట్ ఆర్గనైజర్‌లే బంధువులు

◆ పెళ్లికొచ్చిన వారికి రాచమర్యాదలు

◆ సినిమాలను తలపించే డెకరేషన్స్

◆ పసందైన విందు.. వినోదాలు

◆ రోజుల వ్యవధిలో చకచకా ఏర్పాట్లు

◆ విదేశాల్లోని బంధువులకు లైవ్ టెలికాస్ట్

◆ నయా ట్రెండ్ వివాహాలు

◆ ఖర్చుకు వెనుకాడని పెళ్లి పెద్దలు

ఖరీదైన కల్యాణ మండపం

నేటి నుంచి నాలుగు రోజులపాటు బ్యాంకులకు సెలవ్

■6లో..

ఇసుక ధరలు ఖరారు

అధిక మొత్తం అడిగితే.. పరిష్కార వేదికకు ఫోన్ చేయండి : మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ■15లో..

యువతరంగాలు.. మారుతున్న ఆలోచనలు

■8లో..

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

■16లో..



జిల్లాలో 25,128 మంది లబ్ధిదారులకు

రూ.523 కోట్ల రుణాలు

పి.సూర్యారావు, లీడ్ బ్యాంకు మేనేజర్



నరసాపురం అర్బన్ : వివిధ బ్యాంకుల ద్వారా 2017- 18 ఆర్థిక సంవత్సరానికి గాను 25 వేల 128 మంది లబ్ధిదారులకు రూ.523 కోట్ల రుణాలు అందజేయాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఆమోదం తెలిపింది.. ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తుదారులకు రుణ మంజూరు మౌఖిక పరీక్షలు జరగనున్నందున జిల్లా వ్యాప్తంగా బ్యాంకర్లు, మండల అధికారుతో సమావేశాలు నిర్వహిస్తున్నామంటున్న లీడ్ బ్యాంకు మేనేజర్ పి.సూర్యారావుతో ముఖాముఖీ..

ఏఏ కార్పొరేషన్ ద్వారా ఎంతెంత రుణాలిస్తున్నారు?

జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఆమోదం మేరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 9,252 మంది లబ్ధిదారులకు రూ.198 కోట్లు, బీసీ కార్పొరేషన్ ద్వారా 5,348 మందికి రూ.107 కోట్లు, ఎస్టీ యాక్షన్ ప్లాన్‌లో 718 మందికి రూ.11.20 కోట్లు, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 338 మందికి రూ.15 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీలు 320 మందికి రూ.10 కోట్లు, 152 మంది దివ్యాంగులకు రూ.1.8 కోట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా 9వేల మందికి రూ.180 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయించాం.

ఇవి ఎప్పటిలోగా లబ్ధిదారులకు అందుతాయి?

ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు జరిగిన ఇంటర్వ్యూలలో లబ్ధిదారులను ఎంపిక చేస్తాం. ఏరోజుకారోజే లబ్ధిదారులను ఎంపిక చేసి ఖరారు చేస్తాం. దీని కోసం ముందుగానే కసరత్తు చేస్తున్నాం.

గతంలో తీసుకున్న రుణాల రికవరీ ఎలా ఉంది?

2016- 17లో రుణాలు తీసుకున్నవారు ఈ ఆగస్టు నెలాఖరులోగా యూనిట్లు ఏర్పాటు చేయాలి. అవి చూశాకే వారికి తదుపరి రుణం అందజేస్తాం. అంతా బ్యాంకు, మండల అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతుంది.

కౌలు రైతుల సమస్యకు పరిష్కారం ఏమిటి?

కౌలురైతులకు రుణాలివ్వడంలో రాష్ట్రంలో మన జిల్లా ముందుంది. 2018 మార్చి నాటికి జిల్లాలో కౌలు రైతులకు రూ.652 కోట్లు రుణాలివ్వాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికి రూ.220 కోట్లు ఇచ్చాం. గుర్తింపు కార్డులు కలిగిన కౌలుదారులకు మాత్రమే రుణాలు మంజూరు చేస్తారు.

డ్వాక్రా మహిళల రుణాలు ఎంతమేర ఇచ్చారు?

జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ.2500 కోట్లు రుణాలిచ్చాం. రికవరీ కూడా చాలా మెరుగ్గా ఉంది. సకాలంలో రుణం చెల్లించేవారికి వడ్డీ రాయితీ ఇస్తున్నాం.

ఎడ్యుకేషన్ రుణాలు ఇస్తున్నారా?

విద్యాలక్ష్మి అనే పోర్టర్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుంటే సంబంధిత బ్యాంకు అధికారులు ఇంటికి వచ్చి విచారించి రుణం మంజూరు చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలో రూ.130 కోట్లు ఇచ్చారు.

చిన్నతరహా పరిశ్రమల రుణాలు ఎంత ఇచ్చారు?

ముద్రా రుణాలు రూ.5 లక్షల వరకు ఇస్తున్నాం. స్టాండ్ అప్ ఇండియా స్కీమ్‌లో రూ.10 లక్షల నుంచి కోటి వరకు ఇస్తున్నాం. పరిశ్రమల స్థాపన అధికారుల పర్యవేక్షణలో ఉంటుంది. ముందుగా యూనిట్ స్థాపించిన తరువాతే రుణాలిస్తారు..



సాహితీ వనంలో వటవృక్షం

బహుముఖ ప్రజ్ఞాశీలి 'లింగం' కవి

కళారంగానికి ఉత్తమ సేవలు

వీరవాసరం:

కవిత్వం, పద్యరచన, గేయరచన, కథారచన, నాటకరచన వంటివి సాహిత్య ప్రక్రియలు....వీటిలో అంతర్భాగంగా చిత్రలేఖనం, సంగీతం, కవిత్వం వంటి కళలకు సమాజంలో ఎంతో గౌరవం, గుర్తింపు.. సాహితీ, నాటక, కళా రంగంలోనూ ఉన్న ప్రజ్ఞావంతులతో లింగం సత్యనారాయణ ఒకరు. ఎనిమిది దశాబ్దాల వయసులోనూ ఆయన కళామతల్లి సేవలో తరిస్తున్నారు. నాటక రచయితగా, కవి, రంగస్థల నాటిక, నాటక ఏకపాత్రల, గీత కథల రచయతగానూ, సాహిత్య సద్విమర్శకుడిగా రంగస్థల, పరిషత్ నాటిక పోటీలకు న్యాయనిర్ణేతగానూ బహుముఖ ప్రజ్ఞ ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సాహితీ సేవనే ప్రవృత్తిగా ఎంచుకున్నారు. సాహితీ వేత్తగా బహుముఖ ప్రజ్ఞ సొంతం చేసుకున్న సత్యనారాయణను లింగం అని అభిమానులు వ్యవహరిస్తారు. లింగం పేరుతోనే రచనలు కొనసాగించి లింగం కవి అయ్యారు.

1960లో అల్లరి సూర్యం నాటికతో నటుడిగా

జంద్యాల పాపయ్యశాస్త్రి రచన అయిన అల్లరి సూర్యం నాటికతో లింగం సత్యనారాయణ రంగస్థల నటుడిగా సూర్యం పాత్రదారి వేషంతో ప్రవేశించారు. లాంతర్ల వెలుగులోనూ, తరువాత పెట్రోమాక్స్ లైట్లు వెలుగులోనూ ప్రదర్శనలు ఇచ్చేరోజులవి. రంగస్థలం నటనతో పాటు, నాటక రచనలకు దారితీసింది. రచయతగా 52 పుస్తకాలు రచించారు. వాటిలో 19 పుస్తకాలు ప్రచురణకు నోచుకున్నాయి. సాంఘికం, పౌరాణికం, చారిత్రాత్మకం కలిపి 45 ఏకపాత్రలు రచించారు. నటులచే నటింప చేయించారు.

నాటక రచనలు


రంగస్థల నాటకాలుగా సంఘసేవ, బొట్టుపెట్టు, ఈసంఘం మార్చిన మనిషి, నమ్మితే నరకం, సర్ధార్ భగత్‌సింగ్, కళ్యాణ తిలకం సుగ్రీవ పట్టాభిషేకం. రంగస్థల నాటికలు చీకటిలో దీపల, హెచ్చరిక రాలిన రేకులు, ఓరోజు రాత్రి, రావణ, అగ్నిగుండం(స్త్రీలేదు),బుద్దం శరణం గచ్ఛామి, సత్యవంతుడు, దర్పణం, పోలీస్‌స్టేషన్, గాలివాన, సిగ్గు, సర్దార్ భగత్‌సింగ్ (రేడియో) రచించారు. ఇవికాక లలితగీతాలు, కవితా సంపుటి, కథల సంపుటి, భక్తిరస గ్రంథాలు, కావ్యాలు రచించారు. శ్రీమావుళ్ళమ్మ అమ్మవారిపై స్తోత్ర మకరందం, నవుడూరు జంక్షన్‌లోని శ్రీ రమాసమేత సత్యనారాయణస్వామి మహాత్మ్యం, స్వామి చాలీసా, సత్యదేవుని మేలుకొలుపు, వాల్మీకి రామాయణంలో రంగస్థల ఏకపాత్రాభినయ తోరణం (102 పాత్రలు) ఉన్నాయి.

సాహితీ, సేవా కార్యక్రమాలు

కళామతల్లి సేవకు అంకితమైన లింగం 1994 లోనే చైతన్య సంగీత సాహిత్య నాటక కళాపీఠం ఏర్పాటు చేశారు. నాటకాల ప్రదర్శన, వివిధ అంశాలపై ఉపన్యాసాలు, కళాకారులకు కళాపీఠం ద్వారా సత్కారాలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూనే కళాపీఠం కేంద్రం అయిన నవుడూరులో కవి సత్కారాలు చేస్తున్నారు. సంక్రాంతి, ఉగాది, దీపావళి సందర్భాలలో కవి సత్కారాలతో పాటు కవిసమ్మేళనాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. అదేవిధంగా వివేకానంద సేవాసమితి పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సొంత సొమ్ము, దాతల సహకారంతో వృద్ధులకు పింఛన్లు అందిస్తున్నారు. గ్రామంలోని నిరుపేదలను గుర్తించి 30 మంది వృద్ధులకు రూ.100 చొప్పున ప్రతీనెలా రెండవ తేదీన అందజేస్తున్నారు.

ఎన్నో సన్మానాలు..పురస్కారాలు

బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనగా సత్యనారాయణకు ఎన్నో సన్మానాలు, సత్కారాలు జరిగాయి. కృష్ణ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎన్నో నాటక రంగ వేదికలు, నాటక పరిషత్‌లలో సన్మానాలు జరగటమే కాక, కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన సమయంలోనూ సత్కారాలు అందుకున్నారు. ఇప్పటివరకూ సుమారు 200 పైబడి సన్మానాలు, సత్కారాలు జరిగాయి.అలాగే ఎన్నో బిరుదులను ప్రధానం చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ లింగం కవిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. విజవాడలో జరిగిన పురస్కార వేడుకల్లో ఈ పురస్కారం అందుకున్నారు. తాడేపల్లి గూడెంలోని బీవీఆర్ కళాకేంద్రం జీవిత సాఫల్య పురస్కారం ఇచ్చి సత్కరించింది.





సత్యదేవుని పై లింగం కవి చేసిన మేలుకొలుపు పుస్తకం

సుబ్రహ్మణ్యేశ్వర కళా పరిషత్ వేదికపై సత్యనారాయణకు సన్మానం

నాటకరంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నాటకరంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. కునారిల్లిపోయిన నాటకరంగాన్ని ప్రభుత్వం ఓశాఖను ఏర్పాటు చేసి నటులకు పారితోషకం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలా అయితేనే సమాజంలో సాంఘిక నాటికలకు జీవం పోసినట్టు అవుతుంది.

- లింగం సత్యనారాయణ, నవుడూరు

అందరికీ 'గ్యాస్' సిద్ధం

ప్రభుత్వ లక్ష్యం మేరకు విరివిగా దీపం పథకాలు

15 లక్షల దాటిన కనెక్షన్ల పంపిణీ

తణుకు: జిల్లాలో నివశించే ప్రతీ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతీ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందించడానికి అధికార యంత్రాంగం నడుం బిగించింది. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ పూర్తి స్థాయిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లి మిటెడ్, భారత్ పెట్రోలింగ్ లిమిటెడ్, హిందూస్థాన్ పెట్రో లింగ్‌లిమిటెడ్ ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించారు. దీపం పథకం ప్రవేశపెట్టి సుమారు 20 ఏళ్ల గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో అందించిన దాఖలాలు లేవు. కలెక్టర్ భాస్కర్ ఆదేశాల మేరకు పొగ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టారు.

15 లక్షలు పైబడిన కనెక్షన్ల పంపిణీ ..

జిల్లా వ్యాప్తంగా సుమారు 14 లక్షల కుటుంబాల వరకు ఉన్నాయి. అయితే ప్రస్తుత కనెక్షన్లు అన్ని రకాలు కలిపి 15 లక్షల 72 వేలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కుటుంబాలకు మించి కనెక్షన్లు ఉన్నాయని తెలుస్తోంది. 66 ఏజెన్సీల ద్వారా గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్లు లేని కుటుంబం ఉండకూడదనే లక్ష్యంతో దరఖాస్తుదారులందరికీ అందజేశారు.

పెండింగ్ దరఖాస్తులు లేవు..

గ్యాస్ కనెక్షన్లు కావాలనే దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్టు ఎక్కడా లేవు. ఇంకా కావాలని ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే తక్షణమే అందించాలని ఆదేశాలున్నాయి. రేషన్ కార్డు ఉన్నా కూడా వారు ఇతర కుటుంబసభ్యుల వద్ద ఉండడం జరుగుతోంది. దీని వల్ల కార్డుదారుడికి గ్యాస్‌తో పని లేదు. సంచార జాతులకు కూడా రేషన్ కార్డులుంటాయి. కాని వారికి గ్యాస్‌తో సంబంధం లేదు. అటువంటి వారు లేరని అధికారులు తెలియజేస్తున్నారు.

ఉచితంగా గిరిజనులకు కనెక్షన్లు..

జిల్లాలోని గిరిజనులకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించాలని జిల్లా యంత్రాంగం భావించింది. దీని కోసం ఇప్పటివరకు కనెక్షన్లు లేని కుటుంబాలను గుర్తించారు. 1530 కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనక్షన్‌లు అందజేశారు. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్‌తో పాటు స్టవ్, లైటర్, పైపు అన్నీ ఉచితంగా అందజేశారు. గిరిజన గ్రామాల్లో సైతం గ్యాస్ వినియోగించే విధంగా అవగాహన పెంచి విజయం సాధించారు.

24 గంటల్లో కనెక్షన్లు మంజూరు చేస్తాం

అర్హులందరికీ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశాం. ఒకవేళ ఎవరికైనా కనెక్షన్లు కావాలని దరఖాస్తు చేసినట్టయితే 24 గంటల్లో మంజూరు చేస్తాం. జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు ఎక్కడా పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకున్నాం.

- సయ్యద్ యాసిన్, డీఎస్‌వో



ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్, జేసీ కోటేశ్వరరావు తదితరులు

పంచాయతీల్లో నేటి నుంచి

మీ సేవ

అధికారులతో కలెక్టర్ భాస్కర్ సమీక్ష

ఏలూరు సిటీ: జిల్లాలోని పంచాయతీల్లోని అన్ని మీసేవా కేంద్రాల ద్వారా శనివారం నుంచి పౌరసేవలు ప్రారంభించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ కె.భాస్కర్ చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీల పనుల ప్రగతిపై అధికారులతో కలెక్టర్ భాస్కర్ సమీక్షించారు. మినీ మీసేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సేవలతోపాటు పాస్‌పోర్టు, పాన్‌కార్డు, రైల్వే టికెట్స్, బీఎస్ఎన్ఎల్ బిల్లులు, ఆధార్, జీఎస్టీ, ఇన్‌కంటాక్స్ వంటి 160 రకాల కేంద్ర ప్రభుత్వ సేవలు కూడా పొందవచ్చని చెప్పారు. మినీ సేవా కేంద్రాల ద్వారా నిర్వహించిన లావాదేవీలపై ప్రతీవారం నివేదిక సమర్పించాలన్నారు. ప్రతీ పంచాయతీకి 2 కంప్యూటర్లు, 2 ప్రింటర్లు, ఒక స్కానర్, ఇన్వర్టర్ అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతీ డివిజన్‌లో మూడు మండలాలను ఎంపికచేసి పూర్తిస్థాయిలో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఏలూరు డివిజన్‌లో ఏలూరు, పెంటపాడు, గణపవరం, కొవ్వూరు డివిజన్‌లోని కొవ్వూరు, పెనుగొండ, తాళ్ళపూడి, జంగారెడ్డిగూడెం డివిజన్‌లోని జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కొయ్యలగూడెం, నరసాపురం డివిజన్‌లోని నరసాపురం, భీమవరం, పాలకొల్లు మండలాల్లో మొదటి విడత ఎల్ఈడీ బల్బులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జేసీ పి.కోటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, డీఎల్‌పీవోలు అమ్మాజీ, అపర్ణ, శ్రీరాములు, సూర్యనారాయణ, ఈవోఆర్‌డీలు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 10 కోట్లతో కల్చరల్ సెంటర్

ఏలూరు టూటౌన్: గ్రీన్‌సిటీ వద్ద రెండు ఎకరాల భూమిలో రూ.పది కోట్లతో కల్చరల్ కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన జిల్లా పర్యాటక ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రీన్‌సిటీ వద్ద రెండంతస్తుల ఏసీ సౌకర్యంతో భవనాన్ని నిర్మిస్తామన్నారు. హస్తకళలు, చిత్రలేఖనం, తదితర ప్రదర్శనలను ఏర్పాటు చేసే విధంగా పలు సదుపాయాలు సమకూరుస్తామన్నారు. సెట్‌వెల్ ఇన్‌చార్జ్ సీఈవో కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణకు చర్యలు

మాతా శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గర్భిణులు, శిశువులకు ఎటువంటి ప్రాణాపాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా కేసులు నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి అక్కడ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు జారీలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారి కోటేశ్వరి, డాక్టర్ బి.మోహనకృష్ణ, డాక్టర్ తిరుమలరావు, ఎపిడి విజయకుమారి, కె.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

చంద్రన్న బీమా త్వరగా పరిష్కరించాలి

చంద్రన్న బీమా క్లెయిమ్‌లు త్వరితగతిన పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్‌లో డిఆర్‌డిఏ, మెప్మా అధికారులతో సమావేశం నిర్వహించారు. మరణించిన కుటుంబాల వారికి బీమా సొమ్ము త్వరితగతిన అందించాలన్నారు. జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించేవిధంగా ముందుకు సాగాలన్నారు. స్వయం సహాయ గ్రూపులకు ఇచ్చిన రుణాల వసూళ్ళల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. రుణాలు పొందిన వారు సక్రమంగా తిరిగి చెల్లించాలన్నారు. జిల్లాలో అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి వారికి ప్రతీనెలా అవసరమైన జనరిక్ మందులు అందచేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, మెప్మా పీడీ ఎన్.ప్రకాశరావు, వయోజన విద్య డిడి రత్నకుమార్, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతీ ఉద్యోగి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌తోపాటు శకటాలను ప్రదర్శించాలన్నారు. జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం చేస్తామన్నారు. జేసీ పి.కోటేశ్వరరావు, ఏజేసీ ఎంహెచ్.షరీఫ్, డీఆర్వో కె.హైమావతి, ఆర్డీవో చక్రధరరావు పాల్గొన్నారు.

14న ప్రభుత్వ సెలవుదినం

ఏలూరు అర్బన్: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 14న సెలవుదినంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 1784 ఉత్తర్వులను శుక్రవారం జారీచేసింది. ఈ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ సమితి (జేఏసి) జిల్లా చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్, కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద 14న సెలవుగా పరిగణిస్తూ ప్రభుత్వం గెజిట్‌లో చేర్చిందని వివరించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారన్నారు.

డీఏ మంజూరు ఉత్తర్వులు విడుదల

కరవుభత్యం (డీఏ) బకాయిలను విడుదల చేస్తూ ఆర్థికశాఖ జీవో 140 ఉత్తర్వులను శుక్రవారం జారీచేసిందని జేఏసీ జిల్లా నాయకులు హరనాథ్, శ్రీనివాసరావు తెలిపారు. జూలై 1 నుంచి డీఏ వర్తిస్తుందన్నారు. జూలై, ఆగస్టు బకాయిలను జీపీఎఫ్ ఖాతాల్లోకి జమ చేస్తారని వివరించారు. నగదురూపంలో ఈ ఏడాది సెప్టెంబరు నుంచి చెల్లించేందుకు నిర్ణయించారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు ప్రాన్ ఖాతాలో 10 శాతం జమ అవుతాయని, మిగతా 90 శాతం బకాయిలు నగదురూపంలో చెల్లిస్తారని వివరించారు. ఈ ఏడాది డిసెంబరు 31లోగా ఉద్యోగవిరమణ చేయనున్న వారికి బకాయిలను పూర్తిగా నగదురూపంలోనే చెల్లిస్తారన్నారు.

విద్య ప్రైవేటీకరణ బిల్లుపై రేపు రాష్ట్ర సదస్సు

ఏలూరు అర్బన్: పాఠశాల స్థాయిలో విద్యావ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం తీసుకురానున్న ముసాయిదా బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని ఆహ్వానిస్తూ పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లను వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో సభ్య సంఘాల ఆధ్వర్యంలో 13న విజయవాడలో సదస్సు నిర్వహిస్తున్నారు. ముసాయిదా బిల్లు చట్టరూపంగా మారితే స్వయంప్రతిపత్తిగల కార్పొరేట్ సంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛ లభిస్తుందని, వాటిపై ప్రభుత్వానికి ఏ చిన్న అధికారం కూడా ఉండబోదని ఏపిటిఎఫ్-1938 నేతలు ఆర్‌వివిఎం శ్రీనివాస్, జి.కృష్ణ, ఏపీటీఎఫ్ కార్యదర్శి ఐ.రాజగోపాల్, యూటిఎఫ్ కార్యదర్శి షేక్ సాబ్జి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి పేర్కొన్నారు.

జిల్లాలో 4.9 మి.మీ వర్షపాతం

ఏలూరు సిటీ: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 4.9 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా దెందులూరు మండలంలో 61.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, జీలుగుమిల్లి మండలంలో 0.2 మిల్లీమీటర్లు, జంగారెడ్డిగూడెం 1.4, లింగపాలెం 5.6, కామవరపుకోట 34.8, ద్వారకాతిరుమల 13.2, నల్లజర్ల 0.4, ఉంగుటూరు 4.2, భీమడోలు 7.6, పెదవేగి 38.6, ఏలూరు 46.2, ఉండి, ఆకివీడులలో 1, కాళ్ళ 7.2, కుకునూరు 8, వేలేరుపాడు మండలంలో 6.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

వైద్యశాఖలో అవకతవకలు

- సిబ్బంది నియామకంలో అక్రమాలు, నిధుల దుర్వినియోగం
- లోకాయుక్త ఆదేశాలతో ఆర్జేడీ విచారణ

ఏలూరు అర్బన్: వైద్య సిబ్బంది నియామకాల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, తదితర అంశాలపై ఉన్నతాధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. రాజమహేంద్రవరం వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ వాణి నేతృత్వంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసకుమార్, లోకాయుక్త నుంచి ఒక గెజిటెడ్ డాక్టర్, సిబ్బంది బృందంగా ఏర్పడి ఉదయం 10 గంటలకు ప్రారంభించిన విచారణను రాత్రి వరకు కొనసాగించారు.

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో గతంలో ఆఫీసు సూపరింటెండెంట్‌గా పనిచేసిన స్టాలిన్ విజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.శివాజీగణేష్, అదనపు వైద్యాధికారి (ఎయిడ్స్ అండ్ లెప్రసి) డాక్టర్ ఉమాదేవి, పెనుగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావుపై అభియోగాలు రావడంతో వారిని పిలిపించి ఫిర్యాదులోని అంశాల ఆధారంగా ఈ బృందం విచారణ చేపట్టింది. స్టాలిన్ విజయ్‌కుమార్, శివాజీగణేష్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు క్రితమే వైద్యఆరోగ్యశాఖ ఆర్‌డీకి సరెండర్ చేశారు. జిల్లాలోని 14 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఆర్‌బిఎస్‌కె పథకంలో ఆరునెలల క్రితం జరిగిన 42 స్టాఫ్ నర్సు పోస్టులు, 14 ఫార్మాసిస్టు పోస్టుల భర్తీలో డబ్బులు చేతులు మారినట్లు అభియోగాలు వచ్చాయి. తగిన విద్యార్హతలు, సర్టిఫికెట్లు లేనివారికి సైతం పోస్టింగ్ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వివిధ కారణాలపై విధుల నుంచి తొలగించిన (టర్మినేట్) రెండో ఏఎన్ఎంలకు మళ్ళీ పోస్టింగ్ ఇచ్చినట్లు ఫిర్యాదులు అందాయి. జిల్లాలో కొత్తగా విలీనమైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో జరిగిన వైద్య సిబ్బంది నియామకాల్లో స్థానికులను విస్మరించి స్థానికేతరులకు, బంధువులకు పోస్టింగ్‌లు ఇవ్వడంలో అదనపు వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. మరోవైపు సీనియర్ అసిస్టెంట్ శివాజీ గణేష్, సూపరింటెండెంట్ స్టాలిన్ విజయ్‌కుమార్ గతంలో పీహెచ్‌సీల ఇన్‌చార్జిలుగా పనిచేసినచోట నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ అభియోగాలను పేర్కొంటూ విజయవాడకు చెందిన రాపువయ్యచౌదరి, దుగ్గిరాలకు చెందిన కెఆర్.స్వామి లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ విచారణకు ఉపక్రమించింది. అభియోగాలు ఎదుర్కొంటున్న అదనపు వైద్యాధికారి, ఆఫీస్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్‌లు పనిచేసిన కాలంనాటి రికార్డులు, ఓచర్లు, ఉద్యోగనియామక ఆర్డర్లు, తదితర రికార్డులను విచారణాధికారులు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయ సిబ్బందిని కూడా పిలిపించి పలు అంశాలపై విచారించారు.

లోకాయుక్త, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని, ఫిర్యాదులోని అంశాలు రుజువైతే బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేస్తామని, ప్రస్తుతం ప్రాథమిక విచారణ మాత్రమే చేపట్టినట్లు విచారణాధికారి, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్ వివరించారు. అన్ని రికార్డులను పరిశీలించడంతోపాటు ఉద్యోగులందరినీ విచారించి త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు.

సిద్ధి వినాయకుడికి రుద్రాభిషేకం

ఏలూరు రూరల్: దొండపాడు దత్తనాథక్షేత్రంలో సిద్ధి వినాయక స్వామికి శుక్రవారం రాత్రి ఏకాదశ రుద్రాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అర్చకులు పి.కిషోర్‌శర్మ ఆధ్వర్యంలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కమల పుష్పలతో అర్చన, గణపతి హోమం, విశేష అలంకారం నిర్వహించారు. భక్తులు సామూహికంగా గణపతి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కిషోర్‌శర్మ వ్రతం విశిష్టతను తెలియజేశారు. సాక్షాత్తు పార్వతీమాతకు గణపతి స్వయంగా చెప్పిన వ్రతమే సంకటహర వ్రతమని, ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి సంకటాలు తొలగి జీవితంలో సకల శుభాలు కలుగుతాయన్నారు. ఆలయ నిర్వాహకులు, భక్తబృందం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


విజయలక్ష్మి అలంకారంలో సౌభాగ్యలక్ష్మి


సంతానలక్ష్మిగా కనకదుర్గ


విశేష అలంకరణలో అంబికాదేవి


లలితాదేవిగా చాటపర్రు అమ్మవారు


కలువ పువ్వులతో అలంకరణ

శ్రావణ పూజలు

ఏలూరు రూరల్: నగరంలోని అమ్మవారి ఆలయాలు శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని కళకళలాడాయి. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసీదళార్చనలు, సహస్రనామాలతో కుంకుమార్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాలు భకుల పూజలు, దర్శనాలతో సందడిగా మారాయి.

మండలంలోని సత్రంపాడు అంబికాదేవి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకారాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. సౌభాగ్యలక్ష్మి అమ్మవారిని విజయలక్ష్మిదేవిగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక వరలక్ష్మివ్రతాలు, కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పత్తేబాద కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని కలువ పువ్వులతో అలంకరించారు. తూర్పువీధి మార్కండేయ స్వామి ఆలయంలోని అమ్మవారికి, పన్నెండు పంపుల సెంటర్‌లో కనకదుర్గ భవాని అమ్మవారిని సంతాన లక్ష్మిగా అలంకరించారు. బావిశెట్టివారిపేట అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

చాటపర్రు అమ్మవారి ఆలయంలో లలితాదేవిగా అలంకరించి పూజలు చేశారు. కలువ పూలతో అలంకరించారు. రామకృష్ణాపురంలోని కనకదుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, లక్ష్మీ అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఇళ్ల వద్ద శ్రావణ శుక్రవారం నోము ఆచరించే మహిళలు ఉదయమే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రావణ శుక్రవారం ఆచరించిన మహిళలు ఆలయంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు.

ప్రజా సేవ



డివిజన్‌లో రూ.కోటితో అభివృద్ధి పనులు

కరణం గణేష్, కార్పొరేటర్

"డివిజన్‌లో వెంకన్నచెరువు అభివృద్ధికి, బరియల్ గ్రౌండ్ రూ.కోటితో అభివృద్ధి చేస్తున్నాం. వెంకన్నచెరువు చుట్టూ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. బరియల్ గ్రౌండ్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. రూ.20 లక్షలతో రోడ్లు, రూ.10 లక్షలతో డ్రెయిన్లు అభివృద్ధి చేశాం. డివిజన్ అంతా ఎల్‌ఇడి బల్బులతో వెలుగులు నింపాం. ఎస్సీ, ఎస్టీ, బీసి సబ్సిడీ లోన్లు అందించాం. పర్యావరణంలో భాగంగా చెట్లు నాటించాం."

● ఏలూరు ఫైర్‌స్టేషన్

వివాదాస్పద భూమిలో చెరువు తవ్వకం

అడ్డుకున్న స్థానికులు

ఏలూరు రూరల్: కోమటిలంక వివాదాస్పద భూమిలో చేపల చెరువు తవ్వరాదని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఖాతరు చేయడం లేదు. చెరువు తవ్వకానికి శుక్రవారం కొందరు ప్రయత్నాలు చేపట్టడంతో స్థానికులు అడ్డుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జై భీమ్ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం సాయంత్రం ఆర్డీవో చక్రధర రావును కలిసి చెరువు తవ్వకంపై ఫిర్యాదు చేశారు.

కోమటిలంకలో సుమారు 39 ఎకరాల భూమిని చేపల చెరువుల నిమిత్తం ప్రభుత్వం దళితులకు కేటాయించింది. ఇదే భూమి తమకూ కేటాయించారని శ్రీపర్రు గ్రామానికి చెందిన కొంతమంది చేపల చెరువు తవ్వేందుకు గతంలో ప్రయత్నించారు. జైభీమ్ సంక్షేమ సంఘం నాయకులు ఏజేసీ షరీఫ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్వయంగా పరిశీలించి వివాదాస్పద భూమిలోకి ఎవరూ వెళ్ళకుండా నిషేధాజ్ఞలు విధించి ఫ్లక్సీలు ఏర్పాటు చేయించారు. కొద్ది రోజులుగా కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు కూలీలు, ఎక్సకవేటర్ల సాయంతో చేపల చెరువు తవ్వకం ప్రారంభించారు. స్థానిక దళితులు అడ్డుకోవడంతో వాగ్వివాదం, తోపులాట జరిగి పోలీసు కేసుల వరకు వెళ్లింది. రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని తిరిగి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మరోసారి వివాదాస్పద భూమిలో చేపల చెరువు తవ్వకం ప్రారంభించడంతో స్థానికులు ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్ళారు. ఆర్డీవో చక్రధరరావు స్పందిస్తూ చెరువును తవ్వే ఎక్సకవేటర్‌ను అడ్డుకుని ఆ భూమిలోకి ఎవరూ వెళ్ళకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దారును, ఆర్ఐను ఆదేశించారు.


వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకుంటున్న రజనీకాంత్

రజనీకాంత్‌కు 'వండర్' అవార్డు

ఏలూరు రూరల్: జల వనరుల శాఖ ఏఈఈ పొట్నూరి రజనీకాంత్ సంగీత రంగానికి, సామాజికంగా చేస్తున్న సేవలకు గాను జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్నారు. కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్(అంతర్జాతీయ అవార్డు)ను కో-ఆర్డినేటర్ ఆలమండ ప్రసాద్ నుంచి అందుకున్నారు. పొట్నూరి రజనీకాంత్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేద పిల్లలకు విద్యపరంగా ఆదుకుంటున్నారు. 100 నిమిషాల్లో 21 ఇళయరాజా సినీ గీతాలను నోటితో ఫ్రీలీడ్, ఇంటర్లీడ్, మ్యూజిక్‌వాయిస్‌లను రిథమ్ ఆధారంతో ఆలపిస్తారు. ఆయన సంగీత రంగానికి చేస్తున్న సేవా కార్యక్రమాలకు అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు. ఆయనను నగరంలోని పలువురు ప్రముఖులు, ఉద్యోగులు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

నివాస భవనంపై సెల్ టవర్ నిర్మాణం వద్దు

ఏలూరు రూరల్: భవనంలో అనుమతి లేని అంతస్తులో సెల్ టవర్ నిర్మించవద్దని మహిళలు ఆందోళన చేపట్టారు. శనివారపుపేట తివాచిసెంటర్ కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో ఒక ఇంటిపై ప్రైవేటు సంస్థకు చెందిన సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారు. స్థానికులు కోర్టుకు వెళ్లడంతో నిర్మాణాన్ని ఆపాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం టవర్ నిర్మాణం చేపడుతుండగా మహిళలు అడ్డుకున్నారు. టవర్ నిర్మిస్తున్న భవనం కేవలం జి ప్లస్ వన్‌కు మాత్రమే పంచాయతీ అనుమతి ఇచ్చిందని, టెంట్ హౌస్‌లో సెల్ టవర్ నిర్మాణానికి ఇంటి యజమాని అనుమతి ఇచ్చారన్నారు. తుఫాను, విపరీతమైన గాలి వీస్తే ఆ టవర్‌తోపాటు చుట్టుపక్కల నివాసాలకు ప్రమాదం ఎదురవుతుందన్నారు. పంచాయతీ అధికారులు అక్కడికి చేరుకుని పనులు చేపట్టవద్దని ఆదేశించారు. ముప్పన మల్లేశ్వరి, త్రిమూర్తులు, ఎం.సత్యనారాయణ, కుమారి, పి.కోటేశ్వరరావు, ప్రసన్న, వార్డు సభ్యుడు కిషోర్, అంజనీదేవి, జి.సత్యవతి, సాంబయ్య పాల్గొన్నారు.

ఆంజనేయుడికి పూజలు

ఏలూరు రూరల్: శనివారపుపేట ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం విశేష పూజలు, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ఆలయంలో సీతారామలక్ష్మణులకు, సువర్చలా సమేత ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు ఫైర్‌స్టేషన్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం సరఫరా నిలిపివేయనున్నారు. విద్యానగర్, కట్టా సుబ్బారావుతోట, సత్రంపాడు, గ్జేవియర్‌నగర్, శాంతినగర్, గన్‌బజార్, ఆదివారపుపేట, లక్ష్మివారపుపేట, పెన్షన్‌లైన్, స్టేషన్ రోడ్డు, ఎస్ఎంఆర్ నగర్, బీడి కాలనీ, ద్వారకానగర్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

బహిరంగ మల విసర్జన మానుకోవాలి

ఏలూరు రూరల్: బహిరంగ మల విసర్జన మానుకోవాలని వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఇన్‌చార్జి సర్పంచ్ సూరత్తు నారాయణ పిలుపునిచ్చారు. శనివారపుపేటలో పాఠశాల విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామాలకు బహిరంగ మల విసర్జన నుంచి స్వాతంత్ర్యం అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ప్రతీ ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


బహిరంగ మల విసర్జన తగదని ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

ఏలూరు రూరల్: ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధుల నుంచి దూరం కావచ్చని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. శనివారపుపేట శ్రీరామ్‌నగర్ జింగిల్‌బెల్స్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ, హేలాపురి డైమండ్స్ లయన్స్ క్లబ్ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎంఆర్ టీకాతో చిన్నారులకు రెండు రకాల వ్యాధులు దరి చేరవన్నారు. వ్యాక్సిన్ పిల్లలందరికీ అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రదీప్, సెక్రటరీ కె.విజయలక్ష్మి, బి.శ్రీనివాస్, శివనాగ పోతురాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తున్న ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్

పేద విద్యార్థులకు 'కౌండిన్య' స్కాలర్‌షిప్

ఏలూరు రూరల్: ప్రతిభ గల పేద, గౌడ, ఈడిగ, శెట్టిబలిజ తదితర విద్యార్థినీ విద్యార్థులకు ఏటా అందించే స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కౌండిన్య విద్యామిషన్ ట్రస్ట్ సభ్యులు బి.నాగరాజు తెలిపారు. పదో తరగతిలో ఎ2 గ్రేడ్, జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో 90 శాతం, బైపీసీలో 80 శాతం, ఎంఈసీలో 75 శాతం, సీఈసీ, హెచ్ఈసీలో 60 శాతంపైన మార్కులు సాధించిన వారికి స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఎంసెట్, నీట్‌లో ర్యాంకులు సాధించి మెడికల్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ బీఎస్సీ, బిఫార్మసీలో ఫ్రీ సీటు పొందిన వారు, ఇ-సెట్, పిఇసెట్ ఆంధ్రా, తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఫ్రీసీటు పొందిన వారు స్కాలర్‌షిప్‌లు పొందేందుకు అర్హులన్నారు. సెప్టెంబర్ 6లోగా దరఖాస్తులు పంపించాలన్నారు. పూర్తి వివరాలకు 9618587519 నెంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

15న శ్రీకృష్ణ జయంతి ఉత్సవం

ఏలూరు రూరల్: రామచంద్రరావుపేటలోని గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 15న శ్రీకృష్ణ జయంతి మహోత్సవం నిర్వహిస్తున్నట్టు సమితి అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, ఆర్.రామ్మోహన్‌రావు తెలిపారు. రాధకృష్ణులకు క్షీరాభిషేకం, తులసిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో శుక్రవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	46-00
వంగ	20-00
బెండ	20-00
మిర్చి	32-00
కాకర	18-00
బీర	16-00
క్యాబేజి	20-00
క్యారెట్	36-00
దొండ	20-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	30-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	28-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	40-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోం



రోగులతో మాట్లాడుతున్న ఆర్ఎస్ఆర్, తదితరులు

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆర్ఎస్ఆర్

ఏలూరు క్రైం: జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించబోమని అభివృద్ధి కమిటీ చైర్మన్ రాము సూర్యారావు స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని ప్రతీ విభాగాన్ని రాము సూర్యారావు, డీసీహెచ్ఎస్ శంకరరావు, సూపరింటెండెంట్ ఏవీఆర్.మోహన్ శుక్రవారం పరిశీలించారు. కొన్ని లోటుపాట్లను తెలుసుకుని రోగులకు అందుతున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను కూడా గుర్తించారు. రాము సూర్యారావు మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం ఆసుపత్రిని సూక్ష్మ పరిశీలన చేస్తున్నామని, ప్రతీ రోగికి నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలో ఎవరైనా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించడంలేదన్నారు. డీసీహెచ్ఎస్ శంకరరావు మాట్లాడుతూ రోగి త్వరగా కోలుకునేవిధంగా వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని చెప్పారు. డాక్టర్ ఏవీఆర్.మోహన్ మాట్లాడుతూ సిబ్బంది, వైద్యులు సేవాదృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి కె.శైలజ

ఏలూరు క్రైం: ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కులు, విధులను తెలుసుకుని నడుచుకున్నప్పుడే శాంతియుత జీవనం సాగించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ అన్నారు. ఏఆర్‌డీజీకే మునిసిపల్ హైస్కూలులో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి శైలజ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించుకోవడం వలన తమ హక్కులను పొందగలుగుతారని అన్నారు. న్యాయవాదులు కూనా కృష్ణారావు, పి.వెంకటేశ్వరరావు, పీవీవీ.సత్యనారాయణ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఆర్‌డిజికె ప్రధానోపాధ్యాయురాలు డి.షారోన్ ఉజ్వల పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల దాడికి నిరసన

ఏలూరు టూటౌన్: ప్రగతిశీల, అభ్యుదయవాదులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తుల దాడులు అధికమవుతున్నాయని సీపీఐ నగర కార్యదర్శి పి.కిశన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద దిష్టిబొమ్మను తగులపెట్టారు. కన్నబాబు మాట్లాడుతూ సేవ్ ఇండియా-ఛేంజ్ ఇండియా నినాదంతో యాత్ర నిర్వహిస్తున్న నాయకులపై బీజేపీ దాడులు నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు బీజేపీ యువతకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలంటూ యాత్ర సాగుతుందన్నారు. దాడులు పునరావృతమైతే ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.రామకృష్ణ, అమానుద్దీన్, యు.హేమశంకర్, ఎన్.అచ్యుత్, గాళ్ళ శారద, శేఖర్, దుర్గారావు, వెంకన్న పాల్గొన్నారు.

రెండో రోజు కోర్టు విధుల బహిష్కరణ

ఏలూరు క్రైం: రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జిల్లాలో అమలవుతున్న ఉత్తర్వులకు నిరసనగా ఏలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదుల రెండో రోజు శుక్రవారం కూడా కోర్టు విధులను బహిష్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో విచారణ జరగాల్సిన కొన్ని ప్రత్యేక చట్టాల కేసులను కింద స్థాయి అదనపు జిల్లా కోర్టుల్లో విచారణ చేయడానికి వెసులుబాటు కల్పిస్తూ గతంలో పనిచేసిన జడ్జి ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా న్యాయవాదులు ఉద్యమాన్ని చేపట్టారు. ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ సమస్యపై ఇప్పటికే అనేక పర్యాయాలు సంబంధిత కోర్టు పోలీయో జడ్జి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఉమ్మడి హైకోర్టు పరిధిలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఏ జిల్లాలో కూడా ఇలాంటి పరిస్థితిలేదని, ఇలాంటి ఉత్తర్వులు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని, కాని పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రమే ఈ ఉత్తర్వులను ఇవ్వడం న్యాయవాదులకు తీవ్ర అన్యాయం చేసినట్టేనని న్యాయవాదులు వాపోయారు. దీనికి నిరసనగా ఈనెల 10, 11 తేదీలలో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్టుగా ప్రకటించారు. దీనిలో భాగంగా శుక్రవారం కూడా కోర్టు విధులను బహిష్కరించారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ హరిబాబు

డిజిటల్ మార్కెటింగ్‌పై విద్యార్థులకు శిక్షణ

ఏలూరు అర్బన్: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (కోల్‌కతా) ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్‌పై సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాపు శుక్రవారం ప్రారంభమైంది. ఐఐఎం రిసోర్సు పర్సన్ హరిబాబు మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ గురించి అవగాహన లేకపోవడం వల్ల విదేశాల్లో వ్యాపార అవకాశాలను కోల్పోతున్నారన్నారు. వెబ్‌సైట్, బ్లాగ్ రూపకల్పన గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులు రెగ్యులర్ మార్కెటింగ్‌తోపాటు డిజిటల్ మార్కెటింగ్ వంటి నూతన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. రామచంద్ర, సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా సదస్సుకు హాజరయ్యారు. కళాశాల మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఉత్తమ దుర్గాదేవి, సంతోష్‌బావర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సరస్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నగరంలో నాకాబందీ

ఏలూరు క్రైం: నగరంలో పోలీసులు శుక్రవారం సాయంత్రం నాకాబందీ నిర్వహించారు. సీఐలు ఎన్.రాజశేఖర్, జి.మధుబాబు, అడపా నాగమురళీ, సిబ్బందితో నగరానికి వచ్చే ప్రధాన రహదారులపై తనిఖీ చేపట్టారు. ఏలూరు కొత్తబస్టాండ్, శనివారపుపేట రోడ్డు, కండ్రికగూడెం, జంగారెడ్డిగూడెం రోడ్డు, చాటపర్రు రోడ్డు, పోణంగిరోడ్డు, పాతబస్టాండ్, కొత్తూరు రోడ్లలలో తనిఖీలు నిర్వహించారు. కార్లు, బస్సులను, ఇతర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నెంబర్‌లేని వాహనాలను అదుపులోకి తీసుకుని వాటి నెంబర్లు వేయించిన తరువాతే విడిచిపెట్టారు.

సంక్షిప్తంగా..

♦ తాళం వేసి ఊరెళితే.. ఇల్లు దోచేశారు

ఏలూరు క్రైం: ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళి వచ్చేటప్పటికి దొంగలు తాళాలు పగులకొట్టి బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకుపోయారు. బాలయోగివంతెన ప్రాంతానికి చెందిన కత్తి మోజెస్ ప్రభాకర్ ఈనెల 9న ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళి 10న వచ్చారు. వచ్చేటప్పటికి ఇంటి తాళాలు పగులకొట్టి ఉన్నాయి. ఆభరణాలు, కొంత నగదు అపహరణకు గురైనట్టు గుర్తించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

♦ ఇంట్లో ఉండగానే చోరీ

తలగడ దిండు కింద ఉన్న మూడు కాసుల బంగారు ఆభరణాలు, రూ.9 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. నరసింహారావుపేటలోని అపార్టుమెంట్‌లో జంపన రామారావు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 9న ఉదయం 4 గంటల సమయంలో భార్యను మేల్కొలిపి తాను నిద్రపోయాడు. అతడి భార్య అపార్టుమెంటు ముందు ముగ్గు వేస్తుంది. గుర్తు తెలియని వ్యక్తి రామారావు తలగడ దిండి కింద ఉన్న మూడు కాసుల బంగారు నానుతాడు, రూ.9 వేల నగదు అపహరించుకుపోయాడు. టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

♦ కృష్ణాష్టమి వేడుక

ఏలూరు అర్బన్: నెల్లూరు రవీంద్రభారతి స్కూలులో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. బాల్యంలో కృష్ణుడు చేసిన చిలిపి పనులను చూపరులను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాస్, డీన్ సిహెచ్ సౌజన్య, ప్రిన్సిపాల్ ఏవిజిఎస్ శాస్త్రి పాల్గొన్నారు.

♦ 14లోపు ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ల బదిలీ

ఏలూరు అర్బన్: ప్రభుత్వపాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ల బదిలీలకు ఆర్‌సీ 1396 ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె.సంధ్యారాణి శుక్రవారం జారీచేశారని యూటీఎఫ్ నాయకులు షేక్ సాబ్జి, జయకర్, గోపీమూర్తి తెలిపారు. ఈ నెల 14 లోగా బదిలీల ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు.

♦ దివ్యాంగులకు చేయూత

ఏలూరు ఫైర్‌స్టేషన్: మానసిక వికలాంగులను సాధారణ పిల్లలుగా తయారుచేసే విధంగా ఇన్‌క్లూజివ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మానసిక వికలాంగుల సంస్థ చైర్మన్ కె.హెన్రిడోమ్నిక్ తెలిపారు. వారు పలురకాలైన పనులు చేయగల శక్తి సామర్ధ్యాలు కలిగి ఉంటారన్నారు. ఇలాంటి వారిని చేరదీసి తగిన శిక్షణ ఇస్తున్నామన్నారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం సుదర్శన్, సూర్యకుమారి, ఉపాధ్యాయులు, కో-ఆర్డినేటర్ అశోక్, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

♦ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి

ఎంఆర్ వ్యాక్సిన్లు 9 నెలలు నిండిన బిడ్డ నుండి 15 సంవత్సరాల వయస్సులోపువారు తప్పనిసరిగా వేయించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ తెలిపారు. గాంధీ మున్సిపల్ హైస్కూలులో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ల శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వాణిశ్రీ, ఎస్ఎంవో డాక్టర్ తిరుమలరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మోహనకృష్ణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సూర్యారావులు పాల్గొన్నారు.

♦ మందుల చీటీ ఉండాల్సిందే

డాక్టర్లు ఇచ్చిన మందుల చీటీ లేకుండా షాపుల్లో విక్రయాలు చేపట్టరాదని, వినియోగదారులు కూడా కొనకూడదని డ్రగ్స్‌కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.విజయశేఖర్ తెలిపారు. మెడికల్ షాపుల్లో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు పవర్‌పేటలో దుర్గాభవాని మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సును, భీమవరంలోని ప్రసాద్ అండ్ సన్స్ మెడికల్ షాపులో తనిఖీ చేయగా అక్కడ మత్తును కలిగించే డ్రగ్ మందులు అమ్ముతున్నారని, వాటిని సీజ్ చేశామని తెలిపారు. ఇకముందు కూడా దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఓ.వీరకుమార్ రెడ్డి, ఎం.విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వి-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వి-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	జయ జానకి నాయక
అంబికా స్క్రీన్ 3	టాయిలెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	గౌతమ్‌నంద
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	33	24
భీమవరం	34	26
తణుకు	32	26
తాడేపల్లిగూడెం	32	25
నరసాపురం	33	27
పాలకొల్లు	33	27
నిడదవోలు	32	25
కొవ్వూరు	32	25
జంగారెడ్డిగూడెం	32	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీ సదనం	ఖాళీలేవు
రాణి చిన్నయమ్మారావు సదనం	ఖాళీలేవు
మావులేటి సదనం	ఖాళీలేవు
ఆళ్వార్ సదనం	ఖాళీలేవు
బాలాజీ సదనం	ఖాళీలేవు
ఆండాళ్ సదనం	ఖాళీలేవు
పద్మావతి సదనం	ఖాళీలేవు
ధర్మ అప్పారాయ సదనం	ఖాళీలేవు
కాటేజీలు	ఖాళీలేవు

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	77.00
లైవ్ లిటైల్	91.00
విత్ స్కిన్	127.00
స్కిన్ లెస్	150.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.46

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,840
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	27,458
వెండి (కేజీ)	40,253

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

నగదు కష్టాలు తప్పవా..

నేటి నుంచి బ్యాంకులకు నాలుగు రోజుల సెలవు
జిల్లాలో మూతపడుతున్న 605 బ్యాంకులు
ఇప్పటికే ఖాళీ అయిన ఏటీఎంలు..
శుక్రవారం కిటకిటలాడిన బ్యాంకులు


కిటకిటలాడుతున్న బ్యాంకు

పాలకొల్లు/నరసాపురం: బ్యాంకులు శనివారం నుంచి నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. శనివారం నుంచి బుధవారం వరకు జిల్లాలోని 605 ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులు పని చేయవు. నెలలో రెండో శనివారం కావడంతో బ్యాంకులకు సెలవు. ఈ కారణంగా శనివారం సెలవు వచ్చింది. ఇక ఆదివారం హాలిడే. సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం, ఈసారి కృష్ణాష్టమికి కూడా కేంద్రం సెలవు ప్రకటించింది. ఇలా వరుసగా బ్యాంకులకు నాలుగు రోజుల పాటు హాలిడే రావడం చాలా అరుదు. గతంలో సంక్రాంతి, ఇతర పండుగ సమయాల్లో మూడు రోజుల పాటు సెలవులొచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి సమయాల్లో ఆర్థిక లావాదేవీలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే ఈసారి నాలుగు రోజులు సెలవులు రావడంతో డబ్బు కోసం మరిన్ని కష్టాలు పడవలసి ఉంటుంది. ఇప్పటికే ఏటీఎంలు పనితీరు అరకొరగా ఉంది. నెలలో 20 రోజులు పని చేయడం లేదు. మాములు రోజుల్లోనే ఏటీఎంలలో నగదు ఉండడం లేదు. ఇక సెలవుల్లో పట్టర్లు దించేస్తున్నారు. కనీసం సిబ్బంది వాటి వైపు చూడడం లేదు. దీంతో అత్యవసర సమయాల్లో నగదు కోసం నానా కష్టాలు పడాల్సి వస్తుంది. ఎక్కడా దొరక్కపోతే బ్యాంకులో ఉన్న నగదును స్వైపింగ్ మిషన్ల ద్వారా కమిషన్ ఏజెంట్లకు ఇచ్చి డబ్బు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

కిటకిటలాడిన బ్యాంకులు....

మరోవైపు బ్యాంకులకు వరుస సెలవులన్న విషయం తెలుసుకుని శుక్రవారం ఖాతాదారులు క్యూ కట్టారు. ఉదయం నుంచి బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. దీంతో జిల్లాలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకుల్లో ఖాతాదారుల సందడి కనిపించింది. అయితే ఒక్కసారిగా ఎక్కువ మంది కస్టమర్లు రావడంతో కొన్ని బ్యాంకులు నగదు చెల్లింపుల్లో ఆంక్షలు విధించాయి. రూ.4వేలకు మించి చెల్లింపులు జరపలేదు. మరికొన్ని బ్యాంకులు సొమ్ము లేదంటూ చేతులెత్తేశాయి. మరోవైపు అరకొరగా పని చేసిన ఏటీఎంల వద్ద ప్రజలు బారులు తీరారు. అయితే అక్కడ కూడా కొంత మొత్తమే డిపాజిట్ చేయడంతో సొమ్ము కొందరికే చిక్కింది. దీంతో శనివారం నుంచి నగదు కష్టాలు తప్పవన్న బాధ ప్రజల్లో నెలకొంది.

నాణ్యమైన ఆహారం అందించకపోతే చర్యలు

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సీడీపీవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుక్కునూరు: అంగన్‌వాడీ సెంటర్లలో టీచర్లు నాణ్యమైన ఆహారం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సీడీపీవో విజయా ఫ్లోరెన్స్ హెచ్చరించారు. కుళ్లిపోయి ఉన్న గుడ్లను ఉడక బెట్టి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సెంటర్లలో అందిస్తున్నారని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి సీడీపీవో స్పందించారు. శుక్రవారం కుక్కునూరులోని రామాలయం సెంటర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విచారణ జరిపారు. సెంటరులోని గదిలో పాలప్యాకెట్లు, గుడ్లు, ఇతరత్రా వస్తువులు అపరిశుభ్రంగా పడవేసి ఉన్న పరిస్థితి చూసి సీడీపీవో విస్మయం వ్యక్తం చేశారు. సెంటరును ఇలాగే ఉంచితే ఎలా అని టీచర్‌ని ప్రశ్నించారు. అలాగే బాలింతలు, గర్భిణులను అంగన్‌వాడీ నుంచి గుడ్లు, పప్పు, బియ్యం సరిగా అందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు. టీచర్ కుళ్లిన గుడ్లను ఉడకబెట్టి ఇస్తున్నారని, తాము అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు వారంతా చెప్పారు. మండలంలో ఇక నుంచి అంగన్‌వాడీ టీచర్లు తమ పద్ధతిని మార్చుకొని సరైన ఆహారం అందించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యత లేకుండా ఉన్న సరుకులను ఎట్టి పరిస్థితుల్లోను వండి పెట్టవద్దని, అలాంటి సరుకులను పక్కన పెట్టి తనకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అలాగే సూపర్‌వైజర్‌లు సెంటర్‌లను పూర్తి స్థాయిలో తనిఖీలు చేయాలని ఆదేశించారు. వారం రోజులపాటు రామాలయంలో ఉన్న సెంటరును మీరే నడిపించుకోవాలని బాలింతలను సీడీపీవో ఆదేశించారు.


బాలింతలతో మాట్లాడుతున్న సీడీపీవో

గోదావరి నిండుగా ఉన్నా.. శివారుకు అందని సాగునీరు

ఆధునికీకరణలో తీవ్ర జాప్యం
శిథిలావస్థకు చేరిన లాకులు, షట్టర్లకు మరమ్మతులు చేపట్టాలి
రాష్ట్ర రైతు కార్యాచరణసమితి అధికార ప్రతినిధి ఎంవి సూర్యనారాయణరాజు


విలేకరులతో మాట్లాడుతున్న సూర్య నారాయణ రాజు

కాళ్ళ : జిల్లాలో ఎప్పుడో 160ఏళ్ళ క్రితం సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన సాగునీటి వ్యవస్థే కొనసాగుతున్నదని రాష్ట్ర రైతు కార్యాచరణసమితి అధికార ప్రతినిధి ఎంవి సూర్యనారాయణరాజు అన్నారు. ఏలూరుపాడులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగునీటి వ్యవస్థ ద్వారా ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.10లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. కాలువల అభివృద్ధి, లాకులు, స్లూయిజ్‌లు శిథిలావస్థకు చేరాయన్నారు. మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల మెయిన్‌కాలువలు, బ్రాంచి కాలువలు పూర్తిగా పూడుకుపోయాయన్నారు. గోదావరిలో నీరు పూర్తిగా ఉన్నా కాలువల శివారు వరకు నీరు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. 20ఏళ్ళ నుంచి రైతు సంఘాలు కాలువల ఆధునీకరణ పనులు చేపట్టాలని అనేక పోరాటాలు చేసి అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించామన్నారు. 2007లో డెల్టా ఆధునికీకరణ పనులకు అప్పటి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. కోట్లాది రూపాయల పనులు ప్రారంభించారన్నారు. పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి కాలేదన్నారు. గోదావరి డెల్టాలో రెండు పంటలకు నీటిని పూర్తిస్థాయిలో అందాలంటే ఆధునికీకరణ పనులు చేయాల్సిందేనన్నారు.

రేపు డీఎస్సీ-98 క్వాలిఫైడ్ టీచర్ల సమావేశం

పాలకొల్లు అర్బన్: డీఎస్సీ-98 క్వాలిఫైడ్ టీచర్ల జిల్లాస్థాయి అత్యవసర సమావేశం ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసినట్టు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై సుబ్బారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సభ్యులందరూ తమకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హత పరీక్షల్లో వచ్చిన మార్కుల వివరాలను తీసుకుని సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతములకోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం కలవర పెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవద్దు రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఒక బాలిక క(వ్య)థ...!

పోలీసుల సమక్షంలో ఒడిశా బృందానికి బాలిక అప్పగింత



ఒడిశా బృందానికి బాలిక భౌషికిని పోలీసులు, బాలల రక్షణ అధికారి సమక్షంలో అప్పజెబుతున్న దృశ్యం

ద్వారకాతిరుమల : అధిక సంతానం.. ఆపై ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే..దీంతో ఆ ఒడిశా దంపతులు మనస్సు చంపుకుని ఒక కుమార్తెను పెంచుకునేందుకు బంధువులకు ఇచ్చారు.. అయితే వారు కొద్దిరోజుల తర్వాత ఒడిశా నుంచి తీసుకొచ్చి పెరవలిలో వదిలేశారు.. ఇది జరిగి ఇప్పటికి ఏడేళ్ల గడిచాయి.. ఒడిశా ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమం ద్వారా ఆమె కథ వెలుగులోకి వచ్చింది.. స్థానిక 'వెలుగు' పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆమెను ఒడిశా పోలీసు బృందానికి శుక్రవారం స్థానిక పోలీసుల సమక్షంలో అప్పగించారు.. ప్రస్తుతం ఆ బాలిక తన తల్లిదండ్రులను చూసేందుకు ఒడిశా బయలుదేరింది. వివరాలు ఇలా ఉన్నాయి..

ఒడిశా రాష్ట్రం బద్రిక్ జిల్లాకు చెందిన బెంగూరు, రెబో దంపతులకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. అధిక సంతానానికి తోడు వారిని పోషించే స్థోమత లేకపోవడంతో ఒక కుమార్తె అయిన భౌషికిని 2010వ సంవత్సరంలో బంధువులు పెంచుకునేందుకు ఇచ్చారు. అయితే ఆ బంధువులు కొద్దిరోజుల అనంతరం తణుకు సమీపంలోని పెరవలి తీసుకొచ్చి వదిలివేశారు. స్థానికుడు ఆ బాలికను చేరదీశాడు. ఈ సమాచారాన్ని స్థానిక ఐసీడీఎస్ అధికారులు ఏలూరులోని ఐసీడీఎస్ అధికారులకు తెలపడంతో భౌషికిని ఏలూరులోని ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణలో చిల్డ్రన్ కేర్ సెంటర్ ద్వారా ఆశాకిరణ్ సదనంలో చేర్పించి ఒకటి నుంచి 4వ తరగతి వరకు విద్యను అందించారు. 2012-13 సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశపరీక్ష ద్వారా ద్వారకాతిరుమల వెలుగు పాఠశాలలో 5వ తరగతిలో చేరింది. ప్రస్తుతం ఆమె 9వ తరగతి చదువుతోంది. పాఠశాలకు సెలవులు వస్తే దెందులూరులోని బాలసదన్‌లో ఉండేది. ఒడిశా రాష్ట్రప్రభుత్వం తమ రాష్ట్రానికి చెందిన తప్పిపోయిన బాలికలు, బాలురు ఏ రాష్ట్రాల్లో ఉన్నా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక బృందాలను నియమించింది. దీనిలో భాగంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌చంద్రపత్ర, ఎస్‌ఐ చంద్రిక, పీవోఎస్‌వీసీ ప్రతాప సూరదాస్ బృందం మన జిల్లాలో పర్యటించి ఒడిశాకు చెందిన భౌషికి వెలుగు పాఠశాలలో చదువుతున్నట్టు గుర్తించారు. బాలల సంరక్షణాధికారిణి సూర్యచక్రవేణి, స్థానిక ఎస్‌ఐ ఐ.వీర్రాజు, వెలుగు పాఠశాలల ప్రిన్సిపాల్ సుధారాణి సమక్షంలో భౌషికి వివరాలను నిర్ధారించుకున్నారు. సమాచారం అంతా సరిపోవడంతో భౌషికిని ఒడిశా బృందానికి అప్పజెప్పారు. ఈ సందర్భంగా సూర్యచక్రవేణి మాట్లాడుతూ భౌషికి ఎక్కడ ఉండాలి, ఎక్కడ చదువుకోవాలన్నది ఆమె ఇష్టమేనని ప్రస్తుతానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చూడడానికి వెళ్తోందని తెలిపారు. కాగా ఒడిశా బృందం జిల్లా బాలల సంరక్షణాధికారిణి సూర్యచక్రవేణితో కలిసి జిల్లా ఎస్పీ రవిప్రకాష్‌ను శుక్రవారం కలిశారు. బాలిక భౌషికిని తల్లిదండ్రులకు అప్పగిస్తామని తెలిపారు.



ఎస్పీ రవిప్రకాష్‌ను కలిసిన ఒడిశా బృందం

ఏలూరులో గరగపర్రు టెన్షన్



రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన బాధితులు

ఏలూరుక్రైం / ఏలూరు ఫైర్ స్టేషన్ : గరగపర్రు సంఘటన సెగ ఏలూరు నగరానికి తాకింది. ఐదు గంటలపాటు నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకుంది. పాలకోడేరు మండలం గరగపర్రులో దళితులు ఆ గ్రామ చెరువు గట్టుపై అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే విషయంలో తలెత్తిన వివాదం దళితుల సామాజిక బహిష్కరణకు దారి తీసిన విషయం విదితమే. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ఆ గ్రామంలోని ప్రతీ దళిత కుటుంబానికి రూ.లక్ష నగదు, మూడు నెలలకు సరిపడా రేషన్ ఇవ్వాలని ఆదేశాలతో ప్రభుత్వం ఇప్పటికే 173 కుటుంబాలకు అందజేశారు. మరో 84 కుటుంబాలకు ఇంకా ప్రభుత్వ ఆర్థికసహాయం అందించకపోవడంతో తమ సమస్యలు జిల్లా కలెక్టర్‌కు చెప్పుకోవడానికి ప్రత్యేక బస్సుల్లో శుక్రవారం ఉదయం గరగపర్రు నుంచి సుమారు వందమంది వరకు ఏలూరు వస్తుండగా ఈ సమాచారం నగర పోలీసులకు అందింది. దీంతో ఏలూరు డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐలు ఎన్.రాజశేఖర్, జి.మధుబాబు, అడపా నాగమురళి సిబ్బందితో కలిసి ఏలూరు గూడ్స్ షెడ్డు రోడ్డులో ముందస్తు తనిఖీలు చేపట్టారు. గరగపర్రు నుంచి వచ్చిన బస్సును నిలిపివేశారు. నగరంలో సీఆర్‌పీసీ 144, పోలీస్ యాక్టు-30 అమలులో ఉందని నిబంధనల ప్రకారం ఒకేసారి ఇంతమంది వెళ్లడానికి వీలులేదంటూ వారిని తమ ఆధీనంలోకి తీసుకుని ఏలూరురూరల్ పోలీస్‌స్టేషన్ వద్దకు తరలించారు. బస్సుల్లో వారిని కిందకు దిగనివ్వకుండా నిర్బంధించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, గరగపర్రు దళితులకు వాగ్వాదం జరిగింది. చివరకు మూత్ర విసర్జనకు కూడా వెళ్లనివ్వకుండా నిర్బంధించారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొంతమంది బస్సు కిటికీ నుంచి కిందకు దిగారు. గరగపర్రుకు చెందిన ఈతకోటి కాటమ్మ అనే మహిళను బస్సు దిగనివ్వకుండా అడ్డుకోవడంతో మహిళా కానిస్టేబుళ్ళతో జరిగిన పెనుగులాటలో ఆమె మూర్ఛిల్లి పడిపోయింది. దీంతో గరగపర్రుకు చెందిన దళితులు కళింగ లక్ష్మణరావు తాము చేసిన నేరమేమిటంటూ పోలీసు అధికారులను ప్రశ్నించారు. గరగపర్రు ఆందోళన సమితి ప్రధాన కార్యదర్శి వరబండ రాజు, కన్వీనర్ ఎరిచర్ల రాజేష్ అధికారులతో మాట్లాడారు.



బస్సు అద్దాల నుంచి దిగుతున్న మహిళ

కొంతమంది దళితులను దళిత క్రైస్తవులుగా గుర్తించి బీసీలుగా చూడడం వల్ల పరిహారం ఇవ్వడం లేదని, ఒకే కుటుంబంలో ఇద్దరు కుమారులకు వివాహమైతే వారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించడం దారుణమన్నారు. అందరికీ సమన్యాయం జరగాలని, తమకు న్యాయం చేయమని కలెక్టర్‌ను వేడుకోవడానికి వెళ్తుంటే పోలీసులు అడ్డగించడం తమపై వివక్ష చూపడమేనని మండిపడ్డారు. గరగపర్రు దళితులను ఏలూరురూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నిర్బంధించారనే సమాచారం అందుకున్న బీఎస్పీ నాయకులు నేతల రమేష్‌బాబు, సీపీఎం నాయకుడు బి.సోమయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, దళిత నాయకులు మెండెం సంతోష్‌కుమార్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, నాయకుడు బి.వి.రావు, ఏఐటీయూసీ నాయకుడు ఎ.కృష్ణమాచార్యులు, సీపీఐ నాయకులు బలరాం, కె.రామకృష్ణ, కె.లక్ష్మణరావు, సీఐటీయూ నాయకులు యు.హేమసుందర్, పి.కిషోర్ తదితరులు అక్కడకు చేరుకుని గరగపర్రు దళితులకు బాసటగా నిలిచారు. ఇతర ప్రాంతాల నుంచి ఎంతో మంది కలెక్టరేట్‌కు వచ్చి ధర్నాలు నిర్వహించి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని, అలాంటప్పుడు గరగపర్రు దళితులకు ఎందుకు అనుమతి ఇవ్వరని ప్రశ్నించడంతో చివరకు అనుమతి ఇచ్చారు. ఏలూరురూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి ర్యాలీగా బయలుదేరిన వీరంతా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు. 15 మంది నాయకులు మాత్రమే కలెక్టర్‌ను కలవడానికి అనుమతి ఇవ్వడంతో వారందరూ వెళ్లి గరగపర్రు దళితుల సమస్యను కలెక్టర్‌కు విన్నవించారు.



రూరల్ స్టేషన్ నుంచి ర్యాలీగా వస్తున్న దళితులు, వివిధ సంఘాల నాయకులు

దళితులకు న్యాయం చేస్తాం : కలెక్టర్

గరగపర్రు దళితులు కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గరగపర్రులో కొన్ని దళిత కుటుంబాలకు మాత్రమే పరిహారం అందించారని, మిగిలిన కుటుంబాలకు ఎటువంటి పరిహారం అందలేదని కలెక్టర్‌కు వివరించారు. గరగపర్రు దళితులందరికీ అన్ని విధాలా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులందరికీ నష్టపరిహారం చెల్లిస్తామని, ప్రతీ దళితుడికీ ఇళ్ళ స్థలం మంజూరు చేస్తామని, అవసరమైతే ఇల్లు కూడా కట్టిస్తామని, కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గరగపర్రు దళితులు



చెక్‌పోస్టు సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్న విజిలెన్స్ ఎస్పీ బాలవెంకటేశ్వరావు

సరిహద్దు చెక్ పోస్టుల వద్ద

నిఘా పెంచాలి

విజిలెన్స్ ఎస్పీ బాలవెంకటేశ్వరావు

జీలుగుమిల్లి : రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా మరింత పెంచాలని విజిలెన్స్ ఎస్పీ కె.బాలవెంకటేశ్వరావు పేర్కొన్నారు. జీలుగుమిల్లి అటవీశాఖ, రోడ్డు రవాణాశాఖ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ ఆధ్వర్యంలో తమ శాఖతో పాటు పలు శాఖల అధికారులతో నెలలో నాలుగైదుసార్లు జిల్లాలో సిద్దాంతం, గుండుగొలను, శృంగవృక్షం జీలుగుమిల్లి చెక్‌పోస్టుల వద్ద విజిలెన్స్ తనిఖీలు జరుపుతున్నామన్నారు. జిల్లాలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా కలెక్టరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ పని చేస్తోందన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా జీలుగుమిల్లిలో రోడ్డు రవాణశాఖ చెక్‌పోస్టు వద్ద ఏఎంవీఐ కె.వి.ప్రభాకర్, అటవీశాఖ చెక్‌పోస్టు ఎఫ్ఎస్‌వో వి.ధర్మారావులతో చర్చించారు. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కేసుల నమోదుపై ఆరా తీశారు. ఇటీవల వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టును జీఎస్టీలో భాగంగా తొలగించడంతో త్వరలో మొబైల్ బృందాలతో తనిఖీల కు కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలిపారు. జీలుగుమిల్లిలో నిర్వహించిన విజిలెన్స్ తనిఖీల్లో మోటారు వాహనాల ద్వారా రూ.1,57,640, వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టు ద్వారా రూ.74,914. మొత్తం రూ.2,31,914 అపరాధ రుసుం రూపేణా ఆదాయం సమకూరినట్టు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ తహసీల్దారు విశ్వైలజ, మైన్స్ ఏజీ జి.జ్ఞప్రసాద్, ఆర్ఐ రమేష్, సీఎస్‌డీటీ ఎం.రమేష్, ఏఎంసీ సెక్రటరీ టి.నారాయణ, సిబ్బంది దొడ్డిరాజు, రహ్మాద్, శ్రీను, రాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

● గేదె ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడిన గిరిజనుడి మృతి

జీలుగుమిల్లి : ద్విచక్ర వాహనాన్ని గేదె ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న దిబ్బగూడెంకు చెందిన మడకం దుర్గారావు(49) గురువారం రాత్రి మృతి చెందాడు. ఎస్‌ఐ పి.చెన్నారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 7వ తేదీన దుర్గారావు భార్య రామలక్ష్మీతో కలసి అంకన్నగూడెంలో అత్తగారు చనిపోవటంతో అక్కడకు వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాచన్నగూడెం సమీపంలో పొలాల్లో నుంచి ఆకస్మాత్తుగా గేదె రోడ్డుపైకి వచ్చి ఢీకొట్టడంతో దుర్గారావు పొట్టపై తీవ్ర గాయమైంది. అతడ్ని 108లో జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి అక్కడి నుంచి గుంటూరు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. బావమరిది పండు రాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

● గల్ఫ్ మోసంపై కేసు నమోదు

మొగల్తూరు : గల్ఫ్ పంపి ఉపాధి కల్పిస్తామని మహిళను మోసగించిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మొగల్తూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటవర్మ తెలిపారు. మొగల్తూరుకు చెందిన కళ్యాణి మరియమ్మను ఇదే గ్రామానికి చెందిన చిప్పల తిమోతి గల్ఫ్ పంపిస్తానని ఈ ఏడాది జనవరిలో రూ.30 వేలకు ఒప్పందం కుదుర్చుకుని రూ.15వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. ఎనిమిది నెలలు గడుస్తున్నా గల్ఫ్ పంపకపోవడంతో మరియమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

● అనారోగ్యంతో ఆత్మహత్య

ఏలూరుక్రైం : అనారోగ్యంతో బాధపడుతున్న ఏలూరు తూర్పువీధికి చెందిన చారుగొళ్ల సత్యనారాయణ(50) ఆ బాధ భరించలేక ఏలూరు పవరుపేట సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్ఐ పి.సైమాన్ తన సిబ్బందితో శుక్రవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు యువజన దినోత్సవం

ఓ యువ.. యువ



చదువొక్కటే కాదు..

భారం కాకూడదని : పవన్, భీమవరం



మా నాన్నకి అంగవైకల్యం, అమ్మకు గుండెజబ్బు కారణంగా ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగోలేదు.వాళ్ళకి నేను కూడా భారం కాకూడదనే పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూనే చదువు కొనసాగిస్తున్నా. బ్యాంకులో ఉద్యోగం సంపాదించి అమ్మ, నాన్నలను బాగా చూసుకుంటా.

రాత్రుళ్లు డ్రైవింగ్‌కి వెళతా : ప్రసన్న కుమార్



నాకు చదువంటే చాలా ఆసక్తి. కాని మా తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే.అందుకే రాత్రి సమయాల్లో డ్రైవింగ్ చేస్తూ కొంత ఆదాయం సంపాదిస్తున్నా.మొదటి సంవత్సరంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించా.భవిష్యత్‌లో మంచి ఉద్యోగం సాధించాలని ఆశ.

మిక్చర్ బండిపై పనిచేస్తా : ప్రసాద్




బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్నా.మాది సామాన్య కుటుంబం. నన్ను చదివించే ఆర్థిక స్థోమత లేదు. అందుకే రాత్రి సమయాల్లో మిక్చర్ బండిలో పనిచేస్తూ చదువు కొనసాగిస్తున్నా. మంచి ఉద్యోగం సాధించాలన్నదే నా ఆశయం.

అమ్మా నాన్నపై ఆధారపడకుండా : రమ్య



నేను చిన్నతనం నుంచి సుగర్‌తో బాధపడుతున్నా. నా ఆరోగ్యానికి చాలా డబ్బులు ఖర్చుపెట్టారు. మా తల్లిదండ్రులకు స్తోమత లేకపోవడంతో వారిపై ఆధారపడకుండా మెడికల్ షాపులో పనిచేసుకుంటూ చదువుకుంటున్నా.

పేపర్ బాయ్‌గా చేస్తున్నా : మావుళ్ళు



నా తండ్రి రిక్షా తొక్కుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు వచ్చేది తినడానికే సరిపోదు. అందుకే ఇంటర్ నుంచి ఉదయం పేపరు వేసుకుంటూ, సాయంత్రం బ్యాంకులో పనిచేస్తూ నా చదువును కొనసాగిస్తున్నా. ప్రభుత్వ ఉద్యోగం సాధించి నా తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నదే లక్ష్యం.

యువత అంటే.. అల్లరి చిల్లరిగా తిరగడం.. కబుర్లతో కాలక్షేపం చేయడం ఇంతేనా... కానే కాదు వారికి ఒక లక్ష్యం ఉంటుంది.. సాధించాలనే తపన ఉంటుంది.. కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా చదువుకోవాలనే ఆశయం ఉంటుంది.. డ్యాన్స్.. క్రీడలు తదితర రంగాలపై పట్టు సాధించి తమను తాము నిరూపించుకోవాలనే పట్టుదల ఉంటుంది.. ఆ పట్టుదలే తమను ముందుకు నడిపిస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది యువత తాము అనుకున్నది సాధిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.. నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అటువంటి యువతను అభినందిద్దాం.. మనమూ వారి బాటలో నడుద్దాం..

పట్టుదలగా.. పైకెదుగుతున్నారు!!

లక్ష్యం అంటే ఎలా ఉండాలి.. కొడితే జీవితం సెటిలైపోవాలి.. నేటి యువత ఆలోచనా ..లక్ష్యం అదే.. అందుకే ఎవరిని అడిగినా ఐఏఎస్.. ఐపీఎస్.. పోలీస్ అంటున్నారు.. తమకు ఇష్టమైన రంగంలోకి వచ్చేందుకు కష్టపడుతున్నారు. చుట్టూ ఉన్న వనరులతో పనిలేదు.. అనుకున్నది మాత్రం సాధిస్తున్నారు.. తమకు తిరుగులేదని నిరూపిస్తున్నారు.



భీమవరం : మన యువత సత్తా చాటుతోంది. కొన్నేళ్ళగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉద్యోగాలను ప్రతిభ చూపించి దక్కించుకుంటోంది. ఒకనాడు ఉపాధ్యాయ ఉద్యోగాలు, గుమస్తా ఉద్యోగాలకే పరిమితమైన యువత ఆపై గ్రూపు -1, గ్రూపు-2లతో పాటు పోలీస్, సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరుకున్నారు. మన జిల్లాలో దాదాపు ఈ పదేళ్ళలో 48 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు పొందారు. వీరితో పాటు తహసీల్దార్లు, ఎంపీడీ వోలుగా, ఆర్డీవోలుగా కూడా ప్రతిభ చూపిస్తున్నారు. జిల్లా జనాభా 39.5 లక్షలు ఉండగా ఇందులో 37 శాతం యువతరం ఉంది. వీరందరూ ఇప్పుడు పోటీ పడి ప్రతిభతో ఎన్నో ఉద్యోగాలు దక్కించుకుంటున్నారు. మన జిల్లా సరిహద్దులో ఉన్న కృష్ణా జిల్లా చినగొల్లపాలెంకు చెందిన రేవు ముత్యాలరావు డీఎన్నార్ కళాశాలలో చదివారు. ఆయన శ్రమించి సివిల్ సర్వీస్ సాధించి జిల్లాలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఆయనకు ముందు వీరవాసరానికి చెందిన రావాడ చంద్రశేఖర్ ఐపీఎస్ సాధించి అప్పట్లో ఎంతో గుర్తింపు పొందారు. రేవు ముత్యాలరాజు తరువాత జిల్లాకు చెందిన ఏలూరు వాసి శ్రీలక్ష్మి కూడా ఐఏఎస్ సాధించి ఉన్నతస్థాయికి ఎదిగారు. అదే స్ఫూర్తితో జిల్లాకు చెందిన అరడజను మంది యువతరం సివిల్ సర్వీసుల్లో ఐఏఎస్, ఐపీఎస్‌లు సాధించారు. ముఖ్యంగా ఏలూరు, భీమవరంతో పాటు నరసాపురం, కొవ్వూరు వంటి ప్రాంతాలకు చెందిన యువతరం సివిల్ సర్వీస్‌లో సత్తా చాటుతోంది. అంతర్జాతీయంగా ఖ్యాతి సాధించిన బాహుబలి గ్రాఫిక్స్ రూపొందించిన వారు ఈ జిల్లాకు చెందిన ఏలూరు, నిడదవోలు యువత కావడం గమనార్హం. వీరే కాకుండా రామోజీఫిల్మ్ సిటీ రామానాయుడు స్టూడియోల్లో విఎఫ్ఎక్స్ గ్రాఫిక్స్ వంటి ప్రసిద్ధి యానిమేషన్ రంగాల్లో ఎడిటింగ్‌లోను జిల్లాకు చెందిన యువత ఉన్నారు. భీమవరం, ఆకివీడు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం చెందిన వారు ఈ రంగాల్లో ప్రతిభ చూపిస్తున్నారు. వీరే కాకుండా ఇంజనీరింగ్, వైద్యరంగాల్లో ఐరోపా, అమెరికా దేశాలతో పాటు తూర్పు ఆసియా దేశాల్లో కూడా ఎంతో మంది యువత ఏడాదికి లక్షల్లో వేతనాలు పొందుతున్నారు.

లెక్చరర్‌నవుతా : లక్ష్మీదుర్గ, పైడిపర్రు



మాది పైడిపర్రు.. నేను ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో బీఎస్సీ చదువుతున్నా. 10వ తరగతి విద్యార్థులకు, కళాశాలలోని సెకండియర్ విద్యార్థులకు ఉచితంగా గణిత పాఠాలు చెబుతున్నా. భవిష్యత్తులో గణితంలో లెక్చరర్‌గా స్థిరపడాలని ఉంది.

నృత్యం నేర్చుకుంటున్నా : చేతన, తణుకు




చిన్నప్పటి నుంచి శాస్త్రీయ నృత్యం అంటే చాలా మక్కువ. ఇప్పటికే అనేక డ్యాన్స్ ప్రోగ్రాం చేశా. శాస్త్రీయ నృత్యంలో జిల్లా స్థాయిలో బహుమతులు పొందడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొన్నా. ఇంకా చాలా నేర్చుకోవాలి.

పోలీస్‌నవుతా : జి.ప్రియాంక, తణుకు



ఎన్‌సీసీ ద్వారా అనేక పెరేడ్స్‌లో పాల్గొన్నా. రాష్ట్రస్థాయిలో హాజరై పతకాలు సాధించా. చాలా శిబిరాలకు ఎంపికై బెస్ట్ కేడెట్‌గా ఎంపికయ్యా. ఎన్‌సీసీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా. పోలీస్ అధికారిగా సేవలందించాలని ఉంది.

ఐఏఎస్ నా కల : మేఘన, తణుకు



బ్యాడ్మింటన్, చెస్ పోటీల్లో విజయం సాధించా. జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు .పొందా. ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌లకు హాజరై అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించా. ఢిల్లీ సెంట్రల్ యూనివర్శిటీలో ఎంఎస్సీ చేసి ఐఏఎస్ కావాలన్నది లక్ష్యం.

యోగా టీచర్‌నవుతా : చంద్రకళ, తణుకు



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యోగా నేర్పుతున్నా. ఇక్కడ కళాశాలలో నేర్చుకున్న యోగాను ప్రతీ శనివారం ఒక గంట పాటు విద్యార్థులకు నేర్పుతున్నా. భవిష్యత్‌లో యోగా టీచర్‌గా స్థిరపడాలని ఉంది.

కేర్‌టేకర్‌గా చేస్తున్నా : కె. పావని, తణుకు



తణుకులోని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నా. సాయంత్రం 5 నుంచి 7.30 వరకు ఉంటూ చిన్నారులకు అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నా. భవిష్యత్‌లో టీచర్‌గా స్థిరపడాలని ఉంది. **- తణుకు/భీమవరం అర్బన్**

6,00,000 ఇదీ యువతరం

ఏలూరుక్రైం : పచ్చని పశ్చిమగోదావరి జిల్లా.. ప్రశాంతతకు మారుపేరు.. పట్టుదలకు మరో పేరు.. ఒకనాడు అంతా వ్యవసాయమే మరి నేడు చాలా వరకూ ఉద్యోగాల బాట పడుతున్నారు. ఊరికి వంద కుటుంబాలు ఉంటే అందులో 10 మంది అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో తమ సత్తా చాటుతున్నారు. ఇంతకీ అసలు పశ్చిమ జిల్లా జనాభా ఎంత.. అందులో యువత ఎంత అంటే.. జిల్లాలో 39 లక్షల 37 వేల మంది జనాభా ఉండగా... యువజనులు ఆరు లక్షల వరకు ఉన్నట్టు అంచనా. అంతా చదువొక్కటే కాదు.. తమకు ఇష్టమైన రంగాల్లో రాణిస్తున్నారు. దీనికి ప్రభుత్వ సహాయమూ తోడైంది. గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాయి. జాతీయ స్థాయిలో నెహ్రూ యువ కేంద్రం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువు మానివేసి ఖాళీగా ఉంటున్న యువకులపైనే ఈ శాఖలు దృష్టి పెట్టి వారి స్వయం ఉపాధికి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నాయి. జిల్లాలో ఉన్న నెహ్రూ కేంద్రంలో సుమారు 1500 యువజన సంఘాలు నమోదై ఉండగా వాటిలో ఆన్‌లైన్‌లో నమోదై కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే సంఘాలు 150 మాత్రమే ఉన్నట్టుగా గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జిల్లా యువజన శాఖ(సెట్‌వెల్)లో ఇప్పటివరకు మూడు వేల సంఘాలు నమోదయ్యాయి. ఆర్మీ రిక్రూట్‌మెంట్, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల కోసం ముందస్తు శిక్షణ ఇస్తున్నారు. ఇలా యువతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

సెల్.. సొల్లు కట్టిపెట్టండి..



సెల్‌ఫోన్ ఎవడు కనిపెట్టాడో గానీ.. ఎవరిచేతుల్లో చూసినా అదే.. నడుస్తుంటే చేతిలో అదే.. బైక్‌పై వెళుతుంటే చెవిలో అదే.. పడుకుంటే మంచంపై అదే.. ప్రతీ ఒక్కరి జీవితంలో అది ఒక భాగమైపోయింది. యువత జీవితంలో కూడా ఇలా అధికభాగమైపోయింది.. రోజులో 14 గంటలకు మెలకువగా ఉంటే సుమారు 10 గంటలు సెల్‌ఫోన్‌తో ఉండే యువత పెరిగిపోయారు. ఈ సెల్ ఫోన్ చాలా మంది యువతపై ప్రభావం చూపుతుంది.. లక్ష్యం.. సాధించాలనే తపన ఉన్న యువత పరవాలేదు.. అయితే ఏ లక్ష్యం లేని యువతకు సెల్ ఫోన్ లక్ష్యంగా మారిపోయింది.. ఫేస్‌బుక్, వాట్సప్‌లు టైమ్‌పాస్‌గా మారిపోయాయి. రోజుకు గంటల తరబడి ఫోన్‌తో కుస్తీ పట్టేస్తున్నారు.. అదే లేకపోతే 40 శాతం మంది యువత దారే వేరు మరి..

మార్పునకు నాంది పలకండి..



కాలేజీలో అడుగు పెడుతున్నాడంటే బైక్ ఉండాల్సిందే.. స్మోక్ చేయాల్సిందే.. మందు కొట్టాల్సిందే.. ఇదీ నేటి ప్రపంచం.. చదువుకున్నామా.. వచ్చామా అన్నట్టు ఉండడంలేదు.. చాలా మంది యువత చేతులారా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. బైక్‌పై రయ్ రయ్ మంటూ తిరుగుతూ ఎంతో విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారు.. ఇంజనీరింగ్ చదివినా ఉద్యోగాల్లేక నిరుద్యోగులుగా మారిపోతున్నారు.. ఇదంతా ఎవరి తప్పు.. ఇది యువత చేతులారా చేసుకుంటున్న తప్పే.. అదే సరిగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు.. అందరితో శెహబాష్ అనిపించుకుంటారు.. పది మంది మధ్య ఆనందంగా గడపడం కంటే.. పది మంది గొప్పగా చెప్పుకునేలా బతకాలి.. నేటి యువత ఇలా మారాలి. **- పెనుగొండ**

విజ్ఞాన..పాలన!

నేడు లైబ్రేరియన్స్ డే



మాకు 1968లో పుస్తకం కావాలి సార్.. కాస్త ఆగండి.. ఆ ఏడాది పుస్తకాలైతే అన్నీ ఆ రాక్‌లో ఉంటాయి.. మాకు 1980లో న్యూస్ పేపర్ కావాలి సార్.. అయితే కాసేపు ఆగాలి.. ఇలా ఎప్పుడూ చరిత్ర చుట్టూ తిరుగుతూనే ఉంటారు.. ఏ పుస్తకం కావాలన్నా చిటికెలో ఇస్తారు.. వారే గ్రంథ పాలకులు.. అంతా వస్తారు.. వెళతారు.. గంటో.. అరగంటో ఏదో ఒక పుస్తకం తిరిగేసి ఇక చాల్లే అని వెళ్లిపోతారు.. అయితే వాళ్లు మాత్రం పదవీ విరమణ చేసే వరకూ ఆ గ్రంథాలయాన్నే అంటిపెట్టుకుని ఉంటారు.. ఏ పుస్తకం కావాలన్నా చిటికెలో ఇస్తారు.. నేడు గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.. - భీమవరం/ జంగారెడ్డిగూడెం / తాడేపల్లిగూడెం టౌన్

గ్రంథాలయాలు..నిరంతరం విజ్ఞాన సుగంధాలను వెదజల్లే గని గా పేరు తెచ్చుకున్నాయి. పత్రికలతో పాటు ప్రాంతీయ భాషల్లో ఎన్నో పుస్తకాలను పాఠకులకు ఈ గ్రంథాలయాలు అందుబాటులో ఉంచాయి.ఈ వ్యవస్థను నిర్వహించే వారే గ్రంథపాలకుడు.భారత ప్రభుత్వం జాతీయ గ్రంథాలయ పితామహుడిగా పేరొందిన ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని లైబ్రేరియన్స్ డేగా ప్రకటించింది.ఈ సందర్భంగా లైబ్రేరియన్స్ వ్యవస్థ గురించి తెలుసుకుందాం.

ఇవీ గ్రంథపాలకుల విధులు

ఎస్ఆర్ రంగనాథన్ దేశంలో గ్రంథాలయాలు ఏర్పాటుకు, వాటి అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు.గ్రంథాలయ చట్టాల రూపకల్పనలో, వాటికి కార్యరూపం తీసుకురావడంలో పాటుపడ్డారు.గ్రంథ పాలకులు పాఠకులకు కావాల్సిన పుస్తకాలు అందజేస్తుంటారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలను ఆన్ డిమాండ్ ప్రతిపాదికన జిల్లా గ్రంథాలయ సంస్థకు సిఫారసు చేసి తద్వారా వెనువెంటనే పుస్తకాలు కొనుగోలు చేసి వాటిని పాఠకులకు అందిస్తారు. ఉన్న పుస్తకాలను పెద్దలు, పిల్లలు, విద్యార్థులు, మహిళలు ఇలా సమాజంలో వివిధ రంగాల వారికి అవసరమయ్యే పుస్తకాలను ఆయా సబ్జెక్టుల వారీగా విభజిస్తారు. ఒకప్పుడు గ్రంథాలయమంటే ఒక గుమస్తా ఉంటూ పంచాయతీల్లో నిర్వహించేవారు. గ్రంథాలయ సంస్థ ఏర్పడిన తరువాత బాధ్యత కలిగిన గ్రంథ పాలకులు ఈ విధులను నిర్వహిస్తూ విజ్ఞానాన్ని ప్రజలందరికీ అందిస్తున్నారు.


జిల్లా వ్యాప్తంగా 73 గ్రంథాలయాలు

గ్రంథాలయాల ఏర్పాటులో స్వాతంత్రోద్యమ కాలంలోనే మన జిల్లా ముందుంది. 1927లోనే అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయాల ఏర్పాటుకు ఒక పాద యాత్ర చేశారు. అంతకుముందు భూపతిరాజు తిరుపతిరాజు కుముదవల్లిలో 1887లోనే వీరేశలింగ కవి సమాజ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇలా స్వాతంత్ర్యం వచ్చే నాటికి ప్రైవేట్ రంగంలో 400 గ్రంథాలయాల వరకు జిల్లాలో ఉండేవి. తరువాత వాటిని నిర్వహించే వారు లేకపోవడంతో కొన్ని గ్రంథాలయాలను సంస్థలు స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని విలీనం చేశారు. ఇందులో అలా పాత గ్రంథాలయాల్లో కుముదవల్లి వీరేశలింగ గ్రంథాలయం, పోడూరు రామచంద్ర గ్రంథాలయం వంటివి ఇప్పటికీ పెద్దవిగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 73 గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న గ్రంథపాలకులు 50 మంది ఉన్నారు. సహాయకులు 70 మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం జిల్లా గ్రంథాలయ వ్యవస్థ నేటితరానికి అనుగుణంగా పుస్తకాలను కంప్యూటరీకరించడంతో పాటు ఇంటర్నెట్ ద్వారా కూడా విజ్ఞానాన్ని పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు. అయితే గ్రంథ పాలకులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. తమ సమస్యలపై దీర్ఘకాలంగా పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారు.

ఉండి పాఠశాలకు.. వందేళ్లు..

శతాబ్ది ఉత్సవ ఏర్పాట్లు - నేడు లోగో ఆవిష్కరణ

ఉండి : ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల నూరేళ్ల పండుగ జరుపుకుంటుంది. ఈ మేరకు పాఠశాలలో శతాబ్ది ఉత్సవ ఏర్పాట్లను పాఠశాల హెచ్ఎం ముదునూరి శివరామరాజు, పూర్వ విద్యార్థులు చేస్తున్నారు.ఈ మేరకు శనివారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక లోగోను ఎమ్మెల్యే శివరామరాజు ఆవిష్కరించనున్నారు.ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర వుంది. 4-7-1918 నుంచి వుండి బోర్డు మిడిల్ హైస్కూల్‌గా పేరొందింది. అదే పాఠశాల ఇపుడు జడ్పీ ఉన్నత పాఠశాలగా పిలవబడుతూ గత జూలై 4వ తేదీకి వందేళ్లు పూర్తిచేసుకున్నది. 1923లో బోర్డు హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. 1948లో అప్పటి విజయనగర జమిందార్ పూసపాటి విజయరామ గజపతిరాజ్ పాఠశాలను పెంకుటిశాలగా తీర్చిదిద్ది ప్రారంభించారు. ఇప్పటికి ఇదే పెంకుటింట్లో పలు తరగతులను నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పాఠశాలలో సుమారుగా 720 మంది విద్యార్దులు ఆయాతరగతులను అభ్యసిస్తున్నారు.పాఠశాలలో దివంగత మాజీ మంత్రి కలిదిండి అబ్బాయిరాజు, సిరిస్ కంపెనీ అధినేత సుబ్బరాజు, ఆంధ్రా సాహితీవేత్త దివాకర్ల వేంకటావధాని, దివంగత మాజీ ఎంపీ భూపతిరాజు విజయకుమారరాజు, ఏయూ మాజీ వీసీ జీవీఎస్ రాజు, ప్రముఖ దర్శకుడు మజ్జి కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం లోగో ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు ఏర్పాటు చేశామని హెచ్ఎం తెలిపారు.



వందేళ్ల పాఠశాల ఆవరణ.. చిత్రంలో లోగో

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. **200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?**
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. **6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?**
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. **కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?**
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. **80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?**
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. **ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?**
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. **వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. **పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?**
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. **ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?**
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. **1976 మే 25 ఏ వారం అవుతుంది?**
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. **ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?**
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. **కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?**
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. **అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?**
ఎ) P బి) R సి) Q డి) J
17. **వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?**
ఎ) Z బి) Y సి) X డి) W
18. **సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?**
ఎ) U బి) R సి) T డి) S
19. **1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?**
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. **ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. **2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?**
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. **ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?**
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. **గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?**
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. **విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. **గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?**
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30
A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. **T కి B ఏమవుతారు?**
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. **M కి K ఏమవుతారు?**
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. **Z కి A ఏమవుతారు?**
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. **X కి N ఏమవుతారు?**
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. **B కి F ఏమవుతారు?**
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35
1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?**
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. **H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?**
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. **బుధవారం రోజున ఉన్న పరీక్ష?**
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. **C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?**
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. **మొదటి రోజు జరిగే పరీక్షలు?**
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. **వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38
కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ **'టైమ్'** క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
		18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
1) సి	9) బి	19) సి	29) బి	39) బి	49) ఎ
2) బి	10) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
3) ఎ	11) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
4) డి	12) ఎ	22) ఎ	32) సి	42) సి	52) సి
5) బి	13) సి	23) ఎ	33) డి	43) బి	53) సి
6) ఎ	14) బి	24) సి	34) బి	44) సి	54) బి
7) డి	15) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
8) సి	16) డి	26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

వీఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

సీఎంపై జగన్ వ్యాఖ్యలు తగవు

చింతలపూడి : నంద్యాల ఉప ఎన్నికల ప్రచార సభల్లో సీఎం చంద్రబాబునాయుడుపై పదేపదే జగన్ వ్యాఖ్యలు చేయడం తగవని ఓ ప్రకటనలో జడ్పీ మాజీ అధ్యక్షుడు కొక్కిరిగడ్డ జయరాజు, చింతలపూడి సొసైటీ అధ్యక్షుడు నలమాటి రామకృష్ణ ఖండించారు. ఇటీవల ఎన్నికల ప్రచార సభలో సీఎం చంద్రబాబును కాల్చి చంపినా పాపం లేదని చేసిన విమర్శలకు రాష్ట్రమంతటా ప్రజలు, నాయకులు దుమ్మెత్తి పోసినా ఆయన తీరు మారలేదన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి మందలించినప్పటికీ ఆయనలో మార్పు రావడం లేదని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్న సీఎంను ఎన్నికల కోసం సభ్య సమాజం సిగ్గుపడేలా మరోసారి ఉరితీసినా తప్పులేదంటూ వ్యాఖ్యలు చేయడం తగవన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ప్రజాసేవ



రూ. 59 లక్షలతో అభివృద్ధి పనులు చేశాం

పింగుల ఏసు
సర్పంచ్, మల్లాయిగూడెం

"తమ మల్లాయిగూడెం పంచాయతీ పరిధిలో రూ. 59 లక్షలతో అభివృద్ధి పనులు చేశాం. ఇందులో ఐదు సీసీ రోడ్లకు రూ. 25 లక్షలు, తాగునీరు రెండు బోర్లకు రూ. 14 లక్షలు, రూ. 15 లక్షలతో పంచాయతీ భవనాన్ని, ఐదు లక్షల రూపాయలతో డంపింగ్ యార్డు నిర్మాణంలో ఉన్నాయి. ఇవికాక 100 మరుగుదొడ్లు, 60 పెన్షన్లు మంజూరు చేయించాం. నాలుగు బావులకు ప్లాట్‌ఫాంలు నిర్మించాం. ఇదికాక దళితవాడలో 16 సీసీ రోడ్లు వేయాల్సి ఉంది. రెండు శ్మశాన వాటికలు అభివృద్ధి చేయాల్సి ఉంది. అంగన్‌వాడీ భవనానికి ప్రతిపాదన పంపాం. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో గోదావరి నీరు మా గ్రామానికి కూడా వచ్చే విధంగా ప్రయత్నిస్తాం."

● చింతలపూడి

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజా సమస్య

- పట్టాయిగూడెంలో విరిగిన స్తంభం
- కొత్త స్తంభం ఏర్పాటు చేసినా మార్చని విద్యుత్ వైర్లు
- ప్రమాదం జరగక ముందే చర్యలు చేపట్టాలని ప్రజల వినతి
- భయాందోళనలో ప్రజలు

చింతలపూడి : ప్రజలు నిత్యం తిరిగే రోడ్డులోనే ప్రమాదకరంగా విద్యుత్‌స్తంభం విరిగి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టాయిగూడెం గ్రామానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ తమగోడు వెల్లబోసుకున్నారు. గ్రామంలో ఎక్కువ మంది నడిచే రోడ్డులో స్తంభం విరిగి మూడు నెలలు గడిచింది. దీని స్థానంలో విద్యుత్‌శాఖ కొత్త స్తంభాన్ని కూడా ఏర్పాటు చేసింది. కరెంట్ తీగలు కొత్త స్తంభానికి మార్చవలసి ఉంది. విరిగిన స్తంభం ఎప్పుడు పడిపోతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల రాత్రివేళల్లో ఈదురు గాలివీస్తే తీగలు తెగిపోతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముందస్తు చర్యలుగా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి పనులపై నిర్లక్ష్యం వహించడం తగదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు షేక్ అబ్దుల్ రెహ్మాన్, కె.పొత్తియ్య, ఘంటా కార్తీక్, ఎం.పుల్లారావు, తదితరులు సమస్యను వివరించారు.

◆ గ్రామంలోని మరో వీధిలో వీధిలైట్ల కోసం స్తంభాలు వేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో రైతులే స్తంభాలను తెచ్చుకున్నప్పటికీ విద్యుత్ లైన్ ఇవ్వడం లేదని స్థానికులు వాపోతున్నారు.



పట్టాయిగూడెంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం, పక్కనే కొత్త స్తంభం



కొత్త విద్యుత్ స్తంభానికి తీగలు మార్చాలి

గ్రామస్థులు

గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి. కొత్త స్తంభానికి వెంటనే కరెంట్ తీగలు మార్చి సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎటువంటి ప్రమాదం సంబవించకముందే తగిన చర్యలు చేపట్టాలి.

17 నుంచి స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

ఎంపీడీవో జీఆర్ మనోజ్

కామవరపుకోట : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని శుక్రవారం ఎంపీడీవో జీఆర్ మనోజ్ తెలిపారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో హాజరు కావాల్సి ఉంది. అదేవిధంగా అందరూ నిర్దేశించిన తేదీలలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. 17వ తేదీన కామవరపుకోట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారుల ద్వారా కామవరపుకోటకు చెందిన 558 మంది, ఉప్పలపాడుకు చెందిన 88 మంది, రామన్నపాలెం 94 మంది హాజరుకావాలన్నారు. 19న ఇండియన్ బ్యాంకు పరిధిలో అంకాలంపాడు నుంచి 163 మంది, గుంటుపల్లి నుంచి 71 మంది, రామన్నపాలెం నుంచి 94 మంది, తూర్పుయడవల్లి నుంచి 86 మంది, ఉప్పలపాడు నుంచి 88 మంది హాజరుకావాలన్నారు. 22న ఆంధ్రాబ్యాంకు పరిధిలో కామవరపుకోట నుంచి 558 మంది, కేఎస్ రామవరం నుంచి 56 మంది హాజరుకావాలన్నారు. 23న లక్కవరం ఆంధ్రాబ్యాంకు పరిధిలో రావికంపాడు నుంచి 148 మంది హాజరుకావాలి. 24న రంగాపురం ఆంధ్రాబ్యాంకు ద్వారా పోలాసిగూడెంకు ఇద్దరు అభ్యర్థులు హాజరు కావాలి. 26న కామవరపుకోట జిల్లా సహకార సంఘం బ్యాంకు పరిధిలో సోపానం పథకంకు దరఖాస్తు చేసుకున్న కామవరపుకోటకు చెందిన 558 మంది, ఉప్పలపాడుకు చెందిన 88 మంది, గుంటుపల్లికి చెందిన 71 మంది హాజరు కావాలి. 29న తడికలపూడి స్టేట్ బ్యాంకు ద్వారా ఉపాధిపథకం రుణాలకు దరఖాస్తు చేసుకున్న తడికలపూడి అభ్యర్థులు 347 మంది, సాగిపాడు 57 మంది, కళ్ళచెరువు 119 మంది, ఆడమిల్లి 163 మంది, వీరిశెట్టిగూడెంకు చెందిన 126 మంది ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

మూడు ఎక్సైజ్ కేసుల్లో ముగ్గురు అరెస్ట్

చింతలపూడి : చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో శుక్రవారం రెండు బెల్టు కేసులు, ఒక నాటుసారా కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. గుంటుపల్లి గ్రామానికి చెందిన పర్సా చిరంజీవిరావు నుంచి పది నిబ్బులు, తెడ్లం గ్రామానికి చెందిన నక్కా విజయరావు నుంచి పది నిబ్బులు, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గంటా వెంకటేశ్వరరావు నుంచి ఒక లీటరు సారా స్వాధీనం చేసుకుని వీరిని అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్టు తెలిపారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ పెదబాబు, ఎంపీపీ మల్లికార్జునరావు తదితరులు

లక్ష్యం మేరకు వరిసాగు పూర్తి

ఏవో ప్రదీప్‌కుమార్

చింతలపూడి : మండలంలో ఈ ఖరీఫ్‌లో లక్ష్యం మేరకు వరిసాగు పూర్తి చేసినట్టు మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. మండలంలో 7,250 హెక్టార్లలో వరినాట్లు లక్ష్యం కాగా గత రెండు నెలల్లో పడిన వర్షపాతంతో నాట్లు పూర్తి చేశారన్నారు. ఈ ఏడాది ఎక్కువగా 1075, 1061, 1001 విత్తనాలను రైతులు నాటారని చెప్పారు. అయితే ప్రస్తుతం గట్లపై పెరిగే గడ్డి వల్ల పొడ తెగులు పంటకు వ్యాపించే అవకాశం ఉందని, రైతులు దీనికోసం కాంటాఫ్ మందులు స్ప్రే చేస్తే ఈ పొడ తెగులు వ్యాపించకుండా ఉంటుందన్నారు. భూసార పరీక్షల్లో లోపం ఉన్న రైతుల భూములను గుర్తించామన్నారు. ఆయా రైతులు భూసార పరీక్ష కార్డులు తీసుకువస్తే జింకును ఉచితంగా ఇస్తామన్నారు. మండలంలో ఇప్పటివరకు 15 టన్నులు ఇచ్చామని, రెండో కోటాగా ఏడు టన్నులు వచ్చిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

అర్హులకే వ్యవసాయ పరికరాలు ఇవ్వాలి

ఏఎంసీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

చింతలపూడి : వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అర్హులైన రైతులకు ఇవ్వాలని ఏఎంసీ మాజీ అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన రైతులకు మాత్రమే అందించడం అన్యాయమన్నారు. వాస్తవంగా కావాల్సిన రైతులకు వీటిని అందించే విధంగా అధికారులు సహకరించాలే తప్ప కేవలం అధికార పార్టీకి చెందిన వారికే ఈ పరికరాలు ఖరీదైనవి అందజేయడం వల్ల మిగిలిన రైతులు నష్టపోతారన్నారు. ఇకముందైనా యాంత్రీకరణ పరికరాలు ఇవ్వడానికి అన్ని పార్టీలతో సమావేశమై అర్హులైనవారిని గుర్తిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే రైతులు అన్యాయానికి గురవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఆరోపణలు వస్తున్నాయని, వారికి అవకాశం ఇచ్చి అవినీతిని పెంచవద్దని సూచించారు.

12 వంట షెడ్లు మంజూరు

లింగపాలెం : మండలంలోని పాఠశాలలకు 12 వంట షెడ్లు మంజూరయినట్టు జడ్పీటీసీ గుత్తా సాయి సత్యవరప్రసాదు (పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల తీరుపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 వంట షెడ్లలో 9 ఎయిడెడ్ పాఠశాలకు, మూడు ఎంపీపీ పాఠశాలలకు మంజూరయ్యాయన్నారు. ఒక్కొక్క షెడ్డుకు రూ.1.5లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. 11 పాఠశాలలకు మంజూరైన క్రీడా కోర్టుల పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కృష్ణకుమారి, ఏపీవో మోహినీకుమారి, పశువైద్యాధికారి జె. లింగయ్య, ఎంఈవో కె. రామారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పరసా రాజారావు, ధర్మాజీగూడెం సొసైటీ అధ్యక్షుడు గారపాటి బుజ్జియ్య, లింగపాలెం సర్పంచ్ కేశిన శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

8 వేల మందికి ఎంఆర్ టీకాలు

చింతలపూడి : ఇప్పటి వరకు ఎంఆర్ టీకాలు ఎనిమిది వేల మందికి మొదటి దశలో వేశామని రాఘవాపురం పీహెచ్‌సీ డాక్టర్ హర్ష్యాఫిర్దోష్ తెలిపారు. శుక్రవారం సీతానగరం హైస్కూల్లో నిర్వహిస్తున్న టీకా శిబిరాన్ని ఆమె సమీక్షించారు. పిల్లలకు వ్యాక్సిన్ వేసేప్పుడు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొదటి దశలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 90 శాతం మేరకు పూర్తయ్యాయన్నారు.



సీతానగరం హైస్కూల్లో ఎంఆర్ టీకా శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న డాక్టర్ హర్ష్యాఫిర్దోష్

గృహ లబ్ధిదారుల కోసమే సర్వే

లింగపాలెం : గృహ లబ్ధిదారుల జాబితా తయారు చేసేందుకే గ్రామాల్లో సర్వే చేస్తున్నట్టు హౌసింగ్ ఏఈ నరసింహారావు అన్నారు. శుక్రవారం భోగోలు, ములగలంపాడు, రంగాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి జాబితాను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. మండల వ్యాప్తంగా 8,135 మంది అభ్యర్థులు ఇళ్ల నిర్మించుకునే జాబితాలో ఉన్నఆరని వీరిలో అర్హులను గుర్తిస్తున్నామన్నారు.

● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ శనివారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

మల్లాయిగూడెం, పోతునూరు, శివపురం, కందుకూరు, దిద్దుపూడి, చిన్నంపేట, యండపల్లి, మల్లేశ్వరం, రాఘవాపురం, లింగగూడెం, కాంతంపాలెం, గణిజర్ల, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం, నామవరం, లక్ష్మీనరసింహపురం, కామవరపుకోట, కొత్తూరు.

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి : 98856 65001
కామవరపుకోట : 98662 37516
లింగపాలెం : 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదవేగి : మండలంలోని కూచింపూడి, రామశింగవరం, ఆసన్నగూడెం గ్రామాల్లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో పెదవేగి ఏడీ యు.సుబ్బారావు తెలిపారు. దీని ద్వారా ఆయా ఉపకేంద్రాల పరిధిలోని కూచింపూడి, న్యాయంపల్లి, రామశింగవరం, బాదరాల, ఆసన్నగూడెం తదితర గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజా సేవ



గ్రామాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

బలుసు శ్రీనివాస్ చౌదరి, ఎంపీటీసీ, ముండూరు

"శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటికే 3కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు వేశాం. మరో 3కిలోమీటర్ల మేర వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పంటలకు సాగునీరందించే పాతచెరువును రూ.30లక్షలతో అభివృద్ధి చేస్తున్నాం. ఎంపీనిధులు రూ.10లక్షలతో హిందూ స్మశాన వాటికను అభివృద్ధి పరుస్తున్నాం. యువత ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా 15మందికి రూ.25లక్షల వరకు రుణాలు అందించాం. దీంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు నిర్మాణదశలో ఉన్నాయి. పంటకాలువపై కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాం. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం."

● పెదవేగి




గేదెలను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు గేదెల పంపిణీ

పెదవేగి : ఎస్సీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ముండూరు గ్రామ ఎంపీటీసీ బలుసు శ్రీనివాసచౌదరి అన్నారు. ఎస్సీలను ఆర్థికంగా ఆదుకుని, ఉపాధిని చూపించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గేదెల పంపిణీని చేపట్టిందని చెప్పారు. పెదవేగి మండలం ముండూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలో లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన 11 గేదెలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు.

నేడు 'మానవత' సమావేశం

పెదపాడు : పెదపాడు మండల 'మానవత' స్వచ్ఛంద సంస్థ సమావేశం పెదపాడులోని శ్రీకృష్ణ గురుకుల పాఠశాలలో సాయంత్రం 3 గంటలకు జరుగుతుందని సంస్థ పెదపాడు మండల అధ్యక్షుడు కుకునూరి సీతారామకృష్ణారావు తెలిపారు. ఈ సమా వేశంలో 2017-18 సంవత్సరానికి మానవత పెదపాడు మండల నూతన కార్యవర్గం ఎంపిక, ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు.



అధ్వానంగా పాలగూడెం రహదారి



బురదమయంగా మారిన కొవ్వలి రోడ్డు



గోతులతో కనిపిస్తున్న పోతునూరు రహదారి

ఇలాగైతే ప్రయాణం సాగేదెలా...?

● రోడ్లపైకే మురుగునీరు
● డ్రెయినేజీలు లేకపోవడమే సమస్య

దెందులూరు : వేగంగా దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నప్పటికీ పలు రోడ్లు మాత్రం చాలా అధ్వానంగా తయారయ్యాయి. పలుచోట్ల గుంతలుగా ఏర్పడి వాటిలో వాననీరు చేరి వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా పాలగూడెం, కొవ్వలి, పోతునూరు వెళ్ళే రోడ్లు దారుణంగా ఉన్నాయి. ఇళ్ళల్లో వాడకం మురుగునీరు రోడ్లపైకి వచ్చి నిలబడడంతో అపారిశుధ్యం రాజ్యమేలుతోంది. రోడ్లు బురదమయంగా మారి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అనారోగ్య పరిస్థితులేర్పడుతున్నాయని పలువురు వాపోతున్నారు. సత్వరమే కొవ్వలి, పోతునూరు రహదారిని విస్తరణ పనులు చేపట్టడంతోపాటు గుంటలు పూడ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు

● ఏలూరు రెవెన్యూ డివిజనల్ అధికారి చక్రధర్
● కాల్వ ఆధునికీకరణ పనులపై రైతుల విన్నపం



ఏలూరు ఆర్డీవో చక్రధర్‌కు సాగునీటి సమస్యను వివరిస్తున్న పెదపాడు డీసీ అధ్యక్షులు బొప్పిడి కాశీబాబు

పెదపాడు : సాగునీటి ఎద్దడి వల్ల ఇప్పటి వరకు నాట్లు వేయని పరిస్థితిని, సాగునీటి కోసం రైతాంగం పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఏలూరు ఆర్డీవో చక్రధర్ తెలిపారు. కృష్ణా డెల్టా ఆయకట్టు పెదపాడు మండల పరిధిలో ఇప్పటికీ నాట్లు వేయని పంట భూములను ఆర్డీవో చక్రధర్ శుక్రవారం పరిశీలించారు. నాట్లు పరిశీలించేందుకు వచ్చిన ఆర్డీవోను పెదపాడు నీటిసంఘం అధ్యక్షుడు బొప్పిడి కాశీబాబు కలిసి సాగునీటి కొరత వల్ల ఈ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహకారంతో నీటిఎద్దడిని నివారించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. పెరికీడు నుంచి ఏలూరు వరకు కృష్ణా కాల్వకు గతంలో 140 నుంచి 150 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండేదని, నేడు అందుకు భిన్నంగా 75 నుంచి 90 క్యూసెక్కుల మధ్యనే ఉంటోందని తెలిపారు. ఇందుకు ప్రధాన కారణం కాల్వ ఆధునీకీకరణ పనులు పూర్తికాకపోవడమేనని ఆర్డీవోకు తెలియజేశారు. రైతులతో మాట్లాడిన అనంతరం ఆర్డీవో చక్రధర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాట్లు పూర్తికాక పోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడామని, సాగునీటి కొరత వల్ల మరో 2 వేల ఎకరాల్లో పంటలు వేయలేక పోయామని, సాగు నీరు అందేలా చూడాలంటూ రైతులు కోరారని తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వ్యవసాయశాఖ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంగా ముందుకెళ్లి రైతాంగానికి తగు విధంగా మార్గదర్శకంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జీజేఎస్‌కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో సమస్యను వివరిస్తున్న రైతు

ఈ నామ్ విధానంలో విక్రయాలతో రైతులకు గిట్టుబాటు ధర

● సెంట్రల్ ట్రైనింగ్ ప్రోగ్రామర్ ఆనందకుమార్

పెదవేగి : ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్(ఈ నామ్) విధానంలో ఆన్‌లైన్ విక్రయాలతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సెంట్రల్ ట్రైనింగ్ ప్రోగ్రామర్ ఆనంద కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ నామ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించడానికి అనువుగా పెదవేగి మండలం లక్ష్మీపురంలోని దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం రైతులు, వర్తకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆనందకుమార్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట ఉత్పత్తులకు సరైన ధరను అందుకోవడంలో విఫలమవుతున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఏ ధర ఉందో మామూలుగా తెలియదని, అదే ఈ నామ్ విధానంలో ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా గిట్టుబాటు ధర అందుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ మాగంటి సురేంద్రనాధ్‌చౌదరి, కార్యదర్శి మహేంద్రనాధ్, సూపర్‌వైజర్ షేక్ మెహరాజ్, రాష్ట్ర ఈ నామ్ ట్రైనీలు చక్రవర్తి, ఎంకే.మొహిద్దీన్, రైతులు అమరేంద్రనాధ్ దత్, రంగారావు, వర్తక సంఘం నాయకులు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



పెదపాడు-వట్లూరు రహదారిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ శ్రావణి, జడ్పీటీసీ మార్తమ్మ, సర్పంచ్ ఏసుకుమారి తదితరులు

ఉద్యమ స్ఫూర్తితో వన సంరక్షణ

పెదపాడు : పర్యావరణ సమతుల్యానికి మొక్కలు ఎంతో కీలకమైనవి, అందుకోసం అవసరమైన వన సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి పిలుపునిచ్చారు. పెదపాడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పెదపాడు గ్రామ సర్పంచి ఖండవల్లి ఏసుకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు కూరపాటి మార్తమ్మలతో కలిసి శుక్రవారం పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోరు శ్రావణి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ సర్పంచ్ ఖండవల్లి ఏసుకుమారి మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత గుర్తించాలని, పెదపాడు గ్రామంలో గ్రామ సమాఖ్య సభ్యులతో కలిసి మొక్కలను నాటుతున్నామని, వాటి సంరక్షణకు సిబ్బందితో తగు చర్యలు చేపడతామన్నారు.

విద్యతోనే జీవితంలో ఉన్నతి

పెదపాడు : మనిషికి చదువే సమాజంలో గౌరవాన్నిస్తుందని, దాని మూలంగా సమాజంలో విలువ పెరుగుతుందని పెదపాడు ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం తెలిపారు. పెదపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత గిరిజనుల హక్కులు - చట్టాలు అనే అంశంపై శుక్రవారం సమావేశం జరిగింది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో-ఆర్డినేటర్ ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు తమ బాధ్యతగా పిల్లలను చదివించి ప్రయోజకులు చేయాలన్నారు. దళిత గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం తగిన సహకారాన్ని అందజేస్తోందని, దానిని సద్వినియోగించుకోవాలన్నారు.

బహిరంగ మల విసర్జన అనాగరికం

పెదవేగి : బహిరంగ మలవిసర్జనతో రోగాలు వ్యాప్తిచెందుతాయని, ఎవ్వరికివారు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని గార్లమడుగు గ్రామసర్పంచ్ కొల్లి లక్ష్మీకాంతంచౌదరి సూచించారు. బహిరంగ మలవిసర్జన నివారణ వారోత్సవాల్లో భాగంగా పెదవేగి మండలం గార్లమడుగులో శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతోపాటు బహిరంగ మలవిసర్జనతో ప్రబలే వ్యాధులు, అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు మేడికొండ విజయలక్ష్మి, ఈవోఆర్డీ బలరామరాజు, కార్యదర్శి పి.జగదీష్ విశ్వనాథ్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు అనుచితం

దెందులూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మతిస్థిమితం కోల్పోయి రోజుకోరకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, పెరుగ్గూడెం గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్, యలమర్తి హేమాశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెంలో తెలుగు యువత అధ్యక్షుడు యలమర్తి మాధవరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా బాధ్యతగా ఉండాల్సిన జగన్ ఇలా మాట్లాడడం దురదృష్టకరమని, టీడీపీ నేతలు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు మళ్ళించి లక్షలాది ఎకరాలకు నీరు అందించడంతోపాటు, ఎంత లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఆయనకున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక నంద్యాలలో ఓడిపోతామనే భయంతోనే జగన్ అలా మాట్లాడుతున్నారని టీడీపీ నేతలు అన్నారు. లక్షకోట్లు దోచుకుని జైలుజీవితం గడిపిన జగన్‌కు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదన్నారు.



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.

ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.



రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!


సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

ఆ రం గు ల హ రం



ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	I	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	F	C	T	T	O	X	T	L	A	Z	P	A
I	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	T	S	D	T	S	T	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	U
Y	Q	K	P	T	C	N	T	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

నంద్యాల పందెం

(మొదటి పేజీ తరువాయి)

ఐదు లక్షలకు ఎగబాకారు. వైసీపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని అంచనాలు వేస్తున్న కొందరు ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. తెలుగుదేశం అనుకూలురు దీనికి ఏమాత్రం తీసిపోకుండా అంతే మొత్తంలో పోటీకి దిగుతున్నారు. ముఖ్యంగా కుర్రకారు మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గటం లేదు. టీడీపీ గెలుస్తుందని వందకు మూడొందలు చొప్పున పందాలకు సమాయత్తం అయ్యారు. అంటే వెయ్యి రూపాయలు పందెంగా చెల్లిస్తే గెలిచిన పార్టీనిబట్టి అవతల వ్యక్తికి మూడు వేల రూపాయలు చెల్లిస్తారన్న మాట. వాస్తవానికి ఈ జిల్లా బెట్టింగ్‌ల కేంద్రం. ఎన్నికల వాతావరణం ఉంటే అసలు ఆగరు. ఎంతకైనా తెగిస్తారు. తాము అభిమానించే పార్టీలవైపు బెట్టింగ్‌లు కడతారు. దీనికోసం అవసరమైతే అప్పులు చేస్తారు. ఇప్పుడు అదే జరుగుతోంది. కొందరు లక్షల్లో అప్పులు తెచ్చి నంద్యాల ఫలితంపై పందెం కాస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఈ ఒక్క జిల్లాలోనే వెయ్యి కోట్ల వరకు పందాలు సాగాయి. ఎంతెలా అంటూ కోడి పందాలకు మించి, ఫలితాన్ని ముందుగానే అంచనా వేసేందుకు తమ అనుకూలురును ఆయా ప్రాంతాలకు పంపుతారు. జనం నాడినిబట్టి ఇదంతా సాగుతుంది. నంద్యాల ఉప ఎన్నిక తెలుగుదేశం, వైసీపీలకు అగ్నిపరీక్షగా మారింది. అందుకే ఇప్పటికే కొందరు నంద్యాలలో అడుగు పెట్టొచ్చారు. అక్కడ ఇప్పటి వరకు ఉన్న వాడి వేడినిబట్టి తాజాగా పందాలకు తెరలేపారు. చివరి మూడు రోజులు కీలకం కాబట్టి అప్పటి వరకు వేచిచూద్దామనే ధోరణిలో మరికొందరు ఉన్నారు. ఈ ఒక్క జిల్లాలోనే సరాసరిన 100 కోట్ల వరకు బెట్టింగ్‌లు సాగవచ్చుననే అంచనా కడతున్నారు. ఇంకోవైపు ప్రస్తుతానికి పరస్పరం నోటి మాట ద్వారానే ఈ పందాలు సాగుతున్నాయి. మున్ముందు ఈ బెట్టింగ్‌లు ఊహించినంతగా పెరుగుతాయని విశ్లేషిస్తున్నారు.

ఇసుక ధరలు ఖరారు

అధిక మొత్తం అడిగితే..

పరిష్కార వేదికకు ఫోన్ చేయండి

మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

అమరావతి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక ధరలను ఖరారు చేశామని మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు చెప్పారు. లోడింగ్ .. రవాణా ఛార్జీలను కలుపుకుని ఖరారు చేసిన ఈ ధరలకంటే ఎక్కువ చెల్లించాలని ఎవరైనా డిమాండ్ చేస్తే పరిష్కార వేదిక టోల్ ఫ్రీ నంబరు 1100కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తే రెండేళ్ల జైలు .. రెండు లక్షల రూపాయల దాకా జరిమానా వేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో 294 ఇసుక రీచ్‌లు పనిచేస్తున్నాయని.. మరో 186 రీచ్‌లను ఇతర కారణాలతో మూసివేశామని సుజయ్ వివరించారు. రాష్ట్రంలోని వివిధ రీచ్‌లలో 1,45,40,723 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని.. ఇందులో 68,58,545 క్యూబిక్ మీటర్లను ఉచిత ఇసుక విధానం కింద వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు.

జిల్లా	స్థిర ఇసుక ధరలు	లారీ రూ.	ట్రాక్టర్ రూ.
పశ్చిమగోదావరి	ఏలూరు	5200	2600
	భీమవరం	4400	2200
	జంగారెడ్డిగూడెం	4400	2200
	చింతలపూడి	5200	2500
	తణుకు	3000	1500
	నల్లజర్ల	3000	1500
	తాడేపల్లిగూడెం	3000	1500

నాటు తుపాకీ కలిగి ఉన్న ముగ్గురి అరెస్టు

టి.నర్సాపురం : నాటు తుపాకి కలిగి ఉన్నారని ముగ్గురు వ్యక్తులను ఆరమ్స్ యాక్టు ప్రకారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ కె.నాగేంద్ర ప్రసాద్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. చింతలపూడి మండలం పోతునూరుకు చెందిన టేకు వెంకటేశ్వరరావుకు పందుల పెంపకం జీవనాధారం. ఇటీవల ఒక పంది తప్పిపోవడంతో వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో టి.నర్సాపురం వాగు వద్ద కన్నప్పగూడెంకు చెందిన పాయం కిరణ్, మరో ఇద్దరు పందిని నాటు తుపాకితో కాల్చినట్టు తెలుసుకున్న వెంకటేశ్వరరావు తన బంధువులతో కన్నప్పగూడెం వెళ్ళి కిరణ్‌ను నిలదీశారు. కిరణ్, అతని స్నేహితులు వెంకటేశ్వరరావును, వెంకటేశ్వరరావుతో వచ్చిన వారిని తుపాకితో తోసి బెదిరించారని వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నారని పందులను వేటాడి చంపినట్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

పెళ్లి సీన్‌మార్

(మొదటి పేజీ తరువాయి)

పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె, బంధువులు, పురోహితులతో కలసి కల్యాణ వేదిక వద్దకు వెళితే చాలు. భోజనాల నుంచి లైటింగ్, డెకరేషన్, ఫొటోలు, ఏర్పాట్లు ఇలా అన్ని కాంట్రాక్ట్ పద్ధతిలో ఈవెంట్ ఆర్గనైజర్స్‌కు విడివిడిగా అప్పగించేస్తున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఉంటే చాలు.. పెళ్లిళ్లు ఎంతో కనుల విందుగా జరిగిపోతున్నారు. పెళ్లి సమయంలో హడావుడి, కంగారు పడాల్సిన పనే లేదు. మనకున్న స్థోమతను బట్టి ఆర్గనైజర్స్ పెళ్ళిని జరుపుతారు. వియ్యాల వారి అభిరుచులకు అనుగుణంగా కావాల్సినవి ఏర్పాటు చేస్తారు. రోజుల వ్యవధిలోనే భారీ సెట్టింగ్‌లు దింపేస్తారు. వెల్ కం డ్రింక్ నుంచి రకరకాల వంటకాల వరకు సర్వ్ చేస్తారు. సినిమాటోగ్రఫీని మరిపించేస్థాయిలో వీడియో, ఫొటో, ప్లాష్‌లు జిగేల్‌మనిపిస్తారు. ధాండియా.. మెహందీ పాటలతో పెళ్ళి సందడి చేస్తారు. మూడు ముళ్ళు.. ఏడడుగుల బంధాన్ని ఒక తీపి జ్ఞాపకంగా మలుస్తారు. కాకపోతే కాస్తంత ఖర్చు ఎక్కువ అవుతుంది అంతే. ఇలా ఈవెంట్ మేనేజ్‌మెంట్ల రాకతో వివాహ వేడుకల తీరే మారిపోయింది. నగరాల్లో మాదిరిగా ఇప్పుడు చిన్నచిన్న పట్టణాలు, గ్రామాల్లోనూ ఇదే తరహా వివాహాలు జరుగుతున్నాయి.

ఈవెంట్ ఆర్గనైజర్లే బంధువులు

అమ్మాయి, అబ్బాయి విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇటీవలె పెళ్లి కుదిరింది. రెండు కుటుంబాలు ఖర్చుకు వెనుకాడరు. వివాహం మాత్రం ఓ రేంజ్‌లో ఉండాలి. ఎన్ఆర్ఐ స్నేహితుల దగ్గర నుంచి బంధువుల వరకు హాజరవుతారు. కాఫీలు తాగారా..? టిఫినీలు చేశారా..? అంటూ వివాహానికి వచ్చిన వారిని అడగాల్సిన పనేలేదు. వచ్చిన వారికి సపర్యలు వారే చూసుకుంటున్నారు. స్థాయిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెళ్ళికి ఖర్చు చేసేవారు ఎంతోమంది ఉన్నారు. కల్యాణ మండపాలు బుక్ చేయడం, వంటకాలు, సెట్టింగ్‌లు, ఫొటోలు, వీడియోల వరకు కోరుకున్నట్టు పనులు జరగాలంటే ఆర్గనైజర్‌లను సంప్రదిస్తే చాలు. కనుమరుగవుతున్న సంప్రదాయాలను పందిట్లోకి తెచ్చి సందడి చేస్తున్నారు. వినోదం, కాలక్షేపం, సంప్రదాయం రంగరించి కేక పుట్టించేస్థాయిలో తమ పిల్లల పెళ్లిళ్ల చేసేందుకు తల్లిదండ్రులు వెనుకాడటం లేదు.

పసందైన వంటకాలు

వియ్యాల వారికి వెల్ కం డ్రింక్‌తో పెళ్ళి మర్యాదలు ప్రారంభమవుతాయి. టిఫిన్ సెక్షన్ పూర్తయిన తరువాత వివాహ భోజనాలు. ఇది కూడా కొన్ని కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అప్పగిస్తారు. ఇక పెళ్లి కుమారుడు, కుమార్తెల ప్రాంతాన్ని వారికి ప్రీతికరమైన వంటకాలను తెలుసుకుని రకరకాల విందులు రెడీ చేస్తారు. స్థోమతను బట్టి ఒక్కో విస్తరి రూ.150 నుంచి రూ.300 వరకు కూడా పలుకుతోంది.

కళ్లు జిగేల్

రాత్రి పెళ్లిళ్లలో విద్యుత్ ధగధగలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఎన్ఆర్ఐ, ఒక స్థాయి వ్యక్తుల ఇళ్లల్లో పెళ్ళంటే మోత మోగాల్సిందే. అవుట్ డోర్‌కే వీరు ప్రాధాన్యత ఇస్తున్నారు. కళ్యాణ మండపాల్లో సెట్టింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పెళ్ళి మండపం పూల డెకరేషన్‌తో అదరహో అంటుంది. దీనికే చాలా ఖర్చవుతుంది. విద్యుత్ కాంతుల డెకరేషన్ సంగతి చెప్పనవసరం లేదు.

జ్ఞాపకాల ఖర్చు ఎక్కువే

ఇక ఇంతటి అంగరంగ వైభవంగా జరిగే వివాహ బంధాన్ని భద్రంగా బందించే ఫోటో, వీడియోలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందే. దీనికి ఎంత ఖర్చు అయినా సరే వెనకాడటం లేదు. నిశ్చితార్థం, హారతి, గౌరీపూజ, కన్యాదానం, పాణిగ్రహణం, జీలకర్ర బెల్లం, మంగళ సూత్రధారణ, ఆశీర్వచనాలతో పెళ్లి తంతు ముగుస్తుంది. ఆ తరువాత గృహ ప్రవేశం సత్యనారాయణ స్వామి వ్రతం, రిసెప్షన్ ఇలా ప్రతీ ఘట్టం జీవితంలో మధుర జ్ఞాపకమే. వీటిని ఫొటోలు, వీడియోల రూపంలో భద్రపర్చుకొనేందుకు లక్షలు కుమ్మరిస్తున్నారు. పెళ్లినిబట్టి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌లను రప్పిస్తున్నారు. వీటితోపాటు వివాహ సమయంలో లైవ్ స్క్రీన్‌లు, విదేశాల్లో ఉండి వివాహానికి హాజరుకాని వారి కోసం పేస్‌బుక్, సోషల్ మీడియాలో లైవ్ టెలికాస్ట్ కార్యక్రమాలను నయాట్రెండ్‌గా ఉన్నాయి. ఇలా ఒక వివాహం జరిగిందంటే ఎంతో మంది వివిధ పనులకు సంబంధించి వందలాది మంది జీవనం సాగిస్తున్నారు.

ఈ ఏడాది పెళ్లిళ్లలకే హైలైట్

భీమవరంలో ఇటీవల ఓ రాజకీయ ప్రముఖుడి కుటుంబానికి సంబంధించిన పెళ్ళి ఈ ఏడాది జరిగిన పెళ్లిళ్లకే హైలైట్‌గా చెప్పుకుంటారు. ఈ పెళ్లిలో భోజనాలు, అలంకరణలు, కళ్యాణ మండపాలకే కలిసి కోటి రూపాయలు దాటినట్లు తేలింది. మరో వ్యాపారవేత్తకు సంబంధించిన కుటుంబంలో పెళ్లి కూడా భారీగానే సాగింది. ఈ కుటుంబ పెళ్లికి విదేశాల నుంచి కూడా స్నేహితులు బంధువులు రావడం విశేషం. ఈ పెళ్ళిలో వచ్చిన వారికి బహుమతిగా తిరిగి కనీసం రూ.5 వేలు పైగా గిఫ్ట్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ పెళ్ళి నిర్వహణకే రూ.2 కోట్లుపైగా దాటిందని అంచనా. కేవలం పెళ్ళి నిర్వహణే ఇంత ఖర్చు అయితే మరి ఆ పెళ్ళిలో కట్న కానుకలు, బంగారు ఆభరణాలు, నిర్వహణ వ్యయం ఎన్ని కోట్లు ఉంటుందో చెప్పుకోవచ్చు.

ఒక్కోభోజనానికి రూ.550

ఇటీవల జంగారెడ్డిగూడెంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు వెయ్యి మంది ఆహ్వానితులను పిలవగా కే వలం విందు భోజనాలకే ఐదున్నర లక్షలు అయ్యింది. అంటే ఒక్కరి భోజనానికే రూ.550 చొప్పున విజయవాడకు చెందిన ఒక కేటరింగ్ ఏజెన్సీకి ఆర్డర్ ఇచ్చారు. మండపం డెకరేషన్‌కు రూ.లక్ష, విద్యుత్ కాంతులకు రూ.70 వేలు, ఫొటోలు, వీడియోలకు రూ.1.70 లక్షలు, కల్యాణ మండపానికి రూ.1.60 లక్షలకు పైగా లెక్కలు తేలుతున్నాయి. వివాహానికి ముందు బంధువులకు, స్నేహితులకు ఆహ్వానించే వెడింగ్ కార్డులకూ అధిక ధరలు వెచ్చిస్తున్నారు. ఒక్కొక్క కార్డు రూ.50 నుంచి రూ.100లకుపైగా ధర పలుకుతోంది. ఈ నెల 12వ తేదీ శనివారం జంగారెడ్డిగూడెంలో మరో కల్యాణ మండపంలో జరిగే వివాహ వేడుకల్లో భాగంగా పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలను గుర్రపు బళ్ళపై ఊరేగించేందుకు విజయవాడ నుంచి రూ.3 లక్షలు వెచ్చించి తీసుకువచ్చారు. మండపంలో జరిగే కాలక్షేప కార్యక్రమాలకు యాంకర్‌లు, పాట కచేరీలకు లక్షలు గుమ్మరిస్తున్నారు. ఇవి కాక బట్టలు, బంగారం, ఇతరేత్రర ఖర్చులు చూస్తే నోరు వెళ్లబెట్టాల్సిందే.

జీఎస్టీ.. దోచేయ్

జీఎస్టీ విధిస్తే దీనినే సాకుగా తీసుకుని కొనుగోలు ధరపై ఇంత మొత్తాన్ని విధించి చెబుతున్నారు. ఫలితంగా ఇక్కడ జరిగే తంతు వినియోగదారుడికే నష్టదాయకంగా ఉంది. విలాస వస్తువులు, ఏసీ హోటళ్ళలో ఆహార పదార్థాలు, ఉప్పు, పప్పుపై కూడా జీఎస్టీ విధానంలో కొంత మేర పన్ను అదనంగా చేరింది. అయితే ఈ విషయాన్ని మరుగున పెట్టి ఒకే ధర కొనసాగిస్తున్నారు. అంటే విలాసమైనా, కాకపోయినా సరే ధర మాత్రం ఒక్కటే. దీనిలో అపార అవగాహన కలిగిన వారెవరైనా నిలదీసి ప్రశ్నిస్తేనే అసలు ధరకు దిగొస్తున్నారు. లేదంటే ఎలా పడితే అలా అవతల వ్యక్తి నుంచి అదనంగా రాబట్టాల్సిందే. అసలు జీఎస్టీ తర్వాత ఏ ఏ ధరలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయనే దానిపై ప్రభుత్వం విస్తృతంగానే ప్రచారం చేసింది. కాని మార్కెట్‌లో దీని ప్రభావం ఏమి లేదు. సరికదా వ్యాపారులు చెప్పిందే చెల్లే విధంగా మారింది. బంగారం కొనుగోలు విషయంలో పన్ను పెంచారు. సరాసరిన ఉండాల్సిన పన్నుకంటే జీఎస్టీ వల్ల అదనపు పన్ను పడింది. దీనికితోడు రెండు లక్షల విలువకు లోబడి బంగారం కొనుగోలు చేయాల్సి వస్తే ఒక క్రమ పద్ధతిలో పన్ను వసూలు చేస్తున్నారు. అందుకనే పెళ్ళిళ్ళ సీజన్ కాబట్టి మధ్యే మార్గంగా నాలుగు లక్షల విలువైన బంగారం ఐదుగురు వ్యక్తులు పేరిట కొనుగోలు చేస్తున్నారు. అంటే దీని ప్రకారం పన్నును తగ్గించుకోవచ్చు. కొన్నిచోట్ల వ్యాపారులు ఇస్తున్న సలహా కూడా ఇదే. ఈ రకమైన వ్యాపారం ఈ సీజన్‌లోనే కోట్లలోనే సాగింది. జీఎస్టీ పన్ను విధానం ఈ రూపంలో అవహేళన అయ్యింది. కాని ప్రజలకు మేలు చేకూరిందనే భావన మరికొందరిలోనూ ఉంది. అలాగే దుస్తులకు సంబంధించి వాతలు ఇలాగే పడుతున్నాయి. దుస్తుల ధరలను విపరీతంగాపెంచారు. జీఎస్టీకంటే ఇది అదనం. కాని పన్ను విధించారు కాబట్టి మార్కెట్‌లో ఇంతకు ముందు మాదిరిగా కాకుండా తక్కువ ధరలకే దుస్తులు అమ్మకం కుదరటం లేదని నమ్మపలుకుతున్నారు. కాని వాస్తవానికి దీని వెనుక వేరే కోణం ఉంది. ఇంతకు ముందు ఉన్న స్టిక్కరింగ్‌ను తొలగించి కొత్త స్టిక్కర్లను అంటిస్తున్నారు. తద్వారా వ్యాపారులే అదనంగా పన్ను చెల్లించాల్సి వస్తుంది కదా అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నా.. దీనిపై పర్యవేక్షణ కొరవడడంతో, అది కూడా జీఎస్టీ ప్రాథమిక దశలోనే ఉండడంతో కొన్ని చోట్ల వ్యాపారులు రెచ్చిపోతున్నారు. బ్రాండెడ్ దుస్తుల కొనుగోలులో కొందరు 18 శాతం జీఎస్టీ అదనంగా విధించారు. దీనిని సాకుగా చూపి తాము చేసే వ్యాపారాన్ని ఇన్ అవుట్‌గా విభజించి ఈ పన్ను భారానికి అదనంగా మరికొంత పెంచి కొనుగోలుదారుల జేబులు నొక్కేస్తున్నారు. ఇక నిత్యావసర వస్తువుల విషయంలోనూ ఇదే పని.

ఒక వస్తువు ధర పెరగకపోయినా పెరిగినట్టు చూపించి దోపిడీ చేస్తున్నారు. మారుమూల పల్లెల్లోనూ, మండల కేంద్రాల్లోనూ జీఎస్టీ బూచి చూపించి ధరలు పెంచుతున్నారు. అంటే ఇక్కడ జరుగుతుంది మోసమే అన్నమాట. ఒక వస్తువు ధర ఎంఆర్‌పీలో స్పష్టంగా ఉండగా.. కాదు కాదు జీఎస్టీ దీనికి అదనం అంటూ కొనుగోలుదారుల భరతం పడుతున్నారు. అయితే ఇంకోవైపు రిటైల్ వ్యాపారంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొంది. హోల్‌సేల్ మార్కెట్‌లో అయితే ఇది కుదరదు. ఎందుకంటే రప్పించిన సరుకుకు అప్పటికప్పుడే పన్ను పడుతుంది. దీనిని దాచి అదనంగా అమ్మటం కుదరనే కుదరదు. రెండు వైపులా ఉన్నది వ్యాపారులే కాబట్టి. అదే రిటైల్ మార్కెట్‌లో అమ్మకాలు కొనుగోలు భిన్నంగా ఉంటాయి. భారం ఏదైనా కొనుగోలుదారుడి మీదే. అందుకే ఈ విషయంలో జీఎస్టీ మేరకే పన్నులు పెరిగాయని నిలువు దోపిడి చేస్తున్నారు.

రెండు మోటార్ సైకిళ్ళు ఢీ

ఒకరు మృతి... ఇద్దరికి తీవ్ర గాయాలు

కొయ్యలగూడెం : రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కొయ్యలగూడెం మండలం కన్నాపురంలో పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో వంకబోతప్పగూడెంకు చెందిన వంకా వెంకటేశ్వరరావు (20) మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మృతుడు బావ గెడ్ల శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. మరో బైక్‌పై ఉన్న పోడియం శ్రీనుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఇతనిది బుట్టాయగూడెం మండలం నకివారిగుంట. రెండు మోటార్ సైకిళ్ళు ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశ్వరరావును కొయ్యలగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతి చెందాడు. గాయాలైన ఇద్దరినీ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏఎస్‌ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు వెంకటేశ్వరరావు



మహా మట్టి గణపతులు

పాలకొల్లులో భారీ విగ్రహాల ఏర్పాట్లలో నిర్వాహకులు

పాలకొల్లు అర్బన్ : వినాయక చవితికి వినాయక విగ్రహాల ఏర్పాట్లలో నిర్వాహకులు బిజీగా ఉంటున్నారు.పలు ప్రాంతాల్లో చవితి పండుగ జరిపేందుకు నిర్వాహకులు ప్రయత్నాలు ప్రారంభించారు. పాలకొల్లు రెల్లిపేటలో రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో 52 అడుగుల భారీ మట్టి విగ్రహాన్ని శిల్పి యింటి ప్రసాద్ పర్యవేక్షణలో తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలోనే పెద్దదని నిర్వాహకులు తెలిపారు. 4వ వార్డులోని త్యాగరాజభవనం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే 12వ వార్షికోత్సవాలకు 27 అడుగుల మట్టి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు. ఈ విగ్రహాన్నికూడా శిల్పి ప్రసాద్ తయారు చేస్తున్నారు. బ్రాడీపేటలోనూ, బంగారు వారి చెరువు గట్టు వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద, రైల్వేగేటు సెంటర్, హౌసింగ్ బోర్డులోని శ్రీలక్ష్మీగణపతి ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలను జరపడానికి ఉత్సవ కమిటీలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

కారుమబ్బులు కమ్మినవేళ...

ఒక చల్లని సాయంత్రం వేళ..
అప్పటివరకు నిప్పులు కురిపించిన
వాతావరణం...
ఒక్కసారిగా కారుమబ్బులు
కమ్ముకుని చీకటికంటే ముందే
వెలుగును తరిమేస్తే..
ఆకాశం కింద నిలబడి చినుకు కోసం
ఎదురు చూసేవారికి
ఆ క్షణం ఎంతో మనోహరం...
తాడేపల్లిగూడెం బ్రిడ్జిపై శుక్రవారం
సాయంత్రం కనిపించిన
ఆ మనోహర దృశ్యమే ఇది...



అమ్మవారి ఆలయాల్లో శ్రావణశోభ

శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వివిధ ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించడంతో కళకళలాడాయి.



ఆకివీడు పెద్దింట్లమ్మ ఆలయంలో సామూహిక కుంకుమపూజలు



ప్రత్యేక అలంకరణలో ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ



నిడదవోలు కోట సత్తెమ్మ



కాశీ అన్నపూర్ణగా ఏలూరులో అమ్మవారు



ఆకివీడు పెద్దింట్లమ్మ

మత్స్యశాఖ అభివృద్ధికి రూ.210 కోట్లు

50 శాతం సబ్సిడీపై రైతులకు ఏరియేటర్లు వలలు, సోలార్ ప్యానల్స్

మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్



బాదంపూడి మత్స్యకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న రామశంకర్ నాయక్

ఉంగుటూరు : రాష్ట్రంలో మత్యశాఖ అభివృద్ధికి రూ.210 కోట్లు కేటాయించారని మత్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన బాదంపూడి మత్యకేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ మూడు విధాలుగా చేపల ఉత్పత్తి మత్యకారుల సంఘాలు, పనిముట్లను సంబంధిత సొసైటీలు మత్సకారులకు అందిస్తామన్నారు. రాష్ట్రంలో చేప దాణా తయారీ, ఏరియేటర్ల తయారీకి సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ప్యానల్ ద్వారా ఆయా చెరువుల్లో మేత చేసే విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఆక్వాకల్చర్ ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఏరి యేటర్లు వలలు, సోలార్ ఛానల్స్‌ను 50 శాతం సబ్సిడీపై అందజేస్తామన్నారు. మత్యశాఖ అభివృద్ధి కోసం దాణా కేంద్రాలు నిర్మిస్తామని, నిధులు దామాషా పద్ధతిలో మత్యకార జనాభాను బట్టి మంజూరు చేస్తామన్నారు. చేపలను పెంచే మత్స్యకార సొసైటీలను ప్రభుత్వానికి అనుసంధానం చేస్తామని తెలిపారు. అలాగే చేపల పెంపకంపై మెళకువలు నేర్పుతామన్నారు. బాదంపూడి మత్స్యకేంద్ర అభివృద్ధికి రూ.1.16 కోట్లు మంజూరు చేస్తామని ఈ నిధుల ద్వారా పనులు త్వరితగతిన పూర్తికావడం లేదని, దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యశాఖలో ఇంజనీరింగ్ విభాగం లేకపోవడం వల్ల ఆయా మత్స్యకేంద్రాల అభివృద్ధిపనులు వేగవంతం కావడం లేదని, అలాగే సిబ్బంది కూడా లేరన్నారు.

నెలాఖరున విజయవాడ,గుంటూరుల్లో అమిత్‌షా పర్యటన

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటనతో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి అవకాశం

రాష్ట్రాభివృద్ధికి నరేంద్రమోదీ ఎంతో కృషి చేస్తున్నారు

బీజేపీ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త పురిఘళ్ళ రఘురామ్

భీమవరం : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29,30 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్నారని, రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఆయన పర్యటన ఎంతో ఉపకరించే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ సమన్వయకర్త పురిఘళ్ళ రఘురామ్ చెప్పారు. ఇప్పటికే ఆయన తెలంగాణలో పర్యటన వల్ల అక్కడ ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ ఎదిగిందని, ఇప్పుడు తెలుగుదేశం పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ పార్టీపరంగా బీజేపీ మరింత పటిష్టం కావడానికి నరేంద్రమోదీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉపకరిస్తున్నాయని చెప్పారు. భీమవరం వచ్చిన రఘురామ్ శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడారు. విజయవాడ వచ్చే అమిత్‌షాకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 28 వేల మంది బూత్ కమిటీల నాయకులతో ఆయన సమీక్ష నిర్వహిస్తారన్నారు. సోషల్ మీడియాతో ముచ్చటిస్తారన్నారు. ముఖ్యులతో సమావేశమవుతారన్నారు. ఈ కార్యక్రమాలతో పాటు పలు గ్రామాల్లో కూడా పర్యటించి కేంద్ర సంక్షేమ పథకాల గురించి ప్రజలతో మాట్లాడతారని చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ మిత్రపక్షంగా ఉంటూ 24గంటలు విద్యుత్ సరఫరా విజయవంతంగా అమలు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోజుకు 18 గంటలు కోత ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి 100 శాతం తగ్గిందన్నారు. దేశంలో 10.90 లక్షల గృహాలు మంజూరైతే 3 లక్షల గృహాలు ఒక్క ఏపీకే మంజూరు చేశారన్నారు. ఏపీ ఫైబర్ నెట్‌వర్క్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగుతుందని, ఇది జాతీయ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నందున సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరవుతున్నాయన్నారు. ఏపీలో రూ.43వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కోనసీమ రైల్వేప్రాజెక్టు పనులు కూడా టెండర్ల దశకు చేరిందన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పురిఘళ్ళ రఘురామ్

వెంకయ్యనాయుడు తెలుగుబిడ్డ కావడం గర్వకారణం

ఉపరాష్ట్రపతిగా బాధ్యత స్వీకరిస్తున్న వెంకయ్యనాయుడు తెలుగుబిడ్డగా గర్వకారణమని రఘురామ్ చెప్పారు. ఆయన ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ఏపీ తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వల్ల రాష్ట్రం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే కాలంలో మరింత ప్రగతిపథంలో పయనిస్తుందనడంలో సందేహం లేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అల్లూరి సాయిదుర్గ రాజు, గోకవరపు శ్రీను, బూసి సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.



వ్యాధిగ్రస్థులకు చెప్పుల పంపిణీ

ఆలమూరు (పెనుమంట్ర) : ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి వల్ల అంగవైకల్యం కలిగిన వ్యాధిగ్రస్తులకు పీహెచ్‌సీ వద్ద శుక్రవారం వైద్యులు నాయుడు, సురేష్ ఎంసీఆర్ చెప్పులను పంపిణీ చేశారు. ఎంసీఆర్ చెప్పులను వాడడం వల్ల ప్రయోజనాలను వ్యాధిగ్రస్తులకు వైద్యులు వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ రాజా అక్కులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సేవ



గ్రామంలో రూ.22 లక్షలతో

సీసీ రోడ్ల నిర్మించాం

కె.మహాలక్ష్మి, సర్పంచ్, మార్టేరు

మార్టేరులో సీసీ రోడ్లు నిర్మించాం. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.22 లక్షల వ్యయంతో వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుంచి పంచాయతీ కార్యాలయం ఎదురు రోడ్డు వరకూ, శెట్టిబలిజ పేట స్కూలు వద్ద సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాము. గ్రామంలో పేదలకు ఇంటి స్థలాల సమస్య ఎక్కువగా ఉంది. స్థలాలు లేకపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రైవేటు భూములు కొనుగోలు చేయాలని మంత్రి పితాని సత్యనారాయణను కోరాము. మార్టేరుకు గ్రంథాలయం లేనందున మంజూరు చెయ్యాలని కోరుతున్నాము.

● పెనుమంట్ర

పంటను కాపాడుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సత్యనారాయణ

18, 19 తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం : ఏడీఏ సత్యనారాయణ

ఆచంట : సామూహికంగా ఎలుకలను నిర్మూలించి పంటను కాపాడుకోవాలని పాలకొల్లు ఏడీఏ ఎల్‌బివి సత్యనారాయణ రైతులకు సూచించారు. ఎలుకల నిర్మూలనలో భాగంగా ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం ఆయన అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు జడ్పీటీసీ బండి రామారావు అధ్యక్షతన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఈనెల 18న రైతులందరూ పొలాల్లోని ఎలుక కన్నాలను మట్టితో పూడ్చుకోవాలని, మరుసటి రోజు తెరుచుకున్న ఎలుక కన్నాల్లో విషపు ఎరను పెట్టాలన్నారు. జడ్పీటీసీ బండి రామారావు మాట్లాడుతూ రెవెన్యూ, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీల్లో మండలంలోని అన్ని పంచాయతీల్లో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం చేయడానికి పంచాయతీ సెక్రటరీలు కృషి చేయాలన్నారు. అలాగే రైతు సంఘ నాయకులు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్‌వి కృష్ణారావు, సిద్ధాంతం డీసీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు కేతా మీరయ్య, దొంగ నాగార్జున, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతు సంఘం నాయకులు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.





ఓడూరులో ఉపాధ్యాయుడు అప్పలరాజును సన్మానిస్తున్న సర్పంచ్ రవి వర్మ.. జిన్నూరుపాలెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

విధి నిర్వహణలో అంకితభావంతోనే గుర్తింపు

ఓడూరు (పెనుమంట్ర) : విద్యా బోధనలోను పాఠశాల అభివృద్ధి పట్ల అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని సర్పంచ్ రవి వర్మ అన్నారు. ఓడూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లుగా ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించి బదిలీపై వెళ్ళిన పెన్మెత్స అప్పలరాజును శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అప్పలరాజు తన వంతు కృషి చేశారని ప్రశంసించారు. మండల విద్యాశాఖాధికారి శారద జ్యోత్స్న, ప్రధానోపాధ్యాయుడు అవధాని, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అవధాని మాష్టారు సేవలు అభినందనీయం

పోడూరు : విద్యాభివృద్ధికి జిన్నూరుపాలెం ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్‌వి.అవధాని మాష్టారు అందించిన సేవలు అభినందనీయమని పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి అన్నారు. మండలంలోని జిన్నూరుపాలెం యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి బదిలీ అయిన అవధాని మాష్టారును, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, తిరుమలరావును శుక్రవారం జిన్నూరుపాలెం గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి మిస్సమ్మ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందడం విశేషమన్నారు. సభలో జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ప్రజలు గుర్తిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ పాలవలస తులసీరావు, గోగులమండ విజయాదేవి, ఏఎంసీ డైరెక్టర్ కుక్కల సత్యనారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్యామలరామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ త్యాగాలు చేసిన వీరులకు

అంబేద్కర్ యువసేన నివాళులు

ఆచంట : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదారాబాద్‌లో ఉద్యమించిన మాల మహానాడు నాయకులపై ఆగస్టు 11, 1997న ఆనాటి చంద్రబాబు సర్కారు అమానుషంగా దాడి చేసి మాలల మృతికి కారణమైందని అంబేద్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. ఈ సంఘటనను పురస్కరించుకుని శుక్రవారం కొడమంచిలిలో మృతవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ రాజీయ లబ్ది కోసం ఆనాడు చంద్రబాబు నాయుడు మాలల మృతికి కారణమయ్యారన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రాణాలర్పించిన పాణంగి శేషయ్య, గోపతాటి నారాయణల ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు. కార్యక్రమంలో కుసుమ శ్రీరామమూర్తి, చిల్లా సురేష్, మానుకొండ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



మాలల మృతవీరులకు నివాళ్ళర్పిస్తున్న దృశ్యం



ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

రేపు ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ

ఆచంట : ఆచంట రామేశ్వరస్వామి ఆలయంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామానికి చెందిన దాత నెక్కంటి సుబ్బారావు ఆధ్వర్యంలో నూతన ఆలయం నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఉదయం 9 గంటలకు 10 నిమిషాలకు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ గొడవర్తి భగవాన్, ఈవో డివి.కృష్ణంరాజు తెలిపారు. ఇందులో భాగంగా కొత్త ఆంజనేయస్వామి విగ్రహాన్ని శుక్రవారం ఊరేగించారు. శనివారం ఆలయం వద్ద హోమాలు, ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

అర్హులందరికీ ఇళ్ల నిర్మాణమే ధ్యేయం

పోడూరు : గ్రామంలో పేద, బలహీన వర్గాల ప్రజలకు పక్కా గృహాలు మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జగన్నాథపురం సర్పంచ్ కొండేటి చల్లారావు అన్నారు. మండలంలోని జగన్నాథపురంలో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికపై శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామ సభలో ఇళ్ల స్థలాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. 2016వ సంవత్సరంలో చేపట్టిన సర్వేలో గుర్తించిన ఇళ్లు లేని వారి జాబితా నుంచి లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను చేపట్టారు.

వేడంగిలో.. సర్పంచ్ మేకా నాగబాబు అధ్యక్షతన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఎంపిక గ్రామసభ జరిగింది. సభలో గ్రామంలో ఇళ్ల స్థలాలు కోసం, ఇళ్ల రుణాలు మంజూరు కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. సభల్లో హౌసింగ్ ఏఈ కెకెడిటి.ప్రసాద్, టీమ్ ఆఫీసర్, మండల వ్యవసాయ శాఖాధికారి టి.సత్యానందం, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు జి.లక్ష్మణ్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగన్ తీరు మార్చుకోవాలి

● ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు

ఆచంట : నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసి నోటీసులు అందుకున్న ప్రతిపక్ష నేత వైఎస్.జగన్ మరలా ముఖ్యమంత్రిని ఉరి తీయాలని అనడం తగదని ఆచంట ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు హితవు పలికారు. ఒక రాజకీయ పార్టీ అధినేతగా రాష్ట్ర ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్టు మాట్లాడడం తగదన్నారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను మానుకుని మనిషిగా మారాలని సూచించారు. నంద్యాలలో వైసీపీ ఓడిపోతుందనే భయంతోనే జగన్ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నాడని అన్నారు. జగన్ నంద్యాలలో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఓటర్లు మాత్రం టీడీపీకి పట్టం గట్టడానికి సిద్ధంగా ఉన్నారని సురేష్‌బాబు అన్నారు. ఇప్పటికైనా జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని సురేష్‌బాబు హితవు పలికారు.

శేషమ్మ చెరువులో ఆక్వా చెరువును

ధ్వంసం చేసిన మత్స్యశాఖ అధికారులు

శేషమ్మచెరువు(ఆచంట) : మీకోసంలో శేషమ్మచెరువు గ్రామానికి చెందిన మన్నె సుభద్ర ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలోని ఆక్వా రైతులు బొప్పన సత్యనారాయణ, మన్నె వేణులకు చెందిన చెరువులను శుక్రవారం ధ్వంసం చేసినట్టు మత్స్యశాఖ అధికారి ఎల్ఎల్ఎన్ రాజు, ఎంపీపీ జివి.సత్యనారాయణ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగు చేయడంతో తక్షణమే వరి పొలానికి మధ్య ఊట బోదె నిర్మించాలని నోటీసులు ఇచ్చారు. అయితే సంబంధిత ఆక్వా రైతులు ఊటబోదె నిర్మించక పోవడంతో మత్స్యశాఖ అధికారుల పర్యవేక్షణలో యంత్రంతో చెరువును ధ్వంసం చేసినట్టు మత్స్య శాఖాధికారులు తెలిపారు.

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :
కళ్యాణ చక్రవర్తి — గౌతమ్‌నందా
వల్లూరు :
విజయకృష్ణ — గౌతమ్‌నందా
పెనుగొండ :
వినర్వా — డీజే





పట్టణంలో నిరాశ్రయులపై సర్వే..

కోర్టు ఆదేశాల మేరకు వసతి కల్పించేందుకు ఏర్పాట్లు - ఇప్పటి వరకు 58 మంది గుర్తింపు



సర్వే నిర్వహిస్తున్న అధికారి

భీమవరం టౌన్ : పట్టణంలో నిరాశ్రయులు ఎంత మంది ఉన్నారో సర్వే జరుగుతోంది. గతంలో సర్వే చేసి 52 మందిని గుర్తించారు. వారికి పార్కు వద్ద ఉన్న అడవిబాపిరాజు మునిసిపల్ స్కూల్లోని ఒక భవనంలో వసతి ఏర్పాటు చేశారు. మరోసారి మెప్మా ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా సర్వే నిర్వహిస్తున్నారు.. ఇప్పటి వరకు 58మందిని గుర్తించారు. ఈ సారి సర్వేలో మహిళలను కూడా గుర్తిస్తున్నారు. గత సర్వేలో పురుషులను మాత్రమే గుర్తించి వసతి కల్పించారు. ఈసారి సర్వేలో నిరాశ్రయులైన మహిళలను గుర్తించి వారికి వసతి కల్పించాలనే ఆలోచన చేస్తున్నారు. ఎంత మంది మహిళలు ఉంటారనే దానిపై సర్వే పూర్తయితే తప్ప ఒక అంచనాకు రాలేమని మెప్మా సిటీ మిషన్ ఇన్ మేనేజర్ ఫణికుమార్ తెలిపారు. మహిళలకు వేరే వసతి కల్పించేందుకు ఇప్పటికే మునిసిపల్ కమిషనర్ నాగ నరసింహారావుతో చర్చించారు. ప్రస్తుతం పురుషులకు సంబంధించిన వసతిలో కొంత మంది మాత్రమే ఆశ్రయం పొందుతున్నారు. ఈసారి మాత్రం పట్టణంలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

నిరాశ్రయులకు కల్పించే సౌకర్యాలు..

నిరాశ్రయులను గుర్తించి వారికి ఆధార్, ఓటరు కార్డు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వసతి కేంద్రంలో మరుగుదొడ్లు, పడుకునేందకు మంచాలు ఏర్పాటు చేస్తారు. గుర్తించిన వారిని కేంద్రానికి తరలిస్తారు. ఈ మేరకు పట్టణ పోలీసుల సహకారం తీసుకోనున్నారు. శుభకార్యాలు జరిగే వారి నివాసాల నుంచి మిగిలిన ఆహార పదార్థాలు ఈ కేంద్రాలకు తరలించి వారికి భోజనం కల్పించేందుకు వారితో మాట్లాడి అందించే చర్యలు చేపట్టబోతున్నారు.అంతే కాకుండా పెద్ద పెద్ద హోటళ్లలో ఆహార పదార్థాలు ఇచ్చేలా యజమానులతో మాట్లాడే ఆలోచనలో ఉన్నారు. ఈ కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నదే మెప్మా, మునిసిపల్ అధికారుల ఆలోచన..



ప్రత్యేక అలంకరణలో గ్రామ దేవత

గునుపూడిలో గ్రామ దేవతలకు

ప్రత్యేక పూజలు

భీమవరం టౌన్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని గునుపూడి గ్రామదేవత అయిన ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో 1008మంది ముత్తాయిదువులతో సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. ఆలయం ఎదురుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిర్లలో మహిళలు పూజలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, అమ్మవారి ఆవాహన చేయించారు. తదుపరి అమ్మవారి సహస్రనామాలతో ముత్తయిదువుల చేత కుంకుమార్చన చేయించారు. నీరాజన మంత్రపుష్పాలతో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. పూజలో పాల్గొన్న మహిళలకు పూజా సామగ్రిని, ప్రసాదాన్ని అందచేశారు. మాజీ కౌన్సిలర్ నందమూరి తాతాజీ కుటుంబసభ్యులచే ముత్తయిదువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా కమిటీ సభ్యులతో పాటు దేవస్థానం ఛైర్మన్ బాదరాల పుల్లేశ్వరరావు, ఈవో తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుమార్తె కనిపించడం లేదని

పోలీసులకు ఫిర్యాదు

భీమవరం క్రైం : తన కుమార్తె శుక్రవారం ఉదయం నుంచి కనిపించడం లేదంటూ కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం గొరగుడి గ్రామానికి చెందిన కోడే వెంకటశ్రీనివాసరావు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాగహేమలత పట్టణంలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం బీఎస్సీ చదువుతోంది.పట్టణంలో ఒక రూమ్‌లో ఉంటూ కళాశాలకు వెళ్తూ ఉంటుంది. శుక్రవారం ఉదయం తనకు బతకడం ఇష్టం లేదని, ఊరు వదిలి వెళ్లిపోతున్నానని ఒక లెటర్ రాసి రూమ్‌లో ఉంచి కనిపించకుండా వెళ్లిపోయింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఏఎస్ఐ పి.టి.వి.రమణ తెలిపారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	దర్శకుడు
పద్మాలయ కాంప్లెక్స్ :	గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు
నటరాజ్	దువ్వాడ జగన్నాథమ్
కిషోర్ హబ్	ఫిదా, జబ్ హర్రీ మెట్ సెజల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	నిన్నుకోరి , నక్షత్రం
గీతా మల్టీప్లెక్స్ :	గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హర్రీ మెట్ సెజల్

పేదల ఇళ్ల నిర్మాణాల్లో దోపిడీ

రుణాల కేటాయింపుల్లో స్పష్టత లేదు - ప్రభుత్వం తీరుపై మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్ : పేదల ఇళ్ల నిర్మాణాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, ఇందుల్లో రూ.500 కోట్లు భారీస్కాం జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిర్మించే గృహనిర్మాణ పథకంలో భారీ దోపిడి జరుగుతోందని అన్నారు. 300 అడుగుల ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల 62వేల బ్యాంకు రుణమని చెప్పిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తాజాగా రూ.2.85 లక్షలని ప్రకటిస్తున్నారని, ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని అన్నారు. ఒకేసారి రుణాన్ని రూ.77 వేలు తగ్గించడం దగా కాదా అని గ్రంధి శ్రీనివాస్ ప్రశ్నించారు.430 అడుగుల ప్లాట్‌కు గతంలో రూ.5 లక్షల రుణమని చెప్పి, ఇప్పుడు రూ.3.54లక్షలని చెబుతున్నారని, ఇంత వ్యత్యాసం ఇప్పుడు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అడుగుకు రూ.వెయ్యి కన్నా ఎక్కువ అవ్వదని, ఈ లెక్కన చూస్తే సుమారు రూ.1400అడుగుకు అదనంగా లెక్కలు చూపిస్తున్నారన్నారు.ఈ లెక్కన చూస్తే మొత్తం ఇళ్ల నిర్మాణాల్లో రూ.476 కోట్లు దోపిడీ జరుగుతోందన్నారు. అపార్ట్‌మెంట్ నిర్మాణాలు ఎక్కడా విజయవంతం కాలేదని, 82 ఎకరాల్లో జరిగే అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్తుకు ఏ విధంగా తాగు నీటిని తీసుకెళ్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అధికారపార్టీ నాయకులు చేస్తున్న ఈ దోపిడీని ప్రజలు ప్రశ్నించే రోజులు వస్తున్నాయని, వారే తగిన బుద్ధి చెబుతారన్నారు. 2019 ఎన్నికల్లో మేమే అధికారం చెపడతామని అప్పుడు ఇదే 82ఎకరాల స్థలంలో పేదలకు సెంటు స్థలం ఇచ్చి, ఇల్లు కట్టిస్తామని గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ కోడే యుగంధర్, మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు తాతరాజు, విప్ భూసారపు సాయి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పేరిచర్ల సత్యనారాయణరాజు, రేవూరి గోగురాజు, సుంకర బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

మావుళ్లమ్మ ఆలయంలో పూజలు

భీమవరం టౌన్ : శ్రావణ శుక్రవారం సందర్భంగా మావుళ్లమ్మ ఆలయం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు కొడమంచిలి సుబ్రహ్మణ్యం, అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పర్యవేక్షణలో పూజలు చేయించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ, అమ్మవారి ఆవాహన కార్యక్రమాలు చేయించారు. తదుపరి అమ్మవారి సహస్రనామాలతో కుంకుమ పూజలు చేయించారు. దేవస్థానం తరపున ప్రసాదం, జాకెట్ ముక్కలను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె.సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకర గాంధీ, శిరిగినీడి చంద్రశేఖర్, కట్లా వెంకటేశ్వరరావు, లడ్డాల సత్యనారాయణ, లంకి శ్రీనివాస్, గొట్టుముక్కల రామసీత, కారెం ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలల్లో వేడుకగా కృష్ణాష్టమి వేడుకలు

భీమవరం ఎడ్యుకేషన్ : పట్టణంలోని పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు కృష్ణ, గోపికల వేషధారణలతో ఉట్టికొట్టే ఏర్పాట్లను చేశారు. శ్రీకృష్ణుని పాటలు, కృష్ణాష్టమి ఆటల పోటీలు వంటివాటితో విద్యార్థులకు కృష్ణాష్టమి ప్రాధాన్యతను తెలిపేలా వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనితో పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు మూడు రోజుల ముందుగానే వచ్చినట్లయ్యింది. నారాయణ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో ప్రిన్సిపాల్ రామకృష్ణ, డీన్ రామ్మోహన్, శ్యామలాదేవి, మురళీకిషోర్, కృష్ణకిషోర్ పాల్గొన్నారు. హౌసింగ్‌బోర్డులోని లిటిల్ కిడ్స్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో విష్ణు ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ప్రిన్సిపాల్ ఉష పాల్గొన్నారు. డీఎన్ఆర్ కళాశాల రోడ్డులో ఉన్న కిడ్జ్ స్కూల్లోని కృష్ణాష్టమి వేడుకల్లో స్కూల్ డైరెక్టర్ లతాదేవి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు జ్యోతి, షర్మిల, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకట్టుకునే వేషధారణలో చిన్నారులు

ప్రత్యేక అలంకరణలో విద్యా గణపతి

భీమవరం టౌన్ : సంకట హరచతుర్థిని పురస్కరించుకుని గునుపూడిలోని విద్యా గణపతి ఆలయంలో స్వామివారికి గణపతి హోమం నిర్వహించారు. గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ పర్యవేక్షణలో పండితులు హోమాలు నిర్వహించారు. బ్రహ్మాజోశ్యుల బాబిష్‌చే స్వామివారికి అభిషేకాలు, గరిక పూజ నిర్వహించారు. సాయంత్రం ఎం.రవిశంకర్ కుటుంబ సభ్యులచే స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకారం చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు బ్రహ్మాజోశ్యుల సత్యప్రసాద్, వేలూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



యువకుడు మోసగించాడంటూ

పోలీసులకు బాలిక ఫిర్యాదు

భీమవరం క్రైం : తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించిన యువకుడు మాయమాటలతో వేరే ఊరు తీసుకువెళ్లి మోసగించాడంటూ యనమదుర్రు కాల్వగట్టుకు చెందిన బాలిక(17) వన్‌టౌన్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు పూర్తి వివరాలు తెలిపారు. యనమదుర్రు కాల్వగట్టుకు చెందిన బాలికకు కొన్ని నెలల క్రితం ఒక యువకుడితో వివాహమైంది. అయితే అనంతరం ఆమె కూలికి వెళ్తూ జీవనం సాగిస్తోంది. ఆ పనిలో పరిచయం అయిన ఇనుకొండ యేసును నమ్మింది. వీరిద్దరూ మేస్త్రి మలిపి పెద్దిరాజు సాయంతో వేరే ఊరు వెళ్లిపోయారు. అయితే అప్పటి నుంచి వారు కనిపించలేదు. దీనిపై తండ్రి ఇర్ల ఏడు కొండలు 8నెలల క్రితం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. శుక్రవారం దుర్గా భవానీ, యేసులు భీమవరం పట్టణానికి వచ్చారు. ప్రస్తుతం బాలిక ఎనిమిది నెలల గర్భిణీ, పట్టణానికి వచ్చిన దుర్గాభవానీ ఆమె బంధువుల సహాయంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని యేసు తనను నమ్మించి మోసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ వెంకటేశ్వర రావు తెలిపారు. అయితే ఈ కేసులో నిందితుడిగా పేర్కొంటున్న యేసు ప్రస్తుతం వన్‌టౌన్ పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

భీమవరం ఎడ్యుకేషన్ : ఈనెల 12వ తేదీ శనివారం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ఆర్‌కెఆర్ ఐఎస్‌టీయు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధివర్మ చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఉదయం

ఎస్ఆర్‌కెఆర్‌లో నేడు యువజన దినోత్సవం

8గంటలకే 2కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ శాంతి యువత పాత్ర అనే నినాదంతో యువతకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్స్, ప్రొఫెసర్ డివిఆర్ మోహన్, ఐఎస్‌టీయు విద్యార్థి విభాగం ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ పి.సుబ్బారావు, ప్రభుత్వ యువజన సర్వీసుల విభాగం మేనేజర్ ప్రభాకర్‌లు తెలిపారు.

జాతినేతలకు ఇదేనా గౌరవం..!

జాతీయ నేతల విగ్రహాలకు నిరాదరణ
నిలువ నీడ లేక భారతమాత..
శిథిలావస్థలో భగత్‌సింగ్..
చెత్త మధ్య అబుల్ కలాం.. బోస్ విగ్రహాలు

(భీమవరం అర్బన్) : భారతమాతకు నిలువనీడ లేదు.. విప్లవ యోధుడు భగత్‌సింగ్‌కు నిరాదరణ.. పిచ్చిమొక్కలు, గడ్డి మధ్య మౌలానా అబుల్ కలాం ఆజాద్, నేతాజీ బోస్‌లు. వీరంతా భారత మాత ముద్దుబిడ్డలు. వీరికే నిలువనీడ లేకపోతే...వన్‌టౌన్ లోని డాక్టర్ బీవీరాజు పార్కు గోడ వెంబడి మసీదు నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాల పరిస్థితి ఇది. విగ్రహాల ఏర్పాటులో చూపిన శ్రద్ధ సంరక్షణలో చూపించకపోవడంతో వాటి ఆలనా పాలనా కరువై విగ్రహాలు పగిలి పోవడం, విగ్రహాలు ఉండే ప్రాంతాన్ని కార్లు, ఆటోల పార్కింగ్‌గా వినియోగించుకోవడం, కొంతమంది విగ్రహాల వద్దే మలమూత్రాలు విసర్జిండంతో చాలా దారుణంగా మారింది. దీనిపై ప్రజలు గాని మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం లేదు. వారి జయంతి, వర్ధంతి సమయంలో సైతం పట్టించుకునే వారే లేరు. ఆగస్టు 15 నాటికైనా ఈ విగ్రహాలకు మరమ్మతులు చేసి రంగులు వేసి రక్షణ ఏర్పాట్లు కల్పిస్తే అదే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి...


భగత్‌సింగ్ విగ్రహం


సుభాష్ చంద్రబోస్


మౌలానా అబుల్ కలాం ఆజాద్

ప్రజా సేవ



వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నందమూరి ఆంజనేయులు, 16వ వార్డు కౌన్సిలర్

“ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నా. వార్డులోని ప్రతీ పేదవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నాలు చేస్తున్నాను. మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు వంటి సౌకర్యాల పై చర్యలు తీసుకుంటున్నా. వార్డులో ఏ సమస్య వచ్చినా తక్షణమే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నా. వార్డులోని సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకురాగానే వాటిని పరిష్కరిస్తున్నాం. ప్రభుత్వం అందించే పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నిస్తున్నా. వార్డు అభివృద్ధి కోసం అధికారులతో పాటు మునిసిపల్ ఛైర్‌పర్సన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు) దృష్టికి కూడా తీసుకువెళ్ళి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నా.”

● భీమవరం టౌన్


దిరుసుమర్రులో రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏవో నారాయణరావు

దిరుసుమర్రు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రైతులకు రుణాలపై అవగాహన

భీమవరంరూరల్ : రైతులు బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించినప్పుడే ప్రభుత్వం నుంచి అందే రాయితీలు పొందగలరని మండల వ్యవసాయాధికారి కె.నారాయణరావు సూచించారు. దిరుసుమర్రు గ్రామంలో శుక్రవారం భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నారాయణరావు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు ఏడాదిలోపు చెల్లిస్తే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల గురించి వివరించారు. కౌలురైతులు కూడా గ్రూపుల కింద ఏర్పడితే రుణాలు పొందవచ్చునని సూచించారు. బ్యాంకు వారి నిబంధనల ప్రకారం రుణాలు చెల్లించడం, తీసుకోవడం చేస్తే రైతులను బ్యాంకు వారు మరింత సహకారం అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జీవ ఇంధనాలు వాడుదాం.. కాలుష్యాన్ని తగ్గిద్దాం

భీమవరం ఎడ్యుకేషన్ : పట్టణంలోని కెజిఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో ఎన్‌వైసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బయో ఫ్యూయల్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న నేషనల్ హార్టీకల్చర్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించాలంటే జీవ ఇంధనాల వినియోగం పెరగాలన్నారు. జీవ ఇంధనాలు తయారు చేయడానికి కేంద్రప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించిందని, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యర్థాల నుంచి జీవ ఇంధనం తయారు చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా మెరుగుపడవచ్చునన్నారు. జీవ ఇంధనాల వినియోగంతో ఇంధన వనరుల లోటును భర్తీ చేయవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డీఎన్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అలీమ్, డీసీటీవో శ్రీనివాస్,ఎన్‌వైసీఎస్ కో-ఆర్డినేటర్ నాగరాజు, గణేష్, మహేష్, అనూష, గోపాల్, మైనుద్దీన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మృతిచెందిన నాయకులకు నివాళి

భీమవరం అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో దళితులకు రక్షణ లేదని, దీనికి నిదర్శనం గరగపర్రు గ్రామమే అని పీవీ రావు కమిటీ అధ్యక్షుడు గుమ్మాపు సూర్య వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మాలమహానాడు నాయకులు మృతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997 సంవత్సరం ఆగస్టు 11వ తేదీన దివంగత నేత పీవీ రావు సారధ్యంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉండగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా లక్షల మంది మాలలతో సెక్రటేరియల్ ముట్టడి జరిగిందన్నారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం మాలలను అణచివేయాలనే ధోరణితో నిర్లక్ష్యంగా దళితులను లాఠీలు, గుర్రాలతో చాలా దౌర్జన్యం చేశారని రామచంద్రపురానికి చెందిన వానంకి శేషయ్య, ఒంగోలుకు చెందిన గోపతోట నారాయణ అనే ఇద్దరు మాలలు చనిపోయారన్నారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినప్పటికీ న్యాయస్థానాలను గౌరవించకుండా ఈ ప్రభుత్వాలు ఇంకా వర్గీకరణ చేయడం చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో పట్టణ మాలమహానాడు అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, కన్వీనర్ కెజె విక్టర్‌బాబు, అలుగు రత్నంరాజు, సిరింగల వెంకటరత్నం,అశోక్, బత్తుల శ్రీనివాస్, చింతా సుధాకర్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


గునుపూడిలో సార్వాచేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త పి.శ్రీనివాస్ బృందం

వరిచేలు పరిశీలించిన మార్టేరు శాస్త్రవేత్తలు

భీమవరంరూరల్ : గునుపూడి ప్రాంతంలోని సార్వాచేలను మార్టేరు శాస్త్రవేత్త పి.శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. నాట్లు ఎంతమేరకు పిలకలు తొడిగాయి, ఏమైనా తెగుళ్ళు ఉన్నవి, లేనివీ పరిశీలించడంతో పాటు రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాట్లు వేసేటప్పుడు చదరపు మీటరుకు ఎన్ని నాట్లు వేశారన్నది కూడా ఆయన పరిశీలించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అవసరం మేరకే సార్వాచేలకు ఎరువులు, పురుగుమందులు వాడాలని,ఎక్కువ ఉపయోగిస్తే తెగుళ్ళు ఆశించి పంటకు నష్టం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. వారితో పాటు డాక్టర్ భువనేశ్వర్, డాక్టర్ ఫణికుమార్, రమణరావు, చలం, మండల వ్యవసాయాధికారి నారాయణరావు, కపర్డీ, పెద్దిరాజు పాల్గొన్నారు.

వృద్ధులకు పింఛన్లు పంపిణీ

తోలేరు (వీరవాసరం) :మండలానికి కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం తోలేరు గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.తోలేరు గ్రామానికి 24 పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని సర్పంచ్ భోగిరెడ్డి శ్రీనివాసరావు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరయ్యాయని,అర్హత ఉన్నవారికి పింఛన్లు ఇవ్వడానికి కృషి చేస్తానని తెలియజేశారు.


వృద్ధులకు పింఛన్లు అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోస్టల్ బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు

కోస్టల్ బ్యాంకు ద్వారా 60 వేల మందికి రూ.70 కోట్లు సూక్ష్మరుణాలు

విజయవాడ జనరల్ మేనేజర్ సాంబశివరావు

భీమవరంఎడ్యుకేషన్ : కోస్టల్ బ్యాంకు ద్వారా 60 వేల మందికి సూక్ష్మరుణాలు రూ.70 కోట్లు అందించినట్లు కోస్టల్ బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్ సాంబశివరావు(విజయవాడ) అన్నారు. భీమవరం కోస్టల్ బ్యాంకు బ్రాంచిలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మరుణాల కింద కోస్టల్ ప్రగతి రుణాలు, జాయింట్ లైబరిటీ గ్రూపు రుణాలు అందించామన్నారు. రికవరీలు కూడా 100 శాతం రికవరీగా బ్యాంకు ముందుకు సాగుతుందన్నారు. 5 జిల్లాల్లో 46 బ్రాంచిలు,10 బిజినెస్ కరస్పాండెంట్ సెంటర్లు ఉన్నాయని, 2లక్షల 60 వేల మంది ఖాతాదారులతో రూ.720 కోట్లు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. ఐదు జిల్లాలో ఈ ఏడాది విశాఖ, తుని, ఉండవల్లి, విజయవాడ, కంకిపాడు, ఆకివీడులలో కొత్త బ్రాంచిలను ప్రారంభించనున్నామని తెలిపారు. సీనియర్ సిటిజన్స్‌కు 8.5 శాతం వడ్డీ బ్యాంకు ద్వారా అందుబాటులో ఉందని తెలిపారు. సమావేశంలో భీమవరం బ్రాంచి మేనేజర్ టి.మోహన్ మణిధర్ పాల్గొన్నారు.

మహాత్ముడు మా మార్గదర్శి

సర్వోదయ వ్యాసరచన పోటీల్లో స్ఫూర్తిదాయక వ్యాసాలు రాసిన విద్యార్థులు

భీమవరం : 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతిపిత గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి-మహాత్మాగాంధీ అంశంపై జిల్లా సర్వోదయ మండలి జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా మంచి స్పందన లభించింది. ఉన్నత పాఠశాలల స్థాయిలో పలు పాఠశాలల్లో నిర్వహించిన ఈ పోటీలలో 160 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. పోటీల్లో విజేతలుగా సీనియర్స్ విభాగంలో రుక్మిణి (బుట్టాయిగూడెం) ప్రథమస్థానం, వి.వీరభద్రరావు (ములగలంపల్లి) ద్వితీయస్థానం, బీహెచ్ లలితామహాలక్ష్మి (భీమవరం) తృతీయస్థానం సాధించారన్నారు. జూనియర్స్ విభాగంలో ప్రథమస్థానంలో జ్యోతికుమార్(ఏలూరు), ద్వితీయస్థానంలో సాయిశ్రీనివాస్ (పాలకొల్లు), బి.సాహితి (తణుకు), సబ్‌జూనియర్స్ విభాగంలో ఎం.ధనుష్ (వెంకటాపురం) ప్రథమస్థానం, ఎంఎస్ఎస్ సాయిరామ్(శ్రీరాంపురం) ద్వితీయ స్థానం, బి.యశస్వి (భీమవరం) తృతీయస్థానాలు సాధించారన్నారు. విజేతలకు ఆగష్టు 15వ తేదీ గాంధీస్మారక కేంద్రం మల్లవరం (చాగల్లు మండలం)లో బహుమతులు అందించనున్నట్లు జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం	:	99854 11550
,, రూరల్	:	94414 48581
,, టౌన్	:	94406 25154
,, క్రైం	:	98665 93356
,, అర్బన్	:	99481 40404
వీరవాసరం	:	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	నేనేరాజు నేనేమంత్రి , జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	నేనేరాజు నేనేమంత్రి

టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా బుజ్జి



ద్వారకా తిరుమల : టీడీపీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కూరాకుల బుజ్జి అన్నారు.జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా తనను నియమించినట్టు బుజ్జి తెలిపారు. పదవి కేటాయించిన జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. హస్తకళాభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ ద్వారా నియామక పత్రం అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రజా సేవ



అండర్ గ్రౌండ్ నిర్మాణాన్ని చేపట్టాం

సుంకర దుర్గారావు, వార్డు మెంబర్, దేవరపల్లి

‘ నా వార్డు పరిధిలో ప్రధానంగా స్వచ్ఛ భారత్ నినాదానికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాం. ప్రధానంగా కొంత మేర అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేశాం. సిమెంట్ రోడ్లు, మరుగుదోడ్ల నిర్మాణంతో పాటు వీధులను శుభ్రపర్చే కార్యక్రమాలను చేపట్టాం. ప్రభుత్వాస్పత్రి ఆవరణను శుభ్రం చేసి వివిధ ఫలాలను ఇచ్చే మొక్కలను నాటడం జరిగింది. వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.. వీధుల్లో చెత్త వేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.. ’

● దేవరపల్లి



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	6.00	14.00
50 కేజీల బస్తా..		
	399	700

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :	
వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద
యర్నగూడెం :	
నల్లజర్ల :	
శ్రీనివాస	గౌతమనంద
అనంతపల్లి :	
అన్నపూర్ణ	గౌతమనంద

సేవలకు దూరమైన హోమియో వైద్య శాలలు..

వైద్యులు లేకపోవడంతో రోగుల్లో నిరాశ - ఉన్నతాధికారులు స్పందించాలని రోగుల వేడుకోలు



గోపాలపురం : ప్రజల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కోసం ఏర్పాటు చేసిన హోమియో వైద్య శాలలు వైద్యులు లేక నిరుపయోగంగా మారాయి.ప్రమాద భరితమైన మొండి వ్యాధుల నిర్మూలనకు హోమియో మందులు ఎంతగానో పనిచేస్తున్నాయి. దీర్ఘకాలిక వ్యాధులైన సుగర్, బీపీ, వివిధ రకాల నొప్పులు, స్త్రీల సమస్యలకు ఈ హోమియో మందులు ఎంతగానో పనిచేస్తాయి. ప్రజలకు ఈ మందులు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లాలో 12 చోట్ల హోమియో వైద్యశాలలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ ఆస్పత్రిలో వైద్యులు లేక నిరుపయోగంగా తయారయ్యాయి. మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో రోగులు వెనుదిరుగుతున్నారు. గోపాలపురం హోమియో ఆస్పత్రిలో ఇప్పటి వరకు పనిచేసిన వైద్యురాలు బదిలీపై భీమవరం, పారాసిస్టులు కొయ్యలగూడెం ప్రభుత్వాస్పత్రికి బదిలీ కావడంతో కేవలం 4వ తరగతి ఉద్యోగి మాత్రమే ఇక్కడ మిగిలారు. గతంలో వైద్యుడు ఉన్నప్పుడు ఆస్పత్రికి 50 నుంచి 70 మంది వరకు రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకెళ్లేవారు. ఇప్పుడు వైద్యులు లేకపోవడంతో రోగులు ఆస్పత్రికి వచ్చి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఈ ఆస్పత్రిని నమ్ముకుని వైద్యం కోసం వస్తుంటారు. ప్రస్తుతం వైద్యులు లేకపోవడంతో తమ ఆరోగ్యం పరిస్థితి ఏమిటని పలువురు రోగులు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులో లేరు..

మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి

దేవరపల్లి : మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదిగేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం దేవరపల్లి పంచాయతీ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం వెలుగు శాఖ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు రూ.40లక్షల చెక్కులు పంపిణీ చేశారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో డ్వాక్రా పథకాన్ని సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. దేవరపల్లిలో రూ.3 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేవరపల్లిలో రూ.14 లక్షలు ప్రతి నెలా పింఛన్ల రూపంలో ఇస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వీరి కోసం కేటాయిస్తున్నట్టు తెలిపారు. దేవరపల్లి పంచాయతీ ఆవరణలో మొక్క నాటిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీకాకుళపు వెంకట నరసింహారావు, సుంకర దుర్గారావు, ఎంపీటీవో కె.కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మునీశ్వరరావు, కార్యదర్శి రామచంద్రరావు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు హుస్సేన్, కల్యాణ్ పాల్గొన్నారు.

గోపాలపురం మండలంలో : 71 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శుక్రవారం వేళ్ల చింతలగూడెంలోని అంబేద్కర్ విగ్రహాన్ని పరిశుభ్రం చేసి వీధుల్లో మొక్కలు నాటారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటామన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు జి.బాలు, ఎన్‌వైకే వలంటీర్లు జి.శ్యాంప్రసాద్, జి.స్వప్న, గ్రామస్థులు వై.శ్రీను, ఆర్.రవి పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముప్పిడి

‘ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి’

గోపాలపురం : ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం జ్యోతి వెంకాయమ్మ తెలిపారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న పలు పథకాల గురించి ఆమె వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా పంచాయతీల పరిధిలో రోడ్డుకు ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాల్సి ఉందన్నారు. పంచాయతీ తీర్మానం పొంది వివిధ రకాల పండ్ల మొక్కలతో పాటు వాటిని పెంచడానికి మూడేళ్లకు రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే 100 మంది రైతులకు 100 ఎకరాల్లో ఉద్యాన వన శాఖ ద్వారా నిమ్మ, కొబ్బరి, జీడి, మామిడి తోటల పెంపకానికి ఒక ఎకరాకు ఏడాదికి రూ.18 వేల నుంచి రూ.25 వేలు పంట కాపుకు వచ్చే వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లో పశుగ్రాసం పెంపకం పథకం కింద గడ్డిపెంపకం కోసం భూమి లీజుకు ఎకరానికి రూ.25 వేలు, పెంపకానికి రూ.35 వేలు, పంచాయతీ పరిధిలో 5 మంది రైతులకు ఇవ్వనున్నామన్నారు. వీరు తాము పెంచిన గడ్డిలో 40 శాతం సొంతానికి ఉపయోగించుకుని మిగిలిన 60 శాతం కిలో రూ.1 చొప్పున స్థానిక రైతులకు విక్రయించాలన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఏలు, సీసీలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి

ఏఎస్ ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం



నల్లజర్ల : నల్లజర్ల ఏకేఆర్‌జీ ఎంబీఏ హెచ్‌వోడీ ఏఎస్ ప్రసాద్‌కు రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేసినట్టు కళాశాల చైర్మన్ చావా రామకృష్ణ తెలిపారు. 15ఏళ్లుగా నల్లజర్ల ఏకేఆర్‌జీ కళాశాలలో ఎంబీఏ హెచ్‌వోడీగా పని చేస్తున్న ప్రసాద్ రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ-వినియోగదారుల సంబంధాలు అనే అంశంపై పరిశోధన చేసినట్టు పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా రావడానికి కృషి చేసిన ప్రొఫెసర్ కంభంపాటి సాంబశివరావుకు ఏఎస్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ సాధించిన ప్రసాద్‌ను కళాశాల చైర్మన్ చావా రామకృష్ణ, ఫార్మశీ విజయకుమార్, వెంకట చలపతి, స్కూల్ పిన్సిపాల్ జి.పద్మజ అభినందించారు.

మానవత ఆర్థిక సాయం

నల్లజర్ల : జగన్నాథపురం గ్రామానికి చెందిన ఓగిరాల నాగరాజు మండల మానవత సంస్థ ఆర్థిక సాయం చేసింది. నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా మండల మానవత సంస్థ స్పందించి రూ.2 వేలు ఆర్థిక సాయం చేసింది. మానవత సంస్థ అధ్యక్షుడు కామిన వెంకట దుర్గప్రసాద్, డైరెక్టర్ గుత్తికొండ వరప్రసాద్, కన్వీనర్ భోగవల్లి వెంకట సుబ్బారావు, సర్పంచ్ గొడుగు బాబూరావు పాల్గొన్నారు.



ఎరువుల తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన

ద్వారకాతిరుమల : పెట్టుబడిలేని సేంద్రియ ఎరువుల సాగు ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని భీమడోలు ఏడీఏ జయదేవరాజన్ తెలిపారు. మండలంలోని తిరుమలెంపాలెంలో ఆత్మ ఆధ్వర్యంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై, అలాగే సేంద్రియ సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. గోఆధారిత సేంద్రియ ఎరువుల ప్రాధాన్యతను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.కమల్‌రాజు, రిటైర్డు జేడీ ఎ.ప్రసాద్, ఉద్యాన శాఖాధికారి బి.నరేంద్రకుమార్, ఆత్మ బీటీఎం కోటేశ్వరరావు, ఏఈవోలు సిద్ధయ్య, లోకేష్, ఎంఈవోలు, రైతు సుంకవల్లి సీతారామయ్య పాల్గొన్నారు.

‘విధిగా ఎంఆర్ టీకా వేయించాలి’

ద్వారకా తిరుమల : 9 నుంచి 15 ఏళ్లలోపు పిల్లలంతా ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించుకోవాలని ఎంపీటీసీ రాయపాటి సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని దొరసానిపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్లను శుక్రవారం వేశారు. ఎంపీటీసీ సోమేశ్వరరావు మాట్లాడుతూ ఒక టీకాతో తట్టు-రుబెల్లా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలన్నారు. ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాలరావు పాల్గొన్నారు.

25 వరకు బీసీల ఐక్య సదస్సులు

గోపాలపురం : బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతిని ఆత్మ గౌరవ దినోత్సవంగా బీసీలు జరుపుకోవాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దాపురంలో మాజీ జడ్పీటీసీ తానింకి సత్యవతి, గంగరాజుల నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక న్యాయంతో పాటు జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలని పోరాడిన మహనీయుడు బీపీ మండల్ అని అన్నారు. బీహార్ తొలి సీఎంగా బహుజనులకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మండల కమిషన్ చైర్మన్‌గా ఆయన చేసిన కృషి మూలంగా కేంద్రంలోని ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతోందన్నారు. ఆత్మగౌరవమే లక్ష్యంగా రాజ్యాధికారమే ఎజెండాగా బీసీల హక్కుల సాధనకు ముందడు వేయాలన్నారు. బీసీలను రాజకీయంగా చూసిన మహోన్నత వ్యక్తి బిందేశ్వర ప్రసాద్ మండల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇందుకు జిల్లాలోని అన్ని నియోజవర్గ కేంద్రాల్లోనూ ఈనెల 25వ తేదీ వరకు ఐక్య సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో దోసనపోయిన రామారావు, శ్రీకాకుళపు సూర్యారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేతులు శుభ్రంపై అవగాహన

దేవరపల్లి : ప్రపంచ చేతులు శుభ్రపర్చుకునే దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు చేతులు ఎలా శుభ్రపర్చుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో రవికుమార్ మాట్లాడుతూ చేతులు శుభ్రపర్చుకోకుండా ఆహారం స్వీకరిస్తే క్రిములు లోనికి ప్రవేశిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భోజనాలకు ముందు తప్పని సరిగా చేతులను సబ్బుతో శుభ్రపర్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఓరుగంటి శివనాగ ప్రసాద రాజు, కె.దుర్గారావు, దేవి పాల్గొన్నారు.

మానవత జిల్లా అధ్యక్షుడిగా రమణమూర్తి

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఏవీ రమణమూర్తి (మానవత మూర్తి) జిల్లా మానవత సంస్థ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈయన సంస్థ స్థాపించన 2014 నుంచి ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2014న జంగారెడ్డిగూడెం పట్టణ సంస్థ ఉపాధ్యక్షుడిగా ప్రారంభించి 2015లో పట్టణ అధ్యక్షుడిగా విశేష సేవా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఈయనకు మానవత మూర్తి అనే పేరును కూడా పట్టణ ప్రజలు పెట్టారు. అప్పటి నుంచి మానవత మూర్తి మానవత సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారు.



ప్రజా సేవ



బహిరంగ మల విసర్జన నిర్మూలనకు చర్యలు

వీరాంజనేయులు, 5వవార్డు కౌన్సిలర్

“ వార్డులో బహిరంగ మలవిసర్జన లేకుండా చర్యలు తీసుకున్నాం. ఇప్పటి వరకు 400 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశాం. కొత్తగా కావల్సిన వారికి మంజూరు చేస్తున్నాం. ఇప్పటి వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిమిత్తం రూ.60 లక్షలు వెచ్చించి నిర్మించాం. వార్డు అభివృద్ధి కోసం రూ.80 లక్షల పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయి. వైఎస్సార్ కాలనీలోని సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాలు నిమిత్తం ప్రతిపాదనలు పంపించాం. ”

● జంగారెడ్డిగూడెం టౌన్

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: విద్యుత్ మరమ్మతులు, వైర్లకు అడ్డు వచ్చే చెట్లను నరికే పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ ఎ.రవికుమార్ తెలిపారు. పట్టణంలోని రామచంద్రపురం, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, రాజులకాలనీ, సుబ్బారెడ్డికాలనీ, బోసుబొమ్మ సెంటర్, మార్కండేయపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్

జంగారెడ్డిగూడెం టౌన్: రవీంద్ర భారతి పాఠశాలలో విద్యార్థులకు వైద్యసిబ్బంది రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా బాల్యదశలో వచ్చే వ్యాధుల నుంచి పిల్లలను కాపాడవచ్చన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు వ్యాక్సిన్ వేయించుకున్నారు.

రవీంద్ర భారతిలో కృష్ణాష్టమి

జంగారెడ్డిగూడెం టౌన్ : రవీంద్ర భారతి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికలు వేషధారణతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులు ఉట్టి కోట్టే కార్యక్రమంలో ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.

ఎన్ఎంయూ మోటార్ సైకిళ్ల ర్యాలీ

జంగారెడ్డిగూడెం టౌన్ : నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిందని రాష్ట్ర నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని డిపోలో గోల్డెన్ జూబ్లీ మహోత్సవాలను నిర్వహించారు. ముందుగా జెండా వందన కార్యక్రమాన్ని చైర్మన్ ఆర్‌వివిఎస్‌డి ప్రసాద్, పెనుమర్తి రామ్‌కుమార్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్ది ఆంజనేయస్వామి గుడి నుంచి 50 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజు, ప్రెసిడెంట్ నారాయణ, డిపో కార్యదర్శి కెవి. రావు, గ్యారేజీ సెక్రటరీ ఎంఆర్ బాబు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు గ్యాస్‌పొయ్యి అందజేత

జంగారెడ్డిగూడెం టౌన్: పరిశుభ్రత, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని రోటరీ కార్యదర్శి జవ్వాజి ఉమా వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గురవాయిగూడెం ఎంపీపీ పాఠశాల మధ్యాహ్న భోజన పథక నిర్వహణకు గ్యాస్ పొయ్యిని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి ఏనుగుతాటి విజయలక్ష్మి ద్రవ్యసహాయంతో రోటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీతల సునీతకు అందించామన్నారు. అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావు, అసిస్టెంట్ గవర్నర్ కెఎల్‌ఎన్. ధనకుమార్ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

జంగారెడ్డిగూడెం టౌన్:వ్యక్తి సంపూర్ణ వికాసానికి ప్రభావితం చేసే వ్యక్తుల్లో ఉపాధ్యాయుడి స్థానం శాశ్వతమని పేరంపేట ఎంపీటీసీ కెఎల్‌ఎన్ ధనకుమార్ అన్నారు. పేరంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ కెఎల్‌ఎన్ ధనకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల హెచ్‌ఎం కె.భీమయ్య అధ్యతక్ష వహించారు. ఈ సందర్భంగా ధనకుమార్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు తీడా హికో, సాయిబాబా, త్రివిక్రమరావులు 54 మందిగా ఉన్న పాఠశాల రోల్‌ను 100 మందికి పైగా పెంచారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.పూర్ణిమ, అనిల్‌కుమార్, కె. రాజ్యలక్ష్మి, వీరయ్య, వీరరాఘవ, పి.బాలావతి, జి.వెంకటరత్నం, కె.జయ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్‌లు

జంగారెడ్డిగూడెం టౌన్ : పేరంపేట గ్రామంలోని స్పెషల్ ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. ఏఎన్‌ఎం పి. బేబికుమారి ఆధ్వర్యంలో ఈ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు జి. విజయకుమారి, టి.వెంకటలక్ష్మి, వాలంటీర్ వై. పుష్ప, ప్రధానోపాధ్యాయులు కె. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం. శ్రీదేవి, కె.ఝాన్సీ, ఎన్‌ఎన్‌ఎల్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు / వేలేరుపాడు

రైతుల ఖాతాలకు సొమ్ములు

‘ఆంధ్రజ్యోతి’ వార్తకు స్పందన

వేలేరుపాడు: పోలవరం భూనష్టపరిహారం సొమ్ములు ఎట్టకేలకు రైతుల ఖాతాలకు జమ అవుతున్నాయి. గత నెల 21న నష్టపరిహారం సొమ్ములు స్థానిక ఆంధ్రాబ్యాంక్ లోని రైతుల ఖాతాలకు జమ కావాల్సి ఉన్నప్పటికీ బ్యాంక్ ఐఎఫ్‌ఎస్‌డి కోడ్ రిజిస్టర్ కాలేదన్న కారణంగా నష్టపరిహారం సొమ్మును రైతుల ఖాతాల్లో జమ అయ్యేందుకు అవాంతరాలు ఏర్పడ్డాయి. గడిచిన 20 రోజులుగా రైతులు బ్యాంక్‌కు వెళ్ళడం, నిరాశగా వెనుదిరగడం జరుగుతూ వచ్చింది. ఖాతాలకు నగదు జమ కాక రైతులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ‘ఆంధ్రజ్యోతి’లో వార్తాకథనం ప్రచురితమైంది. దీంతో బ్యాంక్ ఉన్నతాధికారుల్లో కదలిక మొదలై ఆగమేఘాల మీద దిద్దుబాటు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించడంతో గురువారం నుంచి రైతుల ఖాతాలకు పోలవరం భూనష్టపరిహారం సొమ్ములు జమ కావడం మొదలైంది. శుక్రవారం రైతుల సెల్ ఫోన్‌లకు మెసేజ్ రావడంతో రైతులు ఆంధ్రాబ్యాంక్‌కు వెళ్లి తమ ఖాతాల్లో నగదు జమ అయిందో లేదో నిర్ధారించుకున్నారు. శుక్రవారం సుమారు 95 మంది రైతులకు చెందిన ఖాతాలకు నగదు జమ అయింది.

ఇసుక అక్రమ దందాకు తెరపడేనా..

తెలంగాణకు భారీగా తరలిన ఇసుక

కొత్తగా ఎస్‌ఐ పోస్టు భర్తీతో పాటు చెక్‌పోస్టు ఏర్పాటు

కుక్కునూరు: కుక్కునూరు మండలంలోని శివారు పంచాయతీలు శ్రీధరవెలేరు, సీతారామనగరంలలో ఉన్న పలువాగుల నుంచి ఇసుక అక్రమరవాణాకు మార్గంగా మారింది. ఇక్కడ నుంచి సమీపంలో ఉన్న తెలంగాణా ప్రాంతాలకు రాత్రి,పగలు అనే తేడా లేకుండా ఇసుకరవాణా జరుగుతున్నది. ఆంధ్రాలో ఇసుక ఉచితం కావడంతో తెలంగాణలో ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రావడంతో అక్రమార్కుల చూపు ఎప్పుడూ ఇటువైపే ఉంటున్నది. ఏమాత్రం అవకాశం ఉన్నా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించుకుపోతున్నారు. ఇదంతా రాత్రి పూటే కాదు, పట్టపగలు కూడా జరుగుతున్నది. ఇసుకను తరలించే ప్రాంతం కుక్కునూరు మండల కేంద్రానికి 40 కి.మీ దూరంలో ఉంది. ఎవరైనా ఇసుక తరలింపుపై సమాచారం ఇచ్చినా ఇక్కడి నుంచి వెళ్లేలోపు అక్రమార్కులు సర్దుకుంటున్నారు. కాగా నాలుగు నెలలుగా ఇక్కడ ఎస్‌ఐ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో పూర్తి స్థాయి పర్యవేక్షణ లేక పోవడంతో పాటు, సిబ్బంది కొరతతో శివారు పంచాయతీలపై దృష్టి సారించక పోవడంతో ఇసుక అక్రమరవాణా, పేకాట తదితర జూదాలు, పోలవరం వివాదాలు పెరుగుతున్నాయనే సమాచారం ఉన్నతాధికారులకు వెళ్లింది. ఈక్రమంలో ఎస్‌ఐ పోస్టు భర్తీకావడం జరగడంతో అక్రమాలు తెరపడతాయని ప్రజలు భావిస్తున్నారు.



పాములేరువాగులో ఇసుక తవ్వకాలు చేసిన దృశ్యం (ఫైల్)

తెలంగాణ వైపు ఇసుక తరలింపు

కుక్కునూరు-బూర్గంపాడు ప్రధాన రహదారి నుంచి లోపలికి వున్న పాములేరు వాగు పొడవునా ఇసుక అక్రమరవాణా జరుగుతూనే ఉన్నది. ఒక్కసారి ఇసుక అక్రమ రవాణా జరిగే ప్రాంతానికి వెళ్ళి చూస్తే చాలు ఏ స్థాయిలో ఇసుకను తరలించారనేది అర్థమవుతుంది. గత ఏడాది దాదాపు 40 లారీల ఇసుక ఇక్కడ నుంచి తరలించినట్లు తెలుస్తోంది. అలాగే పలు ట్రాక్టర్లను అనుమానం రాకుండా వాగుకి అవతలనుంచి అటే తెలంగాణలోని ములకలపల్లి మండలం వైపు తరలిస్తున్నారు. అటునుంచి చెక్‌పోస్టులు తగలకుండా ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఇసుకను అన్‌లోడ్ చేస్తున్నారు. ఇక కుక్కునూరు మీదుగా అశ్వారావుపేట మీదుగా లారీలో ఇసుకను హైదరాబాద్ తరలించిన సంఘటనలు ఉన్నాయి. ఒక లారీ ఇసుకకి స్థానిక స్మగ్లర్లకు రూ.12వేలు చెల్లించి, బయటకు తరలించి లారీ ఇసుకను రూ.30 వేలు నుంచి రూ.40 వేలుకి డిమాండ్‌ని బట్టి అమ్ముకుంటూ లక్షల్లో గడిస్తున్నారు. గత నెలలో జోరుగా ట్రాక్టర్లపై తెలంగాణాలోని సారపాక, బూర్గంపాడు, రెడ్డిపాలెంకు ఇసుక తరలివెళ్లింది. ఇటీవల వారం రోజుల వ్యవధిలో మూడు ఇసుకట్రాక్టర్లను పట్టుకున్నారు.

ముడుపుల ఆరోపణలపై ఇరువురు ఎస్‌ఐలు బదిలీ...

శివారు పంచాయతీల్లో జరుగుతున్న ఇసుక అక్రమరవాణాను అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అక్రమార్కులకు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఇరువురు ఎస్‌ఐలకు ఈకారణంగానే బదిలీ వేటుపడిందనే ఆరోపణలు ఉన్నాయి. వీరు ముడపులు తీసుకున్నారని సమాచారం వెళ్లడంతో ఉన్నతాధికారులు బదిలీవేటు వేసి వీఆర్‌లో ఉంచారనే ప్రచారం జరిగింది.

చెక్‌పోస్టు ఏర్పాటు...

ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వేసేందుకుగాను శ్రీధరవేలేరులో ఇటీవల చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు సీఐ చిరంజీవి తెలిపారు.స్పెషల్‌పార్టీ పోలీసులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ట్రాక్టర్లు, లారీలను చెక్‌చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇసుక అక్రమరవాణాకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. అలాగే ఎస్‌ఐ కూడా విధుల్లో చేరడంతో పూరిస్థాయిలో ఇసుక అక్రమం రవాణా, పోలవరం వివాదాలు, శాంతి భద్రతల పైన దృష్టిపెడతామని తెలిపారు.



ప్రజా సేవ



అభివృద్ధి పనులకు
ప్రతిపాదనలు పంపించాం

కాసాని అనంతలక్ష్మి, ఎంపీపీ, తాళ్ళపూడి

"మలకపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రెండున్నర లక్షలు, బల్లిపాడు పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.15 వేలకు ప్రతిపాదనలు పంపించాం. ప్రక్కిలంక అంగన్‌వాడీ భవన నిర్మాణానికి లక్ష అందజేశాం. పుంత రోడ్ల అభివృద్ధికి ఆరు లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపించాం. గ్రామీణ సురక్షిత తాగు నీటి పథకం ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.14 లక్షలకు ప్రతిపాదనలు పంపించాం. తాళ్ళపూడిలో శ్మశాన వాటిక నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. మలకపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. పశుగ్రాస పెంపకాలకు రైతులు ముందుకురావాలి. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలి."

● తాళ్ళపూడి

ఆర్టీసీ సమాచారం..

● ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
● రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
● ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
● ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
● ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
● ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	జయ జానకి నాయక



రహ'దారులన్నీ' బురదమయం





పట్టణంలోని ప్రధాన రహదారి

వానొస్తే.. పట్టణమిలా..!



అచ్చాయమ్మ కాలనీ రోడ్డు

వానొస్తే.. పట్టణంలోని రహదారులన్నీ జలమయమవుతున్నాయి.. అసలే గోతులు పడి ఉండడంతో వర్షానికి బురదగా మారుతున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం కురిసిన వర్షంతో మెయిన్ రోడ్డులోని మసీదు నాగేశ్వర బైడింగ్ వర్క్స్ నుంచి పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు డ్రెయిన్‌లోని వర్షపు నీరు పోయే మార్గం లేకపోవడంతో రోడ్డుపై నిలిచిపోయింది. గత కొన్ని సంవత్సరాలుగా మెయిన్ రోడ్డును విస్తరిస్తామని చెబుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో రహదారి పూర్తిగా గోతుల మయంగా మారింది. వర్షపు నీరు డ్రెయిన్‌లలో ప్రవేశించే మార్గం లేకపోవడంతో భవన యజమానులు పూర్తిగా మూసేశారు. చిన్న పాటి వర్షం వచ్చినా నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రాజరాజేశ్వరి ఆలయంలో నుంచి అచ్చాయమ్మ కాలనీకి వెళ్లే రహదారి వర్షం వస్తే బురదమయంగా మారుతుంది. ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఈ రహదారి నిర్మాణం చేయకపోతే నందమూరు రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ నుంచి మార్కెట్‌కు రావాలంటే తీవ్ర వ్యయప్రయాశలు పడాల్సి వస్తుంది. ఇకనైనా అచ్చాయమ్మకాలనీ రహదారి నిర్మాణం చేయాలని కోరుతున్నారు. **- కొవ్వూరు టౌన్**

హైస్కూల్ ఆకస్మిక తనిఖీ



పాఠశాలను పరిశీలిస్తున్న మంత్రి జవహర్

పశివేదల (కొవ్వూరు) : నవ్యాంధ్రలో విద్య, వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. గురువారం పశివేదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని లెవెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేగి చిన్న, బేతిన నారాయణ, గారపాటి రామచంద్రరావు, శ్రీనివాసరావు, పొట్రు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి బీహెచ్ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.

4,300 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు



దొమ్మేరు (కొవ్వూరు) : దొమ్మేరు పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటి వరకు 4 వేలు 300 విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి బళ్ల శ్రీనివాసరావు తెలిపారు. వేములూరు దీప్తి పాఠశాలల ఎంఆర్‌టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1438మందికి గాను 796 మందికి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 34 పాఠశాలలకు గాను 23 పాఠశాలలో 4 వేల 642 మందికి వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 4 వేల 300 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్యవిస్తరణ అధికారి ఎ.శ్రీకృష్ణుడు, సీహెచ్‌వో వీఎన్‌వీ.కుమారి పాల్గొన్నారు.

ధర్మవరంలో.. మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు నిర్దేశించిన తేదీల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులంతా హాజరయ్యే విధంగా యాజమాన్యం కృషి చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, పి. కిషోర్ కుమార్, శాస్త్రి, చైతన్య, టి.విజయకుమార్, సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

గణపతికి పంచామృతాభిషేకం

కొవ్వూరు టౌన్ : కొవ్వూరు అచ్చాయమ్మ కాలనీలోని లక్ష్మీగణపతి ఆలయంలో సంకష్టహరచతుర్థిని పురస్కరించుకుని పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సీతారామారావు పర్యవేక్షణలో పట్టణానికి చెందిన జీవీవీ సత్యనారాయణ, గిరుటూరి సూరిబాబులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

● 16 నుంచి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : ప్రభుత్వం నిరుద్యోగులకు వివిధ కార్పొరేషన్‌ల ద్వారా అందజేస్తున్న రుణాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు 16వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ కమిషనర్ బి.నాగేంద్రకుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, బ్రాహ్మణ, మైనార్టీలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకుల వారీగా షెడ్యూల్ ప్రకటించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. లబ్దిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, జిరాక్స్‌లతో హాజరు కావాలని కమిషనర్ నాగేంద్రకుమార్ కోరారు.

● అంతరిక్ష పరిశోధనలపై అవగాహన

కొవ్వూరు : నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని ఇస్రో శాస్త్రవేత్త వై.సూర్యనారాయణమూర్తి అన్నారు.శుక్రవారం ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలోని సంస్కృత ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనపై ఆయన అవగాహన కల్పించారు. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఏఏ ఉపగ్రహాలను కక్షలోకి పంపుతుంది.. వాటి వల్ల దేవానికి కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లీలాకృష్ణ పాల్గొన్నారు.

● మాల అమర వీరులకు నివాళులు

కొవ్వూరు : రాజ్యాంగ పరిరక్షణకు ప్రాణ త్యాగాలు చేసిన మాల అమరవీరులు పీవీ.రావు, పాలంగి శేషయ్య ప్రాణ త్యాగాలను జాతి ఉన్నంత వరకు మరిచిపోదని మాల మహాసభ జాతీయ కన్వీనర్ బి.శ్యామ్‌రవిప్రకాష్ అన్నారు. స్థానిక 4వ వార్డులో శుక్రవారం మాల అమరవీరుల సంతాప సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్యామ్‌రవిప్రకాష్ మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రాణ త్యాగం చేసిన పాలంగి శేషయ్య, తోట గోపీనారాయణ, కేవీ.రావు అమరులకు సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో డి.వెంకటేష్, పి.పవన్ పాల్గొన్నారు.

● శ్రీకృష్ణ జయంతి మహోత్సవాలు

కొవ్వూరు : కొవ్వూరు శ్రీరామానంద గౌడీయ మఠంలో శ్రీకృష్ణ జయంతి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మఠోపాచార్యుడు త్రిదండి శ్రీమద్భక్తి దామోదర మహరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి నామ సంకీర్తనలు నిర్వహించారు. సాయంత్రం గురివాక శ్రీనివాస్‌చే భజన కార్యక్రమం సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీబీ సుబ్రహ్మణ్యంచే భాగవతంలోని స్కంధ ప్రవచనాలపై ఉపన్యాసాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.



మల్లవరం హైస్కూల్‌లో విద్యార్థులకు కంటి పరిక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

100 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

చాగల్లు : మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిమ్మ రాజుపాలెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించారు. సుమారు 100 మంది విద్యార్థులకు నిడదవోలు లయన్స్ కంటి ఆసుపత్రి వారు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 15 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మృదుల తెలిపారు. కార్యదర్శి విదుల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఖండవల్లిలో 829 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు

పెరవలి: శుక్రవారం రూబెల్లా వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఖండవల్లి గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో 935 మందికి 829 మందికి ఈ వ్యాక్సిన్లు వేశారని పెరవలి పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. శ్రీ సర్వోదయ విద్యానికేతన్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. సీహెచ్‌వో కృష్ణారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యారావుపాలెం హైస్కూలులో...

ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావుపాలెం హైస్కూలులో శుక్రవారం విద్యా ర్థులకు రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. పద్మావతి, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను పూర్తిచేయాలి

ఉండ్రాజవరం: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. శుక్రవారం పంచాయతీ కార్య దర్శులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టేప్రతీ సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల ఆన్‌లైన్ సర్వే, గృహనిర్మాణ లబ్ధిదారుల జాబితా వంటి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలో జరుగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల ఆన్‌లైన్ సర్వే, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.

19 నుంచి సోపానం ఇంటర్వ్యూలు

చాగల్లు : మండలంలో స్వయం ఉపాధి సోపానం కామన్ యాక్షన్ ప్లాన్ 2017-18 రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 19వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో కే.పురుషోత్తమరావు తెలిపారు. షెడ్యూల్ వివరాలు కోసం స్థానిక పంచాయతీకార్యాలయంలో తెలుసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరుకాకపోతే దరఖాస్తు పరిగణనలోకి తీసుకోబడదని అన్నారు. మరిన్ని వివరాల కోసం మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



బదిలీపై వెళ్తున్న కొత్తపల్లి ఉషా జవహార్‌ను సన్మానిస్తున్న పెనకనమెట్ట గ్రామస్థులు

ఉపాధ్యాయురాలు ఉషా జవహర్‌కు సన్మానం

పెనకనమెట్ట (కొవ్వూరు) : కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామం నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు కొత్తపల్లి ఉషా జవహర్‌కు అభినందన సభ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉప సర్పంచ్ ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు విధి నిర్వహణలో ఆమె నిబద్ధతను కొనియాడారు. అనంతరం ఉషా జవహర్‌ను సాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు పి. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరి సంక్షేమమే ధ్యేయం

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అనంతలక్ష్మి

తాళ్ళపూడి : పార్టీలకతీతంగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొని పథకాల అమలును వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. పంత రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామన్నారు.రైతులకే కాకుండా గృహ అవసరాలకు సోలార్ విద్యుత్‌ను రాయితీపై అందిస్తామన్నారు. మూడు నెలల అనంతరం రద్దయిన పింఛన్లు క్రమబద్ధీకరిస్తామన్నారు. భర్త కోల్పోయిన భార్యలకు వెంటనే పింఛను మంజూరు చేస్తామన్నారు. వివిధ కార్పొరేషన్‌ల నుంచి అందించే రుణాలకు ఈనెల 16 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు హాజరుకావాలని ఆమె సూచించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను నాలుగు బస్సుల్లో ఉచితంగా పుణ్య క్షేత్రాలు దర్శించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పశుగ్రాసం పెంపకానికి భూములందిస్తే రెండేళ్ళకు రూ.50 వేలు కౌలు అందిస్తామన్నారు. అర్హులకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు. ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టుకోని వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలను మెరుగ చేయడానికి సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పెంటపాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎలిపే ప్రభాకరరాజు, కాసాని చిట్టిబాబు, సంర్పపంచ్ కావూరి కుమారి, ఎంపీటీసీలు గెడ్డం కృష్ణవేణి పసలపూడి కటాక్షం, అక్కాబత్తుల విజయ, పెదపాటి కృష్ణమోహన్, శీలబోయిన కృష్ణ, ఇన్‌చార్జి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్జాన్, ఎంఈఓ కెంపురత్నం, పీఆర్‌ఏఈ కాశీ, హౌసింగ్ ఏఈ ఆలీ, సూపరింటెండెంట్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనంతలక్ష్మి

చదువుతో పాటు శుభ్రత పాటించాలి

రాగోలపల్లి(తాళ్ళపూడి) : విద్యార్థులంతా చదువులతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినపుడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని రాగోలపల్లి మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు అన్నారు. మధ్యాహ్న భోజనం అమలుకు ముందుగా, భోజనం అనంతరం చేతులు శుభ్రంగా కడుగుకోవాలని అన్నారు. కంటికి కనబడని బాక్టీరియా చేతుల ద్వారా లోనికి ప్రవేశిస్తాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. స్వచ్ఛభారత్ ఆశయాలను విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలన్నారు. పరిశుభ్రతపై తల్లిదండ్రులకు విద్యార్థులే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలన్నారు. శుక్రవారం విద్యార్థులతో చేతులను శుభ్రంగా కడిగించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వడ్డించారు.



రాగోలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేతులు శుభ్రం చేయిస్తున్న హెచ్ఎం

ఉపాధి పనిదినాలు పెరిగేలా చర్యలు : డ్వామా ఏపీడీ

పెరవలి: తణుకు డ్వామా ఏపీడీ సత్యనారాయణ బాబు శుక్రవారం పెరవలిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పనిదినాలు తక్కువగా జరుగుతున్నాయని రాబోయే వారం రోజుల్లో పనిదినాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని నాలుగు హైస్కూళ్ళ వద్ద ఆటస్థలాలు గ్రౌండ్‌లను ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించామని అన్నారు. ఉద్యాన పంటగా రైతులకు జామ, సపోట, బొప్పాయి, జీడిమామిడి, మామిడి, కొబ్బరి, మొక్కల కొనుగోలుకు,మూడు సంవత్సరాల పాటు పెంచడం కోసం ఎకరానికి 2లక్షల 30వేలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రభుత్వం రైతులకు అందించనున్నట్లు తెలిపారు. దీనిని మోడల్‌గా మొదటిగా ముక్కామలలో ప్రారంభించనున్నామన్నారు. ఈసీ సుధీర్, సీఏ రాజేష్, ఎన్‌సీసీ బాబూరావు, నరేష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

ఉండ్రాజవరం: శ్రావణ శుక్రవారం మండలంలో పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాజవరం, మోర్త, పాలంగి గ్రామాల్లో భక్తులు ఆలయాల్లో పూజలు జరిపారు. పాలంగి కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

కొవ్వూరు ఎంఈవోకు తాళ్ళపూడి బాధ్యతలు

తాళ్ళపూడి : కొవ్వూరులో ఎంఈవోగా పని చేస్తున్న కెంపురత్నంను తాళ్ళపూడి ఎంఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శుక్రవారం ఆమె ఎంఈఓగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీఓ జి.జ్యోతిర్మయిని, ఎంపీపీ కాసాని అనంతలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులంతా సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు ఎంఈవోగా పని చేసిన టి.సత్యనారాయణ ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా సమిశ్రగూడెం ఉపాధ్యాయుడిగానే బదిలీ అయ్యారు.

ఇళ్ళు లేని వారి గుర్తింపునకు చర్యలు

చాగల్లు : మండలంలో పక్కా గృహాలు లేని వారిని గుర్తించడం కోసం ఈనెల 17వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణ తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన పల్స్ సర్వేపై గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తిస్తామన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మూడు బృందాలు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 16న చాగల్లు, 17న చిక్కాల, కలవలపల్లి, ఎస్.ముప్పవరం, దారవం, మార్కొండపాడులోను, 18న నెలటూరు, గౌరిపల్లి, మల్లవరం, నందిగంపాడు, ఊనగట్ల గ్రామాల్లోను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు జరుగుతాయని అన్నారు.

పెరవలి పోలీసులకు ప్రశంసాపత్రం

పెరవలి : జిల్లా ఎస్పీ రవిప్రకాష్ పెరవలి పోలీసులకు ప్రశంసాపత్రం అందించారు. పెరవలి మండలంలో ఎస్ఐ పేరూరి నాగరాజు , కానిస్టేబుల్ దుర్గారావు ఇటీవల కాలంలో పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఏర్పాటు చేసిన సీపీవో (కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ) ఉపయోగించుకుని విజయవంతంగా శాంతి భద్రతలను పరిరక్షించినందుకు హెడ్ కానిస్టేబుల్‌గా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కృష్ణమూర్తి నాన్‌బెయిలబుల్ వారెంట్‌లను అధికసంఖ్యలో అమలు చేసినందుకు ఎస్పీ రవిప్రకాష్ గురువారం ఏలూరులో జరిగిన జిల్లా క్రైమ్ సమావేశంలో ప్రసంసాపత్రాలను అందించారు.

హెచ్ఎంకు సత్కారం

ఉండ్రాజవరం: గురువులను విద్యార్థులు జీవితాంతం మరచిపోరాదని పలువురు పేర్కొన్నారు. మండలంలోని తాడిపర్రు నెంబర్-2 పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన సూర్యప్రకాష్ బదిలీ అయిన సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు సత్క రించారు. పలువురు పెద్దలు మాట్లాడుతూ ఎనిమిదేళ్లపాటు గ్రామంలో విద్యార్థులకు మంచి భావాలతో ఉత్తమ విద్య అందించారన్నారు. సాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. నాయకులు గోవిందరావు, హెచ్ఎం రమణారెడ్డి, నెంబర్ పాఠశాల హెచ్ఎం రంగారావు, మండల శానిటేషన్ కోఆర్డినేటర్ ప్రకాష్, నెంబర్-2 పాఠశాల హెచ్ఎం కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పాలంగిలో వాహనాల తనిఖీ

ఉండ్రాజవరం : లైసెన్సులు లేనివారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కె. గంగాధరరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పాలంగిలో ఉండ్రాజవరం- తణుకు ఆర్అండ్‌బీ రోడ్డులో ఎస్ఐ గంగాధర్ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ప్రతీ వాహనదారుడు తమ లైసెన్సులను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. వాహనాలకు లైసెన్సులు లేనివారికి జరి మా నాలు విధించారు.



ఆ రోడ్డులో ప్రయాణమా.. నరకమే..

గోతులమయమైన చాగల్లు ఆర్అండ్బీ రోడ్డు

నిడదవోలు : రహదారులు మృత్యుమార్గాలై ప్రమాదాలకు నిలయాలు అవుతున్నాయి. రోడ్లు, భవనాల శాఖకు చెందిన ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వ కారణం అన్నట్టు గోతుల మయంగా కనిపిస్తున్నాయి. నిడదవోలు పట్టణంలోని గణేష్చౌక్ నుంచి చాగల్లు వెళ్ళే రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్డు పెద్దపెద్ద గోతులు పడి రహదారి అధ్వాన్నమైనా అధికారులకు మాత్రం కనిపించడం లేదు. ప్రతినిత్యం ఏదో ఒక ప్రమాదం జరిగి ఎవరో ఒకరు గాయాలపాలవుతున్నా స్పందించే నాధుడే లేడు. ప్రతినిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గం ప్రమాదాలకు నిలయంగా మారింది. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ మార్గం గుండానే ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.





నిడదవోలు -చాగల్లు దారిలో గోతులమయమైన ఆర్అండ్బీ రోడ్డు

తక్షణం మరమ్మతులు చేయించాలి

మద్దుకూరి రాధాకృష్ణ, స్థానికుడు



ఈ మార్గం పెద్ద పెద్ద గోతులతో రాకపోకలకు ఎంతో ఇబ్బందికరంగా ఉంది. దీనికి తోడు భారీ వాహనాల రాక పోకలతో మరింత ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ గోతులలో నీళ్ళు నిండి మోటారు సైకిల్పై ప్రయాణించే వారికి గోతుల లోతులు తెలియక గోతుల్లో పడి ప్రమాదాల భారిన పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణం ఈ రోడ్లకు మరమ్మతులు చేయించాలి.

ఈ రోడ్డులో ప్రయాణమంటే హడల్

గాజుల రంగారావు, స్థానికుడు



చాగల్లు వెళ్ళే రోడ్డు పేరు చెపితేనే ప్రజలు హడలిపోయేంతగా భారీ వాహనాల రాకపోకలు ఉంటాయి. మోటారు సైకిల్పై ప్రయాణించాలంటేనే ఈ మార్గంలో ఒళ్ళు దగ్గర పెట్టుకుని వెళ్లాలి. అలాంటిది ఈ మార్గం అంతా గోతుల మయమై మోటారు సైకిళ్ళకే కాదు పెద్దపెద్ద వాహనాలు సైతం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా ఉంది. అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టకపోతే ప్రమాదాలకు కారణమైన వారు అవుతారు.

మీజిల్స్,రూబెల్లా వ్యాధులను తరిమికొట్టండి

పురుషోత్తపల్లి (నిడదవోలు రూరల్) : ప్రాణాంతకమైన మీజిల్స్ రూబెల్లా వ్యాధులను వ్యాక్సిన్తో తరిమికొట్టవచ్చునని ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి అన్నారు. మార్కొంటపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పురుషోత్తపల్లి లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో పురుషోత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్పై వివరించారు. సుబ్బలక్ష్మి మాట్లాడుతు రుబెల్లా ద్వారా పుట్టుకతో సంక్రమించే నీటికాసులు, శుక్లం, బుద్ధిమాధ్యం, వినికిడిలోపం, గుండె సంబంధిత జబ్బులు కలిగిన పిల్లలు జన్మిస్తాధ్నారు. ఎంపీహెచ్ఈవో విల్సన్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసుగల ప్రతీఒక్కరూ ఆరోగ్య సిబ్బంది ఉచితంగా వేసే మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ను వేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తపల్లి లయన్స్క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పూర్ణచంద్రరావు, నరేష్, కోశాధికారి కృష్ణ , బండి వెంకటేశ్వరరావు, కేవీ రమేష్, కాశీవిశ్వనాద్, శివన్నారయణ, ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎంఆర్ వ్యాక్సిన్పై వివరిస్తున్న హెచ్ఎం సుబ్బలక్ష్మి



గోపికలు, శ్రీకృష్ణుల వేషదారణలో విద్యార్థులు

రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

నిడదవోలు : పండగలలోని ఔన్నత్యాలను విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజెప్పేందుకే అన్ని పండుగలను నిర్వహిస్తున్నామని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.పద్మజారాణి అన్నారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.పద్మజారాణి మాట్లాడుతూ పండుగలు మన భారతీయ సంస్కృతికి అద్దం పడతాయని, సత్ప్రవర్తన విలువలకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణ వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు మదనగోపాలస్వామి ఆలయంలో వేదసభ

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని మదనగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి గాయత్రి వేద శాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో చిట్టావూరి శ్రీరామశర్మ అధ్యక్షతన వేద విద్వత్ సభ జరుగనుందని గాయత్రి వేద శాస్త్ర పరిషత్ అధ్యక్షుడు యీావని వెంకట రామబ్రహ్మం తెలిపారు. ఈ సభలో వేదశాస్త్ర అభిమానులు, ఆస్తిక మహాశయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

నేడు ఉచిత హోమియో వైద్య శిబిరం

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని రోటరీ ఆడిటోరియమ్లో 12వ తేదీ శనివారం రాజమ్రండి డాక్టర్ అల్లూ రామలింగయ్య హోమియోపతి వైద్య కళాశాల వైద్యులచే ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నిడదవోలు పట్టణ, మండల ప్రజలే ఈ వైద్య శిబిరం సద్వినియోగపర్చుకోవాలని అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి శిరపరపు భద్రం ఆర్థిక సహకారం అందిస్తుండగా ముఖ్య అతిధిగా విద్యుత్ శాఖ డివిజినల్ ఇంజనీర్ తిలక్ హాజరు కానున్నారని అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అనూష

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని వెలగపూడి దుర్గాంబ మహిళా కళాశాల విద్యార్థిని డి.అనూష తాడేపల్లిగూడెంలో జరిగిన అథ్లెటిక్ అసోసియేషన్ సౌత్ జోన్ అంతర జిల్లా సెలక్షన్స్లో 100 మీటర్లు, 200 మీటర్లులో ప్రథమస్థానం సాధించిందని ఈనెల 19వ తేదీన ప్రొద్దుటూరులో జరిగే స్టేట్ జోన్ టోర్నమెంట్కు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సత్తి బాపిరెడ్డి తెలిపారు. డి.అనూషను కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.



ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

కోట సత్తెమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

నిడదవోలు : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని కోటసత్తెమ్మ ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు.ప్రత్యేక పుష్పాలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నెల 18వ తేదీ శుక్రవారం ముత్తయిదువులచే ఆలయ ఆవరణలో సామూహిక వరలక్ష్మివ్రతం నిర్వహిస్తున్నామని పూజల్లో పాల్గొనేవారు దేవస్తానం కౌంటరులో రశీదు పొందాలని ఆలయ కార్యనిర్వహణాధికారిణి పాతూరి లోకేశ్వరి తెలిపారు.

పేకాట రాయుళ్ళ అరెస్టు

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని ఓవర్బ్రిడ్జి డౌన్లో ఉన్న లారీ ఆఫీసులో పేకాడుతున్న వల్లూరి కృష్ణ నాగ దుర్గారావు, గిరాటి సతీష్, ఆకునూరి ప్రభు, కనపర్తి ప్రభుదేవ్లను అరెస్టు చేసినట్టు పట్టణ ఎస్సై జి.సతీష్ తెలిపారు. వారి వద్ద నుంచి పదమూడు వేల నూట డబ్బై రూపాయలను స్వాధీనం చేసుకుని, వారిని కోర్టుకు హాజరు పరిచినట్టు ఎస్ఐ తెలిపారు.



నిడదవోలులో కురుస్తున్న భారీవర్షానికి పెట్రోల్ బంక్లోనే నిలిచి ఉన్న వాహనదారులు

ఉదయం ఎండమంట.. సాయంత్రం భారీ వర్షం

నిడదవోలు : వాతావరణం విచిత్రంగా ఉంటోంది.. ఏ కాలమో కూడా తెలియని పరిస్థితి .. ఒక గంట ముందు వరకు వేసవిని తలపించేలా తీవ్ర ఉక్కపోత.. ఎండ వేడిమి.. గంట తరువాత భారీ వర్షం.. శుక్రవారం నిడదవోలు పట్టణంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేసవిని తలపించేలా ఎండ..సాయంత్రం ఒక్కసారిగా ఆకాశమంతా కారుమబ్బులు కమ్ముకుని భారీ వర్షంతో పట్టణాన్ని ముంచేసింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి వ్యాపారులు వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పట్టణంలోని పల్లపు ప్రాంతాలు వర్షం నీటితో జలమయమయ్యాయి. పట్టణంలోని ప్రధాన రహదారలు వర్షం నీటితో నిండిపోయాయి. డ్రైన్లు పొంగిపొర్లాయి.



తిమ్మరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆంజనేయులు

విద్యార్థులకు బెల్టులు, టైలు వితరణ

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) : సామాజిక సేవా కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు భాగస్వామ్యం కావడం ఎంతో అభినందనీయమని మండల అభివృద్ధి అధి కారి అబ్బిరి ఆంజనేయులు అన్నారు. నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం ఎంపీ ప్రాథమికోన్నత పాఠశాల్లో విద్యా ర్థులకు రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో రొటేరియన్ వెంకటకృష్ణ, పల్లారావు ఆర్థిక సహాకారంతో 250 మంది విద్యార్థులకు టైలు, బెల్టులను పంపిణీ చేశారు. ఆంజ నేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎక్కువ తక్కువ అనే భావన లేకుండా ఉండేందుకే ప్రభుత్వం ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తుందన్నారు.

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	లై
గణపతి	నేనే రాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక



ప్రజాసేవ



రూ. 6 కోట్లతో

సిమెంట్ రోడ్లు వేయించాం

కేవీ రంగారావు
సర్పంచ్, యర్రంశెట్టివారి పాలెం

'యర్రంశెట్టివారి పాలెం పంచాయతీలో సిమెంట్ రోడ్లు విస్తారంగా నిర్మించాం. మొత్తం రూ. 6 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించాం. చవాకుల దళిత పేటకు రూ. 1.4 కోట్లతో రోడ్లు నిర్మించాం. సుమారు రూ. 3 కోట్లతో ఎన్టీఆర్ సుజల ధార పథకం అమలు చేశాం. గ్రామస్థుల తాగునీటి అవసరాలు తీర్చాం. ఇంకా గ్రామంలో 6,462 మీటర్ల రోడ్లు వేయాల్సి ఉంది. దీనికి 3 కోట్ల 20లక్షల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేయించి ఎమ్మెల్యేకు అందజేశాం.'

● నరసాపురం అర్బన్



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం : 99854 08990
,, రూరల్ : 80087 07494
నరసాపురం అర్బన్ : 9491018919
మొగల్తూరు : 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :
అన్నపూర్ణ — నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి — జయ జానకీ నాయక
కనకదుర్గ — లై

మొగల్తూరు :
శ్రీదేవి జానకి — ఫిదా
శ్రీదేవి జానకి మినీ — గౌతమ్‌నంద

వరుస సెలవుల సందడి



రైల్వేస్టేషన్‌లో బారులు తీరిన ప్రయాణికులు

కిటకిటలాడిన బస్టాండ్, రైల్వే స్టేషన్లు

నరసాపురం : వరుసగా నాలుగు రోజుల పాటు సెలవు దినాలు రావడంతో శుక్రవారం బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల సందడి నెలకొంది. కళాశాల విద్యార్థుల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారితో స్టేషన్లు కిటకిటలాడాయి. పండుగలు లేకపోయినప్పటికీ శనివారం నుంచి వరుసగా నాలుగు రోజులు సెలవులొచ్చాయి. రెండో శనివారం రావడంతో ప్రభుత్వ కార్యాలయాలతోపాటు స్కూళ్లు, కళాశాలకు కూడా సెలవు వచ్చింది. ఇక సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం. దీంతో మరో రెండు రోజులు అదనంగా కలిశాయి. దూర ప్రాంతాల నుంచి చదువు కోసం వచ్చిన విద్యార్థులు ఇంటిముఖం పట్టారు. ఇటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు పిల్లలకు సెలవులు కావడంతో హాలిడే టూర్లకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ముందుగా రిజర్వేషన్ చేయించుకున్నారు. ఎక్కువ మంది తిరుపతి, షిర్డీ యాత్రలకు బయలుదేరారు. మరికొందరు పెళ్ళిళ్ల ముహూర్తాలు ఉండడంతో కుటుంబ సమేతంగా బయలుదేరారు. ఈ కారణంగా హైద్రాబాద్, విశాఖలకు వెళ్లే బస్సులు, రైళ్ళల్లో రద్దీ కనిపించింది. జిల్లా నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే హైద్రాబాద్, షిర్డీ, తిరుపతి, బెంగళూరు, సర్కార్, శేషాద్రి వంటి రైళ్లు కిటకిట లాడాయి. జనరల్ బోగీలు నిండుకున్నాయి. ఇటు బస్సులు కూడా ఫుల్ అయ్యాయి.

బహిరంగ మలవిసర్జన నిర్మూలపై అవగాహన ర్యాలీ

నరసాపురం టౌన్ : బహిరంగ మల విసర్జన నిర్మూలనపై పట్టణంలోని లెనిన్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణ మాట్లాడుతూ బహిరంగ విసర్జన చేయడం వల్ల అనేక రోగాల బారిన ప్రజలు పడతారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. మురుగునీరు రోడ్లపై నిల్వలేకుండా చూడాలన్నారు. స్కూల్ విద్యార్థులకు బహిరంగ విసర్జన నిర్మూలనపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 15న బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం గీతబాల, ఉపాధ్యాయులు అంజిబాబు, రామకృష్ణ, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్‌వీ శ్రీమన్నారాయణ, జె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

దివ్యాంగుల్లో మనోధైర్యం పెంచాలి

ఎక్సైజ్ ఎస్ఐ ఆనందకుమార్



దివ్యాంగులకు బహుమతులందించే కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ ఎస్ఐ ఆనందకుమార్, తదితరులు

నరసాపురం : దివ్యాంగులను అదరించడంతో పాటు వారిలో మనోధ్యైరాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎక్సైజ్ ఎస్ఐ అనందకుమార్ అన్నారు. స్వాతంత్ర దిన వేడుకల్లో భాగంగా పట్టణంలోని పీచుపాలెం కళ్యాణి మానసిక దివ్యాంగుల కేంద్రం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ చూపాలన్నారు. రాజ్యాంగం వారికి ప్రత్యేక హక్కులు కల్పించిందన్నారు.ఉద్యోగాల్లో రిజర్వేషన్ కేటాయించిందన్నారు. తల్లిదండ్రులు వారి చదువుల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. కౌన్సిలర్ కారిచర్ల ఈశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఓ వరంగా భావించాలన్నారు. అనంతరం పీచుపాలెం నుంచి పంజా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. దివ్యాంగులతో పాటు పీచుపాలెం స్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. సంస్థ కరస్పాండెంట్ నళినీదేవి, ప్రిన్సిపాల్ అల్లూరి బాబూరావు, పీచుపాలెం స్కూల్ హెచ్‌ఎం హాఫీజుల్లా పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు

240 మంది విద్యార్థులు

నరసాపురం టౌన్: స్వాతంత్ర దిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని వైఎన్ కళాశాల గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు అనూహ్య స్పందన లభించింది. స్కూల్, కళాశాలకు చెందిన మొత్తం 240 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 'గాంధీజీ-స్వచ్ఛభారత్' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగంలో ఈ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ పార్థసారథి, డాక్టర్ పీవీ సుబ్బారావు, డీఎన్ ప్రసాద్, సికిలి ప్రిన్సిపాల్ మీనాకుమారి పాల్గొన్నారు.



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



మొక్కలు నాటుతున్న సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ

వన సంరక్షణ అందరి బాధ్యత

సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ

నరసాపురం టౌన్ : వన సంరక్షణ బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ అన్నారు. శుక్రవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు ఆనందం, ఆరోగ్యం అందించాల్సిన బాధ్యత అందరిదన్నారు. దీనిలో భాగంగా మొక్కలను విరివిగా నాటాలన్నారు. మొక్కలు నాటితే సరిపోదని వాటి పరిరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఇందుకు దాతల ట్రీగార్డుల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు పెంపకాన్ని విద్యార్థులు ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. కార్యక్రమలంలో ట్రైనీ కలెక్టర్ జేవీ చైతన్య, కార్యాలయ ఏవో రాధిక, నారాయణ విద్యా సంస్థల పీఆర్వో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టేలర్ స్కూల్లో చిత్రలేఖనం పోటీలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని టేలర్ హైస్కూల్లో శుక్రవారం మండలస్థాయి సృజనాత్మక పోటీలు నిర్వహించారు. పట్టణ, మండలాలకు చెందిన విద్యార్థులు పలు పోటీల్లో పాల్గొన్నారు. చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఎంఈవో పుష్ప రాజ్యం మాట్లాడుతూ విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు స్వాతంత్ర్య దిన వేడుకల్లో బహుమతులు అందిస్తామన్నారు.

పోటీల్లో చిట్టవరం విద్యార్థినుల ప్రతిభ

చిట్టవరం (నరసాపురం అర్బన్) : మండలస్థాయిలో జరిగిన సృజనాత్మక కళల పోటీలు హైస్కూల్ స్థాయిలో పట్టణంలోని టేలర్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో చిట్టవరం ఉన్నత పాఠశాలకు చెందిన పోలిశెట్టి శ్రీరామదుర్గ వక్తృత్వంలో, చల్లా సౌదామణి చిత్రలేఖనంలో ప్రథమ స్థానం పొందారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను హెచ్‌ఎం పీఎన్‌వీ ప్రసాద్, స్వామినాయుడు అభినందించారు.



ఉట్టి కొడుతున్న స్కూల్ విద్యార్థులు

రవీంద్రభారతిలో

కృష్ణాష్టమి వేడుకలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని రవీంద్రభారతి స్కూల్లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కృష్టుడు, గోపికల అలంకరణలు చేశారు. కొందరు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేశారు. పండుగ రోజున నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత ఉట్టి కొట్టించారు. ప్రిన్సిపాల్ ఓగ్గా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సేవ



రైతులకు సబ్సిడీపై యంత్రాలు

**తాళ్లూరి సత్యశ్రీనివాస్, అధ్యక్షులు,
సహకార పరపతి సంఘం, యలమంచిలి**

"యలమంచిలి సహకార పరపతి సంఘం ద్వారా సార్వా పంట పండించే రైతులకు సబ్సిడీపై పురుగు మందులు, ఎరువులు అందజేస్తున్నాం. పరపతి సంఘం ద్వారా రైతులకు పంటలు పండిచుకోవడానికి అవసరమైన రుణాలు అందజేస్తున్నాం. ప్రతీ రైతు పంటల బీమా పథకంలో నమోదు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. అదేవిధంగా సబ్సిడీలపై వరికోత యంత్రాలు,వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నాం. రైతు గ్రూపులకు సబ్సిడీపై వరికోత యంత్రాలు, వాహనాలు అందజేస్తున్నాం సద్వినియోగం చేసుకోవాలి.."

● యలమంచిలి

విద్యార్థులకు కళాశాల ఫీజు చెల్లింపు

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు సహకార జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఏడుగురు పేద విద్యార్థులకు గ్రామానికి చెందిన సన్నిధిరాజు శివ సుబ్రహ్మణ్యం రూ.25వేలు ఫీజు చెల్లించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో శివ మాట్లాడుతూ తనకు వచ్చే ఆదాయంలో కొంత పేద విద్యార్థులకు సహాయం అందిస్తున్నానని చెప్పారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో 100 మొక్కలను నాటించారు. కళాశాల చైర్మన్ పి.రామసూర్యనారాయణ రాజు, ప్రిన్సిపాల్ ఎ.శివాజీరాజు, ఉపాధ్యక్షుడు టి.ప్రకాశం, పాలకవర్గ సభ్యులు వి.మురళీకృష్ణంరాజు,వి రామకృష్ణంరాజు, సన్నిధిరాజు సూర్యనారాయణ మూర్తి, ఎస్.పవన్ కుమార్, పి.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	దర్శకుడు
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి



ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ

కనకదుర్గమ్మకు సామూహిక పూజలు

పాలకొల్లు అర్బన్ : యడ్లబజారులోని శ్రీకనక దుర్గమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సుమారు 400 మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కొత్తలంక యర్రయ్య శర్మ, వెంకట రమణ, శివ తదితరులు పూజలను జరిపించారు. అనంతరం భక్తుల సహకారంతో సుమారు 1500 మందికి అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎం.రమణమ్మ, ట్రస్టీలు, ఆలయ సిబ్బంది సి.హెచ్.రాంబాబు, అన్నవరం భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక షావుకారు పేటలోని శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి, ముఖదారమ్మ అమ్మవారికి, మావూరమ్మ అమ్మవారికి శ్రావణ శుక్రవార పూజలు నిర్వహించారు.

రవీంద్ర భారతిలో కృష్ణాష్టమి వేడుక

పాలకొల్లు అర్బన్ : రవీంద్రభారతీ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు.కార్యక్రమంలో శ్రీకృష్ణుని బాల్యంపై నృత్యాలు చేశారు. ఉట్టి కొట్టించడం, గొల్లభామల నర్తనలు, వంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఆటపాటలతో ఆకట్టుకున్నారు. స్నేహానికి కృష్ణుడు, కుచేలుడు నిదర్శనంగా నిలుస్తారని వారి జీవితగాధను ప్రిన్సిపాల్ డి.సుభాషిణి వివరించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అటుకుల ప్రసాదాన్ని అందించారు.కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉట్టికొట్టే ఆటలో పాల్గొన్న చిన్నారులు

విద్యార్థులకు చదరంగం పోటీలు

పాలకొల్లు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మునిసిపల్ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చదరంగం పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో బాల, బాలికలకు విడివిగా పోటీలు జరిపారు. ప్రథమ స్థానంలో ఎంఎంకేఎన్ఎం హైస్కూల్ విద్యార్థి కె.నాగ గణేష్, ద్వితీయ స్థానంలో పీఎల్కే స్కూల్ విద్యార్థి వి.పవన్ చందు, తృతీయ స్థానంలో ఎంఎంకేఎన్ఎం విద్యార్థి కె.ధనుష్, బాలికల విభాగంలో గరల్స్ హైస్కూల్ విద్యార్థిని డి.సుష్మాసోనియా, ద్వితీయస్థానం ఎన్ వాసంతి, తృతీయ స్థానం టి.స్వాతి సాధించారు. పోటీలకు న్యాయ నిర్ణేత గా డి.సురేష్ వ్యవహరించారు. విజేతలకు 15న జరిగే కార్యక్రమంలో బహుమతులు అందిస్తామని సంఘ నాయకులు లక్కోజు సత్తిబాబు, గొల్లి ప్రసాద్, కలిశెట్టి మోహన్, వరదా శేషు తెలిపారు.

ఉపాధ్యాయుడిపై దాడి అమానుషం

పాలకొల్లు రూరల్ : ఉపాధ్యాయుడిపై కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడటం దారుణమని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పాలకొల్లులో నిర్వహించిన సమితి నాయకుడు పోలిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ యలమంచిలి మండలం శిరగాలపల్లికి చెందిన కాపా శ్రీనివాస్‌పై సరిహద్దు విషయంలో ఒక వ్యక్తి దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. మరో నాయకుడు పిట్టా నవరత్నం మాట్లాడుతూ సంఘటన జరిగి ఐదు రోజులు కావస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేయాలన్నారు. లేదంటే జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమితి నాయకులు పి.నాగరాజు, బి.మాణిక్యాలరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డితో 42వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు.. - పాలకొల్లు



ర్యాలీలో పాల్గొన్న మానసిక దివ్యాంగులు

మానసిక దివ్యాంగులతో శాంతి ర్యాలీ

పాలకొల్లు : ప్రపంచ శాంతికి సమైక్యంగా కృషి చేద్దామంటూ అంజలీ మానసిక దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులు శుక్రవారం పట్టణంలో జాతీయ నాయకుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా చేపట్టిన ఈర్యాలీని ఎంఈవో ముదునూరి రంగరాజు ప్రారంభించారు. మానసిక వికలాంగుల ర్యాలీకి ఏవిధమైన అవాంతరాలు రాకుండా పట్టణ పోలీసులు ఏర్పాట్లు చేశారు. వ్యాపార సంస్థల వారు బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు అందించి సహకరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ విడివి ప్రసాదరావు, కోఆర్డినేటర్ సి.హెచ్.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకా

పాలకొల్లు : 9 నెలలు నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని క్లబ్ అధ్యక్షుడు లయన్ దేవత నాగరవికుమార్, పీఆర్‌వో సొలస రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సీన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేశారు. అనంతరం విద్యార్థులకు క్లబ్ సభ్యులు స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.వి.నర్శింహం, కోశాధికారి డాక్టర్ కె.జయభారత రెడ్డి, రీజియన్ చైర్మన్ ఆర్ఎన్‌విఆర్ ప్రవీణ్ భాను, జోన్ చైర్మన్ కొమ్ముల మురళీ కృష్ణ, మాజీ అధ్యక్షుడు బొండాడ వెంకట మోహతాజీ గుప్త, శ్రిఖాకొల్లు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ ఆధ్వర్యంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఆకట్టుకున్న పోస్టల్ స్టాంపుల ప్రదర్శన

పాలకొల్లు అర్బన్ :పోస్టల్ స్టాంపులపై నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించడానికి గానూ పోస్టల్ స్టాంపుల ప్రదర్శన ఏర్పాటు చేశామని భీమవరం పోస్టల్ సూపరింటెండెంట్ కె.మునిరామయ్య తెలిపారు. హెడ్ పోస్టాఫీసులో శుక్రవారం పోస్టల్ స్టాంపుల ప్రదర్శనను మునిరామయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ మాస్టర్ ఆఫ్ జనరల్ రాధికా చక్రవర్తి ఆదేశాల మేరకు స్టాంపుల ప్రదర్శన ఏర్పాటు చేశామని, ఇటువంటి ప్రదర్శనలు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని మునిరామయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌పీ ఎస్ఆర్‌కేహెచ్ ప్రసాద్, స్థానిక హెడ్ పోస్టు మాస్టర్ టీజీ ప్రసూన మాట్లాడుతూ పట్టణానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి కారుమూరి సూర్యనారాయణ 1964 నుంచి వచ్చిన వివిధ రకాల స్టాంపుల కలెక్షన్‌ను ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. దీనిలో పోస్టల్ స్టాంపులతో పాటు కార్డులు, కవర్లు, ఇన్‌ల్యాండ్ లెటర్లు, ఎయిర్ మెయిల్ లెటర్స్ వంటివాటితో పాటుగా పలు కళాకారులు తయారు చేసిన బొమ్మలను ప్రదర్శించారు. 20 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

ఈ నెల 28 నుంచి ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

యలమంచిలి : 2017-18 సంవత్సరానికిగాను రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28వ తేదీ నుంచి ఆయా షెడ్యూల్ ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఆర్.సి.ఆనంద కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 28వ తేదీ ఉదయం 10గంటలకు వల్లూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో, మధ్యాహ్నం ఒంటి గంటకు దొడ్డిపట్ల ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో, 29న ఉదయం 10గంటలకు చించినాడ సిండికేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో, మధ్యాహ్నం 2 గంటలకు మేడపాడు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో, 30న ఉదయం 10గంటలకు భీమలాపురం ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో, ఒంటి గంటకు పాలకొల్లు ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో, 31న ఉదయం 10గంటలకు వైవీలంక ఎస్‌బీఐ బ్యాంక్, మధ్యాహ్నం ఒంటి గంటకు యలమంచిలి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ ఒకటిన ఉదయం 9గంటలకు యలమంచిలి జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్, మధ్యాహ్నం 2గంటలకు ఇలపకుర్రు యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న ఆయా బ్రాంచ్‌ల బ్యాంకుల సమయాలకు వెళ్లాలని ఎంపీడీ స్పష్టం చేశారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

పాలకొల్లు : ఎంఎంకేఎన్ఎం హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం విద్యాసామగ్రిని అందజేశారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొమ్ముల మురళీకృష్ణ కుమారుడు సంజయ్ పుట్టిన రోజు వేడుక సందర్భంగా ఎంఎంకెఎన్ఎం హైస్కూల్లో వీటిని పంచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దేవత రవి, పీఆర్‌వో సొలస రాంప్రసాద్, కెవి నరశింహం, డాక్టర్ కె.జయభారతరెడ్డి, ఆర్ఎన్‌విఆర్ ప్రవీణ్‌భానుతో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడుకు అభినందనలు

పాలకొల్లు : మానవతా నిలయంలో స్వచ్ఛ సమాజ్ ఆధ్వర్యంలో ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకయ్య నాయుడుకు సంఘ సభ్యులు శుక్రవారం అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.హెచ్. వెంకటేష్ వడయార్, ఎస్.భాస్కరరాజు మాట్లాడుతూ వెంకయ్య నాయుడు విద్యార్థి దశనుంచే అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ అసాధారణ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పప్పుల దుర్గేష్, పప్పుల పద్మావతి, ఎం.అప్పలరాజు, పి.రామకృష్ణ, వి.పాపారావు, వి.శ్రీను, బి.వి.రావు, సి.హెచ్.శేఖర్ పాల్గొన్నారు.

యూనిట్ పెడితేనే రుణాలు

ఈనెల 16 నుంచి 31 వరకు ఇంటర్వ్యూలు

జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.సూర్యారావు

థామస్ బ్రిడ్జి (నరసాపురం అర్బన్) : కార్పొరేషన్లు, స్వయం ఉపాధి కింద రుణాలు పొందాలనుకునే వారు ఖచ్చితంగా సంబంధిత యూనిట్‌ను నిర్దేశిత సమయంలోపు చూపాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.సూర్యారావు స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం యలమంచిలి, మొగల్తూరు, నరసాపురం మండలాల బ్యాంకర్లు, అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనిట్లు నెలకొల్పనివారి రుణాలు నిలిపివేస్తామన్నారు. వరి భూములు చేపల చెరువులుగా మార్చితే వారికి వ్యవసాయ రుణాలు కొనసాగించవద్దని, వారి వద్ద నుంచి రుణ బకాయిలు వసూలు చేయాలని బ్యాంకు మేనేజర్లకు ఆదేశించారు. జిల్లాలో కౌలు రైతులకు రూ. 220 కోట్ల రుణాలు అందజేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన కౌలుదారులకు మాత్రమే రుణాలు మంజూరు చేస్తారన్నారు. 2017- 18 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 16 నుంచి 31 వరకు రుణ మంజూరుకు సెలక్షన్ కమిటీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు.





బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ డి శ్రీనివాసరాజు, హాజరైన బ్యాంకు మేనేజర్లు, మండలాధికారులు

మూడు మండలాల బ్యాంకర్ల కన్వీనర్ డి. శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మాత్రమే రికవరీలు చేయాలన్నారు. రికవరీలకు మండల అధికారులతో సమన్వయం చేసుకుని టీమ్‌గా వెళ్లాలన్నారు. వ్యవసాయ రుణాలు పెండింగ్ పెట్టవద్దన్నారు. ఎంపీడీవో కన్నమనాయుడు మాట్లాడుతూ రికవరీలకు వెళ్లే సమయాల్లో సమయస్ఫూర్తి ఉండాలన్నారు. ఉదయం 8 లేదా సాయంత్రం 4 గంటలకు అయితే బకాయిదారుడు అందుబాటులో ఉంటాడన్నారు. దీనివల్ల బ్యాంకు, ఆఫీసు సమయాలు కూడా వృథాకావని తెలిపారు. యలమంచిలి, మొగల్తూరు ఎంపీడీవోలు ఆర్‌సీ ఆనందకుమార్, రమాదేవి మాట్లాడుతూ యూనిట్ లేకుండా రుణాలు ఇవ్వవద్దని, ఖచ్చితంగా యూనిట్ ప్రారంభానికి మండల సిబ్బందిని కూడా పిలవాలని సూచించారు. తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రికవరీలకు తాము సమయం కేటాయిస్తామన్నారు. సమావేశానికి మూడు మండలాల్లోని బ్యాంకుల మేనేజర్లు హాజరయ్యారు.



ప్రభుత్వాస్పత్రిలో స్వచ్ఛభారత్‌కు విచ్చేసిన విద్యార్థులు

స్వర్ణాంధ్ర విద్యార్థుల స్వచ్ఛభారత్

నరసాపురం టౌన్: పట్టణ, మండలంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిలో పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పీచుపాలెం, లక్ష్మణేశ్వరం గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిమూర్తులు మాట్లాడుతూ సమాజంలో మార్పులు తీసుకొచ్చేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసకుమార్, డైరెక్టర్లు కిరణ్, సతీష్, ప్రోగాం అధికారి జేసుప్రసాద్, కృపావరం తదితరులు పాల్గొన్నారు.



ఆగర్తిపాలెం మార్గంలో వంతెన ఆవశ్యకతను
ఎమ్మెల్యే మాధవ్‌కు తెలులుపుతున్న స్థానికులు

ప్రయాణ సమయం తగ్గడం కూడా అభివృద్ధే

ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు

సరిపల్లి (నరసాపురం అర్బన్) : గమ్యానికి చేరుకునే సమయం తగ్గడం కూడా అభివృద్ధిలో భాగమేనని నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. పిట్టావారి దళితపేట, అరుంధతి పేటల మీదుగా సరిపల్లి-ఆగర్తిపాలెంలకు నిర్మిస్తున్న రహదారిని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ రోడ్డును రూ. 3.20 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు త్వరితగతిన నిర్మించేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. చినమామిడిపల్లి డ్రెయిన్‌పై వంతెన శిథిలావస్థకు చేరిన విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ డ్రెయిన్‌పై యుద్ధప్రాతిపదికన తాత్కాలిక వంతెన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గత మూడేళ్లుగా రోడ్లు భవనాల శాఖలో రోడ్ల అభివృద్ధికి రూ. 120 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాయుడు శ్రీరాములు, కేదాసు యోగేంద్ర, మైలాబత్తుల బ్రహ్మన్న, కొట్టు పండు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

ఎంపీడీవో రమాదేవి

మొగల్తూరు : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు ఈనెల 16వ తేదీ నుంచి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని ఎంపీడీవో పి.రమాదేవి తెలిపారు. పలు కార్పొరేషన్‌ల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు విధిగా ఆధార్ కార్డులు తీసుకురావాలన్నారు. ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులను బయోమెట్రిక్ తీసుకుని ఇంటర్వ్యూ నిర్వహించి అదే రోజు మంజూరు పత్రాలు అందిస్తామన్నారు. 16వ తేదీన కాళీపట్నం గోదావరి గ్రామీణ బ్యాంకు, 17న పేరుపాలెం ఆంధ్రాబ్యాంకు, 18న మొగల్తూరు స్టేట్ బ్యాంకు, 19న మొగల్తూరు ఆంధ్రాబ్యాంకు, 21న ముత్యాలపల్లి కెనరాబ్యాంకు, 22న మొగల్తూరు డీసీసీబీ బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. బీసీలు 119 మంది, ఎస్సీలు 79 మంది, ఓసీ (కాపు కార్పొరేషన్) 300, ముస్లింలు ఒకరు, క్రిస్టియన్ కమ్యూనిటీ నుంచి 9 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మొగల్తూరు : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్టు ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు తెలిపారు. శుక్రవారం ముత్యాలపల్లి ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో విద్యాబోధన అందించేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అర్హతకలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోదన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఫలితాలు సాధించాలనారు. కార్యక్రమంలో సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ఎంపీటీసీ బందన మహాలక్ష్మణరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ రాయుడు శ్రీరాములు, స్థానిక టీడీపీ నాయకులు పాలా రాంబాబు, నాగిడి రాంబాబు, వేంద్ర



ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌ను
ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

నాగరాజు, కొల్లాటి బాలకృష్ణ, పెంటయ్య, దొంగ శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లే-అవుట్ స్థలాన్ని పూర్తిస్థాయిలో పూడుస్తాం



కాలనీ మట్టి లెవెలింగ్ పనులు పరిశీలిస్తున్న
ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ రామరాజు

మొగల్తూరు : ఇందిరమ్మ లే-అవుట్ స్థలాన్ని పూర్తిస్థాయిలో లెవెలింగ్ పనులు పూర్తి చేస్తామని పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు తెలిపారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలోని నాగదేవత ఆలయం వెనుక గల ఇందిరమ్మ లే-అవుట్ స్థలాన్ని డ్రెయినేజీ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పూడిక పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొగల్తూరులో పేదలకు కేటాయించిన స్థలం పూర్తిగా వ్యవసాయభూమి కావడంతో రోడ్డుతో సమాంతరంగా పూడ్చాలని సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ ఆదేశించారన్నారు. మొగల్తూరులోని కోనాయికోడు డ్రెయిన్ తవ్విన మట్టితో పూడ్చాల్సి ఉండగా ఆ మట్టి పూడికకు చాలలేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి మట్టి తెచ్చి పూర్తిస్థాయిలో పూడుస్తున్నామన్నారు. నీరు-చెట్టు కార్యక్రమంలో చేపట్టిన పూడిక పనులు కేవలం రెండు ఎకరాల్లోనే చేస్తున్నామన్నారు. లే-అవుట్ స్థలం 4.60 ఎకరాలు కావడంతో స్థలంలో ఉన్న తాటిచెట్లు తొలగించి పూడిక చేసేందుకు డ్రెయినేజీ శాఖ నుంచి ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డ్రెయినేజీ సిబ్బంది వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



మానవహారం కార్యక్రమంలో మాట్లాడుతున్న
ఛైర్మన్ వల్లభు నారాయణమూర్తి

బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై అవగాహన

పాలకొల్లు అర్బన్ : బహిరంగ మలవిసర్జనను మాని, మరుగు దొడ్లను వినియోగించాలని మునిసిపల్ ఛైర్మన్ వల్లభు నారాయణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలో బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా మునిసిపల్ హైస్కూల్స్‌లో విద్యార్థినీ విద్యార్థులతో మునిసిపల్ కార్యాలయం నుంచి గాంధీ బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ ఎ.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, హైస్కూల్ హెచ్‌ఎంలు వై.ప్రభాకరశాస్త్రి, ఎ.ఎన్.వి.సత్యనారాయణ, బ్రహ్మాజీ, ఐ.కృష్ణారావు, ఆర్.విష్ణుమూర్తి, జాన్సీలక్ష్మీభాయ్ పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం

పాలకొల్లు రూరల్ : ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు త్వరితగతంగా పరిష్కారమవుతాయని ఎస్‌టీవో గారపాటి గోపాలరావు అన్నారు. ఏపీ సీపీఎస్‌ఈఏ పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల సమావేశం శుక్రవారం సెక్రటరీ టి మధుసూదనరెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎస్‌టీవో గోపాలరావు మాట్లాడుతూ కలిసికట్టుగా ఉద్యమిస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్‌ఈఏ రూపొందించిన పుస్తకాన్ని గోపాలరావు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎస్‌ఏ, ఏపా ఎన్‌జీవోల సంఘాల తరపు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎస్‌టీవో దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి తాను కృషిచేస్తానని గోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్‌ఈఏ గౌరవాధ్యక్షుడిగా ఆర్.భవానీ ప్రసాద్, అధ్యక్షుడు పి.రాంజీ అంబేద్కర్, సెక్రటరీ టి.మధుసూధనరెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ఎపిసిపిఎస్ఇఎ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌టిఓ గోపాలరావు



ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

జీలుగుమిల్లి : మండలంలో పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీవరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. జీలుగుమిల్లిలో శ్రీజగాంబ అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వంకవారిగూడెంలో వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో విద్యార్థినులతో సామూహిక శ్రావణ వ్రతాల్ని అర్చకులు ఎం.సుబ్రమహ్మణ్యం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో వి.జనార్దనరావు పాల్గొన్నారు.

ప్రజా సేవ



రూ.50 లక్షలతో గ్రామాభివృద్ధి

పారేపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ, కొయ్యలగూడెం

“ రూ.50 లక్షలతో బయ్యన్నగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఇంకా మరిన్ని నిధుల కోసం ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వ దృష్టికి పంపాం. గ్రామంలోని నీరు-చెట్టు పథకం నిధులతోపాటు ఐటీసీ నిధులు రూ.55 లక్షలతో చెరువులు అభివృద్ధి చేపట్టాం. ఉపాధి, మార్కెట్ నిధులు రూ.20 లక్షలతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశాం. ఈ రోడ్ల వల్ల పుంత రోడ్లు మెరుగుపడ్డాయి. ఇంకా మరింత అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తున్నా. తాగునీటి ట్యాంకులు కూడా నిర్మించాం. ”

● కొయ్యలగూడెం

దొరమామిడిలో ఉచిత వైద్యశిబిరం

బుట్టాయగూడెం : దొరమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో భీమవరానికి చెందిన వర్మ హాస్పటల్, తణుకుకు చెందిన యాపిల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు బికెజి.రాజు, రషీద్ అహ్మద్, రామచంద్రరావు రోగులకు ఈసిజీ, షుగర్ జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అధికారి డాక్టర్ బి. అవినాష్, మేనేజర్ డి.రాంబాబు, డీటీఎల్ జి.శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు.

మలాథియాన్ స్ప్రేయింగ్

పోలవరం : పోలవరం ఏజెన్సీలో రెండవ విడత మలాథియాన్ స్ప్రేయింగ్ పనులు నిర్వహించారు. వింజరం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న తానాలగుంట, బండారుగూడెం, తోటగోంది, వింజరం గ్రామాల్లో స్ప్రేయింగ్ నిర్వహించారు. వైద్యాధికారి పి.నవీన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం.వెంకటేశ్వరరావులు గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో విషపు దోమలు ప్రబలే అవకాశం ఉందని, గృహాల చుట్టూ స్ప్రేయింగ్ చేయించుకుంటే వాటిని నివారించవచ్చునన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పోలవరం : పోలవరం ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవంటూ సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి వెంకట్రావు ఆధ్వర్యంలో పోలవరం ఆటో యూనియన్ ప్రతినిధులతో కలిసి ధర్నా చేపట్టారు. దేశంలోనే పేరుగాంచిన పోలవరం బస్టాండ్‌లో కనీసం మరుగుదొడ్లు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

మొక్కలు నాటడం అలవాటుగా మారాలి

వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరరావు



గిరిజన ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటుతున్న వైస్ ఎంపీపీ

బుట్టాయగూడెం : విద్యార్థి దశ నుంచే మొక్కలను నాటడాన్ని అలవాటు చేసుకోవాలని వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరావు విద్యార్థినులకు సూచించారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కన్నాపురం అటవీ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డికోపల్లె గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆటలు, పాటలు, చదువుతోపాటు మొక్కలపై చిన్నారులు మక్కువ పెంచుకోవాలన్నారు. పచ్చదనాన్ని ఎంతగా కాపాడితే అది మానవాళిని అంతలా రక్షిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలకు పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ చూపేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎస్.షాహెన్‌షా, ఎఫ్‌బీవో కె.రాంబాబు, హెచ్‌ఎం జె.మంగాయమ్మ, వనసేవక్ ఎన్.యోహాను, విఎస్‌ఎస్ ప్రెసిడెంట్ టి.నాగేశ్వరావు, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులకు పచ్చదనంపై డిబేట్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

● పండ్ల మొక్కలు పంపిణీ..

డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కామయ్యకుంట, బండార్లగూడెం, లంకపల్లి గ్రామాల్లో గిరిజన కుటుంబాలకు సపోట, పనస, మామిడి, నిమ్మ రకాల పండ్ల మొక్కలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలను పెంచాలన్నారు. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో మొక్కలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొట్టుం కన్నయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మొట్టుం రమణ, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు భూమిపూజ



బంధంచర్లలో డంపింగ్ యార్డుకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ

టి.నర్సాపురం :మండలంలోని రాజుపోతేపల్లి, బంధంచర్ల గ్రామాల్లో డంపింగ్ యార్డులకు జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని అప్పలరాజుగూడెం, టి.నర్సాపురం పంచాయతీల్లో డంపింగ్ యార్డు నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. డంపింగ్ యార్డుల వల్ల చెత్తను సేకరించి, తడి, పొడిచెత్తలుగా విడదీసి వాటి నుంచి రైతులు ఉపయోగించే వర్మికంపోస్టు ఎరువులను తయారు చేస్తారన్నారు. దీనివల్ల గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు, ఈచెత్త నుంచి తయారు చేసే ఎరువు రైతులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పిన్నమనేని మధు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు ఘంటా సతీష్, మాధవరావు, ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి, ఆర్ఐ దుర్గా ప్రసాద్, ఆచంట కుటుంబరావు, సిద్దా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం పెంచాలి : రైతుల వినతి

టి.నర్సాపురం :చింతలపూడి ఎత్తిపోతల పథకం సబ్ కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ల్యాండ్ ఎక్విజిషన్ డీటీ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవార్డు ఎంక్వయిరీ నిర్వహించారు. టి.నర్సాపురం, తెడ్లం, బొర్రంపాలెం గ్రామాలకు చెందిన సుమారు 60మంది రైతులకు చెందిన 20.70 సెంట్లు భూమికి ఎంక్వయిరీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం సేకరించిన భూమి రికార్డులు వాస్తవంగా తమ భూమి కోల్పోతున్న సర్వే నెంబర్లకు వ్యత్యాసం ఉందని, మరలా ఎంక్వయిరీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు తమకు ప్రకటించిన నష్టపరిహారం సరైంది కాదని, ఎకరానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు షరీఫ్, రామ్‌నాథ్, టి.నర్సాపురం వీఆర్వో ఖాదర్, తెడ్లం వీఆర్వో బాలస్వామి పాల్గొన్నారు.



టి.నర్సాపురంలో అవార్డు ఎంక్వయిరీ నిర్వహిస్తున్న దృశ్యం

వివాదాస్పదంగా మారిన డంపింగ్ యార్డు స్థలం

టి.నర్సాపురం : బంధంచర్లలో డంపింగ్ యార్డు నిర్మాణం వివాదాస్పదంగా మారింది. గ్రామంలోని రెవెన్యూ అధికారులు సూచించిన భూమిలో అధికారులతో కలిసి శుక్రవారం జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు శంకుస్థాపన చేశారు. అయితే అదే భూమి తమకు రెవెన్యూ అధికారులు లోగడ పట్టాలు ఇచ్చారని కొందరు రైతులు అదే స్థలంలో జీడి మామిడి మొక్కలు నాటారు. దీంతో వివాదాస్పదమైంది. వివరాల్లోకి వెళ్తే బంధంచర్ల రెవెన్యూలో ఆర్ఎస్ నెం.1/13లో ఎకరం 51 సెంట్లులో ఉన్న ప్రభుత్వ భూమిలో 10 సెంట్ల స్థలాన్ని డంపింగ్ యార్డు స్థల సేకరణ చేపట్టి రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయతీకి అప్పగించారు. 1995లో రాచప్రోలు మరియమ్మకు సర్వేనెం. 1/8లో 3ఎకరాల 9సెంట్లు ప్రభుత్వం వారు డి నమూనా పట్టాలు ఇచ్చారని, తమ స్వాధీనంలో ఆ భూమి ఉందని, ఆమెమరణం అనంతరం కుమారులు ఆశీర్వాదం, మోహన్‌రావు, ఏసులు పంచుకున్నట్టు తెలిపారు. తమ భూమిని అధికారులు అన్యాయంగా తీసుకున్నారని, తమ భూమిలో డంపింగ్‌యార్డు ఎలా నిర్మిస్తారని వారు వాపోయారు. డంపింగ్ యార్డు వేరే చోటకి మార్చి న్యాయం చేయాలని తమ భూమిని తమకే అప్పగించాలని, లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ భూమివివాదంపై వీఆర్వో వాసును వివరణ కోరగా డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టిన భూమి వారిది కాదని, వారికి ఇచ్చిన భూమికి ఈ నెంబర్‌కు సంబంధం లేదని తెలిపారు.



పోలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

● బహిరంగ మల విసర్జన విడనాడాలి

పోలవరం : స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖాధికారులు పోలవరంలో ర్యాలీ నిర్వహించారు. ఏఈ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో మల విసర్జన నివారణ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 9 నుంచి 15 వతేదీ వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానికి తోడు బహిరంగ మల విసర్జనకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి నిర్మించుకునే విధంగా పూర్తి ఆర్థిక సహకారం అందిస్తుందని అందరూ వినియోగించుకోవాలన్నారు.

● పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక నిధులు

కొయ్యలగూడెం : గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని బయ్యన్నగూడెంలో రూ.7.50లక్షలతో నిర్మిస్తున్న డంపింగ్ యార్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేసేవారని, చెత్త వల్ల ప్రజలకు ఎన్నో అనారోగ్యాల పాలవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామంలోని చెత్త అంతా ఆ డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. డంపింగ్ యార్డు ద్వారా సేంద్రియ ఎరువులు కూడా తయారు చేసుకుని పంచాయతీకి ఆదాయాన్ని పెంచుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని అన్ని గ్రామపంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీను, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

● పాఠశాలలకు హ్యాండ్ మైక్ అందజేత

టి.నర్సాపురం : మండలంలోని తెడ్లం ఆర్‌సీఎం పాఠశాలకు గ్రామానికి చెందిన టిఎస్ఎల్ హెచ్‌ఎం.ప్రసాద్ రూ.10వేలు విలువ చేసే హ్యాండ్‌మైక్‌ను ఎంఈవో టి.రామ్మూర్తి చేతుల మీదుగా అందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సభలు, సమావేశాలు జరుగుతున్న సమయాల్లో వక్తలు ప్రసంగాలను విద్యార్థులకు స్పష్టంగా వినిపించేందుకు ఈ హ్యాండ్ మైక్ ఉపకరిస్తుందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.అన్నపూర్ణ, పాఠశాల సిబ్బంది మైక్‌ను బహూకరించిన ప్రసాద్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు శ్యాంపట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

● శిక్షణ పూర్తయిన యువతకు సర్టిఫికెట్లు

పోలవరం : ఐటీడీఏ ఆధ్వర్యంలో న్యాక్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన యువకులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందించారు. ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతకు భృతి విద్యలో భాగంగా వెల్డింగ్, బార్ బిల్డింగ్, తాపీ పనిపై పలువురు యువకులకు రెండు బ్యాచ్‌ల్లో శిక్షణ అందించారు. వారందరికీ శుక్రవారం సర్టిఫికెట్లు అందించారు.

● జీవో నెం.3 ప్రకారమే టీచర్ల పదోన్నతులు

బుట్టాయగూడెం : జీవో నంబరు 3 ప్రకారమే ఏజెన్సీ ప్రాంతంలోని జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్యానల్ గ్రేడ్ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్‌ఎంల పోస్టులను నూరు శాతం స్థానిక గిరిజన ఉపాధ్యాయులతోనే పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఛీప్ సెక్రటరీ అదిత్యనాథ్ దాస్ ఉత్తర్వులు జారీ చేసినట్టు ఏటీఏ (ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉత్తర్వులు సాధించడంలో ఏటీఏ గత ఐదేళ్లుగా చేసిన పోరాటాలు ఫలితంగా జీవో వచ్చిందన్నారు. ఉత్తర్వులు సాధించడంలో తమ వంతు కృషి చేసిన గిరిజన ఎమ్మెల్యేలకు, అందరికి ఏటీఏ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర్వులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తెల్లం రాముడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోదెం రాజు, సరియం నాగేశ్వరావు, కార్యదర్శులు మడకం పాపారావు, కుంజా రమేష్, కొమరం రామలక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజా సేవ



అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం

చుక్కా సాయిబాబు, జడ్పీటీసీ, ఇరగవరం

‘ మండలంలో విద్యా, వైద్యం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం. ఈ మూడు సంపూర్ణంగా అమలు కావడమే లక్ష్యం. దీనిలో భాగంగానే విద్యార్థుల హాజరు శాతం పెంచడం.. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుంది. రేలంగి, ఇరగవరం పీహెచ్‌సీలలో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పిస్తున్నాం. అలాగే ఇప్పటికే మండలంలో 70 శాతం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. అది వందశాతం పూర్తి చేస్తాం. ఈ మేరకు లక్ష్య సాధనకు ముందడుగు వేస్తున్నాం. ’

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 4,5 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 12న డెలివరీ ఇస్తారు.. ఫోన్: 222144, 222534

■దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 6,7 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 12న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 6,7 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 12న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు

సినిమా గైడ్

తణుకు :	
లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	మరకతమణి
మినీ నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
శ్రీచిత్ర	గౌతమ్ నంద
వెంకటేశ్వర	జయ జానకి నాయక
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా
అత్తిలి :	
వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

గోతులు పడిపోతున్నాయి!



అధ్వానంగా తయారైన స్త్రీ సమాజం రోడ్డు



తణుకు: పట్టణ పరిధిలోని స్త్రీ సమాజం రోడ్డు గోతుల మయంగా మారింది. గతంలో రెండు,మూడు సార్లు తాత్కాలికంగా మరమ్మతులు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదు. పట్టణం నుంచి రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే వాహనాలు ఇదే రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో తరచూ గోతులు పడుతున్నాయి. అధికారులు రోడ్డు నాణ్యత పాటించకపోవడం వల్లే తరచూ మరమ్మతులకు గురవుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో మరింత అధ్వానంగా తయారయ్యేలా ఉంది. ఇకనైనా అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలి.

మరమ్మతు చేయాలి : కుమార్

రోడ్డు గోతులమయంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఆరంభంలో చిన్నగా ఉండేవి.. వర్షాకాలం కావడంతో పెరిగాయి. ఇలా వదిలేస్తే మరింత పెరుగుతాయి. అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

త్వరలోనే మరమ్మతులు చేస్తాం : చైర్మన్

పట్టణంలోని మరమ్మతులకు గురైన రోడ్లను బాగు చేయడానికి వీలుగా కౌన్సిల్‌లో తీర్మానం చేశాం. అయితే ప్రస్తుతం వర్షాల కారణంగా పనులకు అవకాశం లేదు. వర్షాల వల్ల ఆటంకం ఏర్పడుతుంది. అందువల్ల పనులు ప్రారంభించ లేదు. త్వరలోనే మరమ్మతులు చేపడతాం. ఈ మేరకు అధికారులకు సూచనలు చేశాం.



చిన్నారులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

1262 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

తణుకు: పట్టణ పరిధిలోని 1262 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేశామని పీపీ యూనిట్ వైద్యాధికారి బి.దుర్గా మహేశ్వరరావు అన్నారు.పట్టణంలోని పలు పాఠశాలల్లో పర్యటించి శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు.రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు, లిటిల్ ప్యారడైజ్ స్కూలు, బాయ్స్ హైస్కూలు, నెంబర్ 9,6,16 స్కూల్స్, ఓరియంటల్, విరించి, ఆదిత్య, పీపీ యూనిట్ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిట్టాల అనంతలక్ష్మి, డీవైఈవో జి.సత్యజ్యోతి, హెచ్‌ఎం బీఎస్ కాళహస్తీశ్వరుడు,సీహెచ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తణుకు : జాతీయ నాయకులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఇండి యన్ కల్చరల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు అన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల నెంబర్ 14 ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు దేశభక్తిగీతాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో మల్లిపూడి మోజెస్, గంగిరెడ్డి రుద్రమదేవి,హెచ్‌ఎం కె.మహాలక్ష్మి, ఆర్.వల్లి, టి. విజయలక్ష్మికుమారి, ఎం.వెంకటలక్ష్మి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

‘డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయండి’

తణుకు అర్బన్: బీపీఎస్ కింద గతంలో రూ. 10 వేలు చెల్లించిన భవన యజమానులు ఈ నెల 31వ తేదీ లోపుగా సంబంధిత డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసి రెగ్యులైజేషన్ చేయించుకోవాలని కమిషనర్ డి.సాంబ శివరావు అన్నారు. బీపీఎస్‌కు సంబంధించి లైసెన్స్‌డ్ సర్వేయర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 31వ తేదీలోగా ఫీజులు చెల్లించి సదరు భవనాలను రెగ్యులైజేషన్ చేయించుకోవాలన్నారు. గతంలో దాఖలు చేసిన భవనాల రెగ్యులైజేషన్‌కు ఈ నెల 31వ తేదీ వరకు, ఎన్‌వోసీ అవసరమైన భవనాలకు అక్టోబర్ 31వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.పట్టణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

వ్యాధులపై అవగాహన పెంచాలి

తణుకు: సీజనల్ వ్యాధులు పట్ల విద్యార్థులకు హెచ్‌ఎంలు అవగాహన కల్పించాలని డీవైఈవో జి. సత్యజ్యోతి అన్నారు. మండల పరిధిలో ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం మండల వనరుల కేంద్రంలో 2017-18 అకాడమికి సంబంధించి పలు అంశాలుపై సమీక్షించారు. ప్రతీ పాఠశాలలో తప్పనిసరిగా కిచెన్ గార్డెన్ నిర్వహించాలన్నారు.ఈ నెల 1 నుంచి అక్టోబర్ 31 వరకు రెమిడియల్ కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు.పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాల న్నారు. పాఠశాల మధ్యాహ్న భోజనంలో తప్పనిసరిగా వారానికి మూడు సార్లు గుడ్డు వేయాలన్నారు. మెరుగైన బోధన విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో ఫ్యాన్సీ డ్రెస్ కాంటెస్ట్

తణుకు :ఫ్యాన్సీ డ్రెస్ కాంటెస్ట్ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని స్కూలు ప్రిన్సిపాల్ లక్ష్మి అన్నారు. నెల్లూరు రవీంధ్ర భారతి స్కూలులో శుక్రవారం ఫ్యాన్సీ డ్రెస్ కాంటెస్ట్ నిర్వహించారు. విద్యార్థులురకరకాల వేషధారణలతో హాజరై ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో డీన్ సౌజన్య పాల్గొన్నారు.



కృష్ణాష్టమి ముందే వచ్చింది. తణుకు స్టెప్పింగ్ స్టోన్, నెల్లూరు రవీంద్ర భారతి స్కూలులో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఇలా ప్రత్యేక వేషధారణలో హాజరై అలరించారు.



వైసీపీ కార్యాలయం ప్రారంభం

తణుకు అర్బన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంక రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక రామకృష్ణ సేవా సమితి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, నాయకులు ఎస్ఎస్ రెడ్డి, గుర్రాల సత్యప్రియ, నార్గన సత్యనారాయణ, కడియాల సూర్యనారాయణ,మారిశెట్టి శేషగిరి, కలిశెట్టి శ్రీనివాస్, ముదిగిన సత్యనారాయణ,ఆకుల కిరణ్,సుబ్బరాజు, బూసి వినీత పాల్గొన్నారు.

ఊరు మారుతోంది..



తణుకు: పట్టణంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా దారులు చూపించే బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ తదితర పట్టణాల్లో ఏర్పాటు చేసిన బోర్డులు మాదిరిగా తణుకు పట్టణంలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. వై జంక్షన్, బీఎల్‌కే రోడ్డు, రైల్వే ఓవర్‌బ్రిడ్జి , నరేంద్ర సెంటర్, ఉండ్రాజవరం రోడ్డు, కేశవస్వామి గుడి వంటి ప్రాంతాలను ప్రామాణికంగా గుర్తించారు. పట్టణంలో కార్యాలయాలు, బస్టాప్‌లకు వెళ్లే మార్గాలు చూపించే విధంగా ఏర్పాటు చేయనున్నారు.



ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

అత్తిలి : ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని అత్తిలి సర్పంచ్ కందుల కల్పన అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రం 51, 206లలో ఎంఆర్ టీకా వేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో బి.పద్మావతి, యు. పద్మశ్రీ, వెంకటరమణ, కుమారి పాల్గొన్నారు.

భారీ వర్షం

అత్తిలి: పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉరదాలపాలెం, ఆరవల్లి, ఉనికిలి గ్రామాల్లో దళిత వాడలలో వర్షపు నీరు నిలిచిపోయింది.





కావలిపురం అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఇరగవరం జడ్పీటీసీ సాయిబాబు, దువ్వలో మొక్కలు నాటుతున్న తణుకు జడ్పీటీసీ బుల్లి దొరరాజు

వన సంరక్షణ అందరి బాధ్యత

◆ జడ్పీటీసీ చుక్కా సాయిబాబు ◆ కావలిపురం, దువ్వ గ్రామాల్లో నాటిన మొక్కలు

ఇరగవరం : వన సంరక్షణ అందరి బాధ్యత అని, ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటాలని జడ్పీటీసీ చుక్కా సాయిబాబు అన్నారు. శుక్రవారం కావలిపురం గ్రామంలో 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ముందుగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల కాలుష్యం అరికట్టి సురక్షిత వాతావరణం సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ మలవిసర్జన చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింహాచలం, ఐకేపీ మహిళలు, గ్రామస్థులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి : బుల్లిదొరరాజు

తణుకు : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడి మొక్కలను నాటాలని జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. శుక్రవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా దువ్వ గ్రామంలో చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా కాలువ గట్టు వెంబడి 800 కొబ్బరి మొక్కలు, 100 బొగడ, 50 వేప, 50 రావి మొక్కలను నాటారు. ఎంపీడీవో జి. రమణ, డ్వాక్రా ఏపీఎం బండారు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కాసాని కుమారి, పిండి హరనాథ్, వెంకట్రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాల్గొన్న ఈవోపీఆర్డీ, సర్పంచ్, తదితరులు

పంచాయతీ ఆదాయం పెంచుకోవాలి

ఇరగవరం: ప్రతీ పంచాయతీ కూడా ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఈవోపీ ఆర్డీ సూర్యనారాయణమూర్తి, సర్పంచ్ జుత్తిగ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం యర్రాయిచెరువు గ్రామంలో కొబ్బరి చెట్ల వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ గ్రామంలో చెరువు చుట్టూ ఉన్న 80 కొబ్బరి చెట్లకు గతంలో మూడేళ్లకు 75 వేలు ఆదాయం రాగా ప్రస్తుతం లక్షా 41 వేలు ఆదాయం వచ్చిందన్నారు. రావి చెరువు పుంతలో ఉన్న వంద కొబ్బరి మొక్కలకు గతంలో లక్ష రూపాయలు ఆదాయం రాగా ఇపుడు లక్షా 51 వేలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గతంలో మూడేళ్లకే కొబ్బరి చెట్లు, చెరువులు, ఇంటి పన్నులు కలిపి రూ. 90 వేలు రాగా ప్రస్తుతం 2 లక్షల 10వేలు వస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఆదాయం పెంచుకునేందుకు గ్రామంలో సుమారు 300 కొబ్బరి మొక్కలు నాటామన్నారు. వాటి ఫలసాయం మరో రెండు, మూడేళ్లలో అందుతుందన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎం. వెంకటేష్, పాటదారులు మెల్లి రామకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు

తణుకు : విద్యార్థి దశలోనే సత్ప్రవర్తన అలవర్చుకోవాలని అప్పుడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు అన్నారు. శుక్రవారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై రూపొందించిన 'చిరు పుస్తక' ఆవిష్కరణ అనంతరం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు దేవరకొండ శ్రీనివాసశాస్త్రి మాట్లాడుతూ మంచి ఆలోచన, అలవాట్లు, నమ్రత, వినయ విధేయతలే మనిషిని ఉన్నతస్థితికి తీసుకెళతాయన్నారు. హెచ్ఎం బందెల శ్రీకాళహస్తీశ్వరుడు మాట్లాడుతూ సమయపాలన, లక్ష్యనిర్దేశం, నాయకత్వ లక్షణాలు, ఖచ్చితమైన వ్యక్తిత్వానికి మార్గదర్శనం చేస్తాయన్నారు. క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు రమేష్, గోకుల్‌కృష్ణ, ఉదయభాస్కర్, శ్రీనివాసరావు, వెంపటాపు, వీరలక్ష్మి, రామారావు, విద్యాకమిటీ ఛైర్మన్ ఎం. రామారావు తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తిత్వ వికాసం పుస్తకాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ బుల్లిదొరరాజు

వైభవంగా పుంతల ముసలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాకిలేటి వంశస్థులు

తణుకు : సజ్జాపురం శివాలయం వీధిలో పునఃనిర్మించిన పుంతల ముసలమ్మ ఆలయంలో అమ్మవారికి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కాకిలేటి వంశస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా ముక్తేశ్వరం గ్రామానికి చెందిన ప్రముఖ ఆగమ సిద్ధాంతి అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని నేతృత్వంలో విగ్రహ ప్రతిష్ఠ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాకిలేటి హరనాధ్-సత్యవాణి, పెరుమాళ్ల స్వామిప్రసాద్-శ్యామల, శ్రీనివాస్-గంగాభవాని దంపతులచే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మూడు వేల మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. మునిసిపల్ ఛైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు, మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, వైసీపీ నాయకులు వంక రవీంద్ర, కారుమూరి నాగేశ్వరరావు, చీర్ల రాధయ్య, బలగం సీతారాం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వావిలాల సరళాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బసవా రామకృష్ణారావు, పలువురు కౌన్సిలర్లు అమ్మవారిని దర్శించుకున్నారు.

అటూ.. ఇటూ..

ప్రతి ఒక్కరూ ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శైలజ

ఏలూరు క్రైం: ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కులు, విధులను తెలుసుకుని నడుచుకున్నప్పుడే శాంతియుత జీవనం సాగించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ అన్నారు. ఏఆర్‌డీజీకే మునిసిపల్ హైస్కూలులో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి శైలజ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించుకోవడం వలన తమ హక్కులను పొందగలుగుతారని అన్నారు. న్యాయవాదులు కూనా కృష్ణారావు, పి.వెంకటేశ్వరరావు, పీబీవీ.సత్యనారాయణ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్‌డీజీకే ప్రధానోపాధ్యాయురాలు డి.షారోన్ ఉజ్వల పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

బడి ఈడు పిల్లలందరూ చదువుకోవాలి

అత్తిలి: బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండి చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో సబ్బితి నర్సింహమూర్తి కోరారు. శుక్రవారం పలు పాఠశాలలను సందర్శించి సూచనలు చేశారు. విద్య అంటే పాఠశాలలోనే చెప్పడం కాదని బడి బయట ఉన్నవారికి విద్యా బుద్ధులు నేర్పించి వారందరిని పాఠశాలలో చేర్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటినుంచే ప్రణాళికలు తయారు చేసి టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.

విజయ చాముండేశ్వరి సన్నిధిలో పూజలు

అత్తిలి : అత్తిలిలోని విజయ చాముండేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ కందుల సత్యనారాయణ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

అత్తిలి: ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని సీపీఎం జిల్లా నాయకుడు కేతా గోపాలన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బకాయిలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పని చేసిన కూలీకి సకాలంలో వేతనం అందకపోతే ఎలా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలని అధికారులను డిమాండ్ చేశారు.

బహిరంగ మలవిసర్జన విడనాడాలి

అత్తిలి: గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన మానుకోవాలని ఈవోపీఆర్డీ ముత్యం వీరాస్వామి అన్నారు. శుక్రవారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించి సూచనలు చేశారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలన అయినప్పుడే గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. సురక్షిత ఆరోగ్యం పొందాలంటే బహిరంగ మల విసర్జన పూర్తిగా నిర్మూలించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని సూచించారు.

అర్హులందరికీ రుణాలు అందించాలి

అత్తిలి : అర్హులందరికీ రుణాలు అందజేయాలని ఓ ప్రకటనలో వైసీపీ యువజన నాయకుడు బుడితి సుజన్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నిరుద్యోగ భృతి కల్పిస్తానని హామీ ఇచ్చినప్పటికి నేటి వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. అధికారం చేపట్టి మూడేళ్లు గడిచినప్పటికీ పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ భృతితో పాటు యువతకు రుణాలు అందించాలని ఆయన పేర్కొన్నారు.

37 మందికి పింఛన్ల పంపిణీ

ఇరగవరం: గ్రామానికి మంజూరైన 37 మంది లబ్ధిదారులకు పింఛన్లను సర్పంచ్ తానేటి దాసు, టీడీపీ మండల అధ్యక్షుడు వేండ్ర నాగేశ్వరరావు అందజేశారు. శుక్రవారం అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అర్హులకే పింఛన్లు అందేలా ఎప్పటికప్పుడు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటికి తీసుకెళ్లి పంపిణీ పింఛన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎం.వెంకటేష్, ఉపసర్పంచ్, వేండ్ర జనార్ధన్, లబ్ధిదారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దానేశ్వరి ఆలయంలో కుంకుమార్చనలు

తణుకు : దువ్వ గ్రామంలోని దానేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా అమ్మవారి ప్రతిమ, క్యాలెండర్, రవికల గుడ్డ, పూజా సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు ఉచిత భోజన సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లి దొరరాజు, ఈవో సీహెచ్ సురేష్ నాయుడు, ఛైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, ట్రస్టీ కేదారి రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సేవ



రైతులకు సకాలంలో పంటరుణాలు

రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు, అలంపురం

"రైతులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా సకాలంలో పంటరుణాలు అందిస్తున్నాం. అలాగే ప్రతీ సీజన్‌లోను సొసైటీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. దీనివల్ల సొసైటీకి ఆర్థికంగా రాబడి పెంచగలిగాం. గతంలో రూ.కోటి ఉండే వ్యాపారాన్ని ప్రస్తుతం రూ.4 కోట్లకు పెంచగలిగాం. సొసైటీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం ఆ భవనాన్ని తొలగించే నూతన భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే పనులు చేపడతాం."

● పెంటపాడు

● తపాలా శాఖ లేఖ రచన పోటీలు

తాడేపల్లిగూడెం అర్బన్ : భారత ప్రభుత్వం, తపాలశాఖా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా లేఖరచన పోటీలను నిర్వహిస్తోందని డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఎండీ బాషా శుక్రవారం తెలిపారు. స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'డియర్ బాపూ యూ ఇన్‌స్పైర్డ్ మీ' అనే అంశంపై ఇంగ్లీష్, హిందీ, అన్ని ప్రాంతీయ భాషల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏ4 పేపర్‌పై 1000 పదాలకు మించకుండా, ఇన్‌లాండ్ లెటర్‌పై అయితే 500 పదాలకు మించకుండా రాయాలన్నారు. పోటీలో పాల్గొనేవారికి ఎలాంటి వయోపరిమితి లేదన్నారు. తాడేపల్లి గూడెం హెడ్‌పోస్టాఫీస్, కొవ్వూర్ హెడ్‌పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్సులో వీటిని వేయాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు చేరాలన్నారు.

● ఉచిత కంప్యూటర్ శిక్షణ

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రథమ్ కంప్యూటర్ ద్వారా అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని కేంద్ర నిర్వాహకుడు దూసనపూడి సోమసుందర్ కోరారు. తొమ్మిదవ విడత ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. రెండు నెలల పాటు డిజిటల్ లిటరసీ సర్టిఫికేట్ కోర్సు ఆగస్టు 11 నుంచి అక్టోబర్ 10వరకు నిర్వహిస్తున్నామన్నారు.

రేపు సర్టిఫికెట్ల ప్రదానం...


ప్రథమ్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో 7వ విడత శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా రైస్‌మిల్లర్స్ హాల్‌లో సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్టు కేంద్రం నిర్వాహకుడు దూసనపూడి సోమసుందర్ శుక్రవారం తెలిపారు.



ఎడతెరిపిలేని వాన..

పట్టణంలో శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మబ్బులు కమ్మి చీకట్లు అలముకున్నాయి. ఈదురుగాలులతో వర్షం కురియడంతో జనం జీవనం స్తంభించింది. పట్టణంలోని డ్రెయినేజీలు వర్షపు నీటితో పొంగిపొర్లాయి. ఈదురుగాలులకు కొన్నిచోట్ల హోర్డింగ్‌లు కిందకు పడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో చెట్టుకొమ్మలు విరిగి రోడ్డుమీద పడ్డాయి.

- తాడేపల్లిగూడెం అర్బన్





మాల మృతవీరులను మరువొద్దు..

మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు చీకటమిల్లి మంగరాజు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మంగరాజు, దళిత నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్ : వివిధ ఉద్యమాల్లో మృతి చెందిన మాల మృతవీరులను స్మరించుకోవడం మరువొద్దని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు చీకటమిల్లి మంగరాజు కోరారు. మసీద్ సెంటర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలువద్ద మాల మృతవీరుల సంస్మరణ సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంగరాజు తొలుత అంబేద్కర్, మాలమహానాడు ఉద్యమ నేత స్వర్గీయ పీవీరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 1997 ఆగస్టు 11వ తేదీన మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు నేతృత్వంలో మాలలు అంతా ఐక్యంగా ఉద్యమిస్తున్న సమయంలో అప్పటి పాలకులు జరిపించిన కాల్పుల్లో పాణంగి శేషయ్య, గోపటోటి నారాయణ చనిపోగా వందలాది మంది మాలలు గాయాల పాలైయ్యారని పేర్కొన్నారు. వారిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 11న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మలమహానాడు నాయకులు గుంపుల సత్యకృష్ణ, మానుకొండ నాగేశ్వరరావు, గుమ్మాపు చంద్రరావు, పోలుమాటి మురలి, పుల్లయ్య, మిద్దే రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

● నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలోని పాతూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులో భాగంగా శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డీఈ ఎస్.జనార్దనరావు శుక్రవారం రాత్రి తెలిపారు. పాతూరు, కర్రకట్ట, పంపులచెరువు, మహాలక్ష్మీనగర్, మసీదు సెంటర్, చెట్లరోడ్డు ప్రాంతాల్లో ఈ సమయంలో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

● ఈజీ మ్యాథ్స్ పుస్తకాలు పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్ : లెక్కలు గురించి భయపడే విద్యార్థులకు భయం పోగొట్టేందుకు వీలుగా ప్రత్యేక గణాంకాలను ఈజీ మ్యాథ్స్ పుస్తకాలను శుక్రవారం స్థానిక సుబ్బారావుపేట మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు అందించారు. సోమసాయి ఏజన్సీ అధినేత సీహెచ్‌ఏఆర్‌కే వర్మ విద్యార్థులకు అందించారు. 9, 10 తరగతి విద్యార్థుల కోసం సత్తి జగదీష్‌రెడ్డి ఈ పుస్తకాలను రూపొందించారు. కార్యక్రమంలో మహేంద్ర కంపెనీ అధికారులు సంజయ్ సాల్ట్, రమణకుమార్, సత్తి జగీష్‌రెడ్డి, సుబ్బారావుపేట స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొట్టు సత్యనారాయణను పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

● 'కొట్టు'కు జడ్పీ చైర్మన్, మునిసిపల్ చైర్మన్ పరామర్శ

తాడేపల్లిగూడెం అర్బన్ : వైసీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త కొట్టు సత్యనారాయణను జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. కొట్టు సత్యనారాయణ తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. వారి వెంట కౌన్సిలర్లు బడుగు వెంకటేశ్వరరావు, రామిశెట్టి సురేష్, మాదాసు ఇందు తదితరులు పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి'

తాడేపల్లిగూడెం అర్బన్ : మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌తో ఆ రెండు వ్యాధులు దూరం అవుతాయని పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. రవికుమార్ మాట్లాడుతూ పొంగు, తట్టు వల్ల పిల్లలు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. 9నెలల నుంచి 15సంవత్సరాల్లోపు వారందరికీ ఈ వ్యాక్సినేషన్ నిర్వహించాలని ఆయన కోరారు. వచ్చే నెల 9వ తేదీ వరకు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో వి.హనుమ, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామరాజు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.



జడ్పీ హైస్కూల్‌లో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ దృశ్యం

వాణీ స్కూల్‌లో... డీఎస్‌చెరువు సమీపంలో ఉన్న వాణీ స్కూల్‌లో శుక్రవారం డైరెక్టర్ వాణీకృష్ణ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. వ్యాక్సిన్ ఉపయోగాలను విద్యార్థులకు తెలిపారు.



రవీంద్రభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు

● రవీంద్ర భారతిలో కృష్ణాష్టమి వేడుకలు

తాడేపల్లిగూడెం అర్బన్ : రవీంద్రభారతి స్కూల్‌లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితాజ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. డీన్ సౌజన్య, పాఠశాల జోన్ ఇన్‌చార్జ్ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మునిసిపాలిటీలో ప్రజాధనం వృథా

తాడేపల్లిగూడెం అర్బన్ : మునిసిపాలిటీలో ప్రజాధనం వృథా అవుతోందని లోక్‌సత్తా తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్‌కే జిలాని ఆరోపించారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన లోక్‌సత్తా కార్యకర్తల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏటా పట్టణంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలను నాటుతున్నారని, వీటి పర్యవేక్షణ కొరవడటంతో చనిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం డివైడర్లు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో మొక్కలు నాటారని, ఇప్పుడు డివైడర్లలో మట్టిని తొలగించే కార్యక్రమంలో భాగంగా పెద్దగా ఎదిగిన చెట్లను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో రమాకాంత్‌రాజు, సత్తార్, కె.విశ్వేశ్వరరావు, కేవీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

● 18 నుంచి ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

తాడేపల్లిగూడెం అర్బన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2017-18 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు స్థానిక మెప్మా భవనంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ తెలిపారు. ఈనెల 18 నుంచి 29వతేదీ వరకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు శుక్రవారం వెల్లడించారు. ఎస్టీలకు ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు, ఎస్సీలకు 11.30 గంటల నుంచి 12.30 వరకు, బీసీలకు 12.30 గంటల నుంచి 1.30గంట వరకు, మైనార్టీలకు 3.00 గంటల నుంచి 4గంటల వరకు, కాపులకు 4 గంటల నుంచి 5గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 18న ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, కార్పొరేషన్ బ్యాంక్, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, దీనాబ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. 19న కరూర్‌వైశ్యా, సిండికేట్, కెనరా, చైతన్యగోదావరి గ్రామీణ, 21న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, 22న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్,మార్కెట్‌బ్రాంచ్, సత్యవతినగర్ బ్రాంచ్, 23న ఆంధ్రాబ్యాంక్ మెయిన్‌బ్రాంచ్, మార్కెట్‌బ్రాంచ్, సుబ్బారావుపేట బ్రాంచ్ 24న ఎస్‌బీహెచ్ మెయిన్, ఎస్‌బీహెచ్ రామారావుపేట, 29న ఇండియన్‌బ్యాంక్, డీసీసీబీ మెయిన్‌బ్రాంచ్, డీసీసీబీ బజారుబ్రాంచ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

'ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకోవాలి'

పెంటపాడు : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒ క్కరూ మొక్కలను నాటడం అలవర్చుకోవాలని సర్పంచ్ యాతం ధనలక్ష్మి అన్నారు. పరిమెళ్లలో శుక్రవారం వెలుగు ఆధ్వ ర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముత్యా లమ్మ ఆలయ సమీపంలో, రహదారుల పక్కన వేప, మామిడి, కొబ్బరి, పనస, బాదం, గానుగు తదితర మొక్క లను నాటారు. మాజీ సర్పంచ్ లు మజ్జి సంగంనా యుడు, దాట్ల వెంకట్రాజు, టీడీపీ తెలుగుయువతనాయ కుడు యాతం గణేష్, సిఏ ధనలక్ష్మి తదితరులు పాల్గొ న్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

● హుండీ లెక్కింపు

తాడేపల్లిగూడెం : ముత్యాలంబ పురంలోని ముత్యాలమ్మ ఆలయ హుండీని శుక్రవారం లెక్కించగా రూ.6,62,309 ఆదా యం లభించింది. పాలకవర్గ చైర్మన్ అన్నంనీడి మాధవి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. పాలకవర్గ సభ్యులు గోపి బాబురావు, పసుమర్తి శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఈవో నాగ మునే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● నోట్ పుస్తకాల అందజేత

పెంటపాడు : విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కనపర్చాలని ఆకుతీగపాడు నీటిసం ఘం అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు అన్నా రు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించు కుని శుక్రవారం ఆకుతీగపాడు ప్రాథమిక పాఠశాల 1,2, రావికుంట ఎంపీపీ స్కూల్ లో నాగరాజు ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు అందజేశారు.

● 'ఎస్సీ వర్గీకరణ తగదు'

పెంటపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు వి రమించుకో వాలని మాలమహానాడు జాతీయ ఉపాధ్య క్షుడు చీకటిమిల్లి మంగరాజు డిమాండ్ చే శారు. పెంటపాడులో శుక్రవారం మాలమ హానాడు ఆధ్వర్యంలో మాల మృతవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, వీవీ రావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అ ర్పించారు. మాలమహానాడు నాయకులు మానుకొండ నాగేశ్వరరావు, ఉన్నమట్ల ఏసు రత్నం, డి.మున్న, పోలిమాటి మురళి, గెద్దం అచ్చిబాబు, సుంకర ఎలీషా, నాగేశ్వరరావు, ఏసు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పట్టుదలతోనే విజయం సాధ్యం : ఎంపీడీవో

తాడేపల్లిగూడెం రూరల్ : పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ పేర్కొన్నారు. కడియద్ద జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు సన్‌రైజర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన్నీడి జ్యోతేంద్ర తండ్రి చిరుద్యోగి అయినా తన లక్ష్యాల కోసం పట్టుదలతో శ్రమించడం వల్లే డివిజన్‌లో ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. దారపురెడ్డి గంగాభవాణి, వేములపాటి కళ్యా ణిలు కూడా 9.7 పాయింట్లు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలవడం గ్రామానికే గర్వకారణమన్నారు. సర్పంచ్ పాకనాటి నాగదీప్తి మాట్లాడుతూ తమ గ్రామం నుంచి గతే డాది మండల ప్రథమం సాధించారని, కొనసాగింపుగా వచ్చే ఏడాది కూడా హ్యాట్రిక్ సాధించేందుకు ప్రణాళిక చేస్తున్నామ న్నారు. ప్రధానోపాధ్యాయుడు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠ శాలకు చెందిన ఉపాధ్యాయుడు శివగణేష్ ప్రథమ స్థానంలో నిలిచిన జ్యోతేంద్రకు రూ.1000 నగదు బహుమతి అందిం చారు. గ్రామ పెద్ద పాకనాటి తాతాజీ, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

మీ చేతుల్లోనే మీ ఇంటి భద్రత

పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎన్ మూర్తి

తాడేపల్లిగూడెం రూరల్ : ఇంటికి తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లేవారి ఇంటి భద్రత వారి చేతుల్లోనే ఉందని పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్' ద్వారా సీసీ కెమేరాలతో నిఘా పెడుతున్నామన్నారు. సెల్‌ఫోన్‌లో దీనికి సంబంధించిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని జీపీఎస్‌తో అనుసంధానం చేసి అవసరమైనప్పుడు అందుల్లో రిక్వస్ట్ పెట్టాలని వెంటనే ఆ ఇంటివద్ద పోలీస్‌లు సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తారన్నారు. చోరీలను నియంత్రించేందుకు సహకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మూర్తి

దీనిపై గ్రామాల్లోని నాయకులు ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. ఎస్ఐలు బి.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, వి.చంద్రశేఖర్, సీహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



కడియద్దలో రోడ్డుపైకి చేరిన వర్షపునీరు



వర్షం నీటితో చిత్తడిగా మారిన పెంటపాడు పోస్టుబేసిక్ ఉన్నత పాఠశాల ప్రాంగణం

భారీ వర్షంతో ఇక్కట్లు

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలో శుక్రవారం ఉద యం నుంచి భారీ వర్షంతో జనజీవనం స్తంభించింది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు ముంపుబారిన పడ్డాయి. కడియద్ద, మోదుగగుంట, కుంచన పల్లి గ్రామాల్లో వర్షపునీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారు లు ఇబ్బందులు పడ్డారు. మోదుగగుంట, ఉప్పరగూడెం, అప్పారావుపేట, ఆరుగొలను, మాధవరం, మారంపల్లి, కొత్తూరు, కుంచనపల్లి నీలాద్రిపురం, కొమ్ముగూడెం గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంచాయతీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

పెంటపాడు మండలంలో..

పెంటపాడు : మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వీధులు జలమయమయ్యాయి. ఉదయం ఎండ తోనే ప్రారంభమైన వాతావరణం ఒక్కసారిగా మబ్బులు క మ్మి సుమారు గంట సేపు భారీ వర్షం కురిసింది. పాఠశాల ప్రాంగణాలు వర్షం నీటితో మునిగిపోయి చిత్తడిగా మార డంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు వీధులు వర్షం నీటిలో పూర్తి మునిగి కాల్వలను తలపించాయి పెంట పాడు నుంచి కె.పెంటపాడు వెళ్ళే సంతమార్కెట్ రహదా రిలో ఇండియన్ బ్యాంకు ఎదుట రోడ్డుపై వర్షం నీరు నిలిచి పోవడంతో ప్రయాణికులు , వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి



రావిపాడు లో జరిగిన గ్రామసభలో సర్వే నియమావళిని చదివి విన్పిస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ జయరాజు

ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

పెంటపాడు : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎంపీపీ పెద పోలు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లూరుపల్లి, బోడపాడు, పడమరవిప్పర్రు, కోరుమిల్లి, ఉమా మహేశ్వరం , రావిపాడు గ్రామాలలో ప్రజాసాధికారిత సర్వే గ్రామ సభలను నిర్వహించారు. రావిపాడు లో నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ నల్లగంటి శి వకృష్ణ అధ్యక్షత వ హించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ మధుసూదన రావు, ఏ వో మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు ములగాల బాబ్జి , హౌసింగ్ ఏఈ నాగేంద్రప్రసాద్, వీఆర్వో నాగరాజు, కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగమణి

● అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలు

తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామాల్లో నూరుశాతం ఇళ్లు అవసరమైన వారి కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. నవాబుపాలెం, చినతాడేపల్లి, కుంచనపల్లి, కొత్తూరు, కడియద్ద, ఆరుగొలను, మోదుగగుంట, తాడేపల్లి, మెట్టఉప్పరగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో వీవీ రామాంజ నేయశర్మ, ఏవో బి.రాజారావు, తహసీల్దార్ పాశం నాగమణి టీం లీడర్లుగా గ్రామ సభలు నిర్వహించారు. ముందుగా పల్స్ సర్వేలో గ్రామంలో ఇళ్లు లేని వారి జాబితాను చదివి వినిపించి అందుల్లో అర్హుల వివరాలు నమోదు చేసుకున్నా రు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వి.రాంబాబు, వర్క్ ఇన్ స్పెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ మురళీకృష్ణ

● దండగర్రలో రైతు క్షేత్ర పాఠశాల

తాడేపల్లిగూడెం రూరల్ : సాంకేతికను అందిపుచ్చుకుని అధిక దిగుబడులు సాధించాలని తాడేపల్లిగూడెం ఏడీఏ వి.మురళీకృష్ణ పేర్కొన్నారు. దండగర్రలో ఏవో బి.రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఖర్చులు తగ్గించుకుని నికరాదాయం పెంచుకునే మార్గాల వైపు రైతులు మారాలని సూచించారు. రైతు క్షేత్ర పాఠశాల పథకం కింద దండగర్రలో 25 ఎకరాల విస్తీర్ణంలో 25 మంది రైతులను ఎంపిక చేసి వారికి ఆరు వారాలపాటు వ్యవసాయంలో నూతన వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. ఏఈవో కె.సత్యనారాయణ, ఎంపీఈవో జె.మౌనిక, ఆత్మా పథకం బీటీఎం సాగర్, ప్రకృతి వ్యవసాయ సదుపాయ కర్త రాంబాబు, రైతులు సోమేశ్వరరావు, జి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతం



ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ అమ్మవారు

పెంటపాడు : శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్తిపాడు వైజంక్షన్ వద్ద ఉన్న కనకదు ర్గమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి పూజ లను ఆలయ ప్రధానార్చకుడు కొత్తలంక శివసత్యనారాయణ బ్రహ్మత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో బి.వి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 220 మంది మహిళలు పాల్గొ న్నారన్నారు. తాడేపల్లిగూడెం ముప్పర్తివస్త్ర దుకాణం యజ మానులు ఉయ్యూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావుల ఆధ్వ ర్యంలో పూజల్లో పాల్గొన్న మహిళలకు జాకెట్లు, నవాబ్ పాలెం కు చెందిన రెడ్డి నాగభవాని వరలక్ష్మిదేవి చిత్రపటా లను, కర్రి రామచంద్రారెడ్డి దంపతులు గాజులను ఉచితంగా అందజేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్లవెంకటపద్మా వతి, రాంప్రసాద్ దంపతులు, మాజీ ఎంపీటీసీ దేవళ్ల వెంకట సుబ్బారావు, వీర్లరామ సత్యనారాయణ, తాడిపర్తి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ బండి బలుసులరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సేవ



ప్రాధాన్యక్రమంలో గ్రామాభివృద్ధి పనులు

కోపల్లి రత్నమాణిక్యం, సర్పంచ్, గుమ్ములూరు

"గ్రామాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టాం. ఎమ్మెల్యే శివ సహాయ సహకారాలతో రూ. 74 లక్షలతో సీసీ రహదారులు నిర్మించాం. రూ.46లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించాం. మరో రూ.24 లక్షలతో గ్రామంలో వాటర్ సంపు ఫిల్టర్‌బెడ్‌లు నిర్మించాం. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మంజూరు చేసిన రూ. 10లక్షల నిధులతో పల్లిపాలెంకు పైపులైను వేశాం. గ్రామంలోని డ్రెయిన్లు, ఇతర మరమ్మతులు రూ. 10లక్షలతో చేశాం. స్వంతంగా ఆర్వో వాటర్ ప్లాంటు నిర్మించి ప్రతి ఇంటికి 20 లీటర్ల మంచినీటిని ఉచితంగా అందజేస్తున్నాం. డంపింగ్ యార్డును అభివృద్ధి చేశాం. గ్రామంలో 150 నూతన ఫించన్లు అందజేశాం. ఇంటింటికి గ్యాస్‌కనెక్షన్, కుళాయి, మరుగుదొడ్డి అందజేశాం."

● ఆకివీడు రూరల్

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
,, రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఫిదా
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	-----



దొడ్డనపూడిలో రహదార పక్కన నిల్వ ఉంచిన మట్టి



గరప మట్టిని ట్రాక్టర్ ద్వారా తీసుకువస్తున్న చిత్రం



గరప మట్టిని లారీలోకి ఎగుమతి చేస్తున్న ప్రొక్లెయిన్

యథేచ్ఛగా మట్టి అమ్మకాలు...

కాళ్ళ : వర్షాకాలమైనా గరప మట్టి విక్రయాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. రొయ్యలు, చేపల చెరువుల గట్లు, దిబ్బలు తొలగింపు పనులు చేపట్టి ఆ వచ్చిన మట్టిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. మండల కేంద్రమైన కాళ్ళ పరిధిలో గరువు ప్రాంతంలో చెరువులో గరప మట్టిని ట్రాక్టర్ల ద్వారా మెయిన్ రహదారికి తీసుకువచ్చి మట్టిని రహదారి పక్కన నిల్వ ఉంచుతున్నారు. నిల్వ ఉంచిన మట్టిని ప్రొక్లెయిన్‌తో లారీల్లోకి ఎగుమతి చేస్తున్నారు. యథేచ్ఛగా మట్టి తరలింపు, విక్రయాలు జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు.

గరప మట్టికి భలే డిమాండ్

మట్టి విక్రయాలు సాధారణంగా వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఆ సమయంలోనే మట్టి అవసరం ఎక్కువ ఉండటంతో మట్టిధరలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాని ప్రస్తుతం పెదఅమిరం, చినఅమిరం, భీమవరం పట్టణాలకు మట్టిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. సాధారణంగా గరప మట్టిట్రాక్టర్ రూ.800ల నుంచి రూ.1000లకు విక్రయిస్తున్నారు. లారీ గరప మట్టి రూ.3వేలకు విక్రయిస్తున్నారు. అంటే లారీలోకి మూడు ట్రాక్టర్ల గరప మట్టి ఉంటుందని లెక్క. శుక్రవారం నాడు వర్షం కురుస్తున్నా గరప మట్టి చెరువుల్లో తవ్వకాలు చేపట్టి ఆ గరప మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

మట్టి తరలింపుతో రోడ్డు బురదమయం..

రహదారి పక్కన గరప మట్టి నిల్వ ఉంచడటంతో మట్టి ట్రాక్టర్ల జోరు కనిపించడంతో జువ్వలపాలెం ఆర్ అండ్ బి రోడ్డు కచ్చాగరువు వద్ద బురదమయంగా మారింది. ఈ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు మట్టి రోడ్డు పై ఉండటంతో అదే సమయంలో వర్షం కూడా కురవడంతో వాహనదారులు పడిపోయిన సంఘటనలు ఉన్నాయి.

గ్రామ రెవెన్యూ అధికారి జి పెంటయ్యను వివరణ కోరగా గరప మట్టి తవ్వకం పనులు నాలుగు రోజుల క్రితం నిలుపుదల చేశామని. రాజకీయ నాయకులు ఒత్తిడితో మట్టి తవ్వకాలు చేపడుతున్నారన్నారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని తెలిపారు.



పసరుబారిన సీసలి మంచినీటి చెరువు



ఫిల్టర్ బెడ్ మరమ్మతులు నిర్వహిస్తున్న చిత్రం

స్వచ్ఛమైన నీరు అందక ప్రజల అవస్థలు...

కాళ్ళ : కుళాయిల ద్వారా అందించే తాగునీరు స్వచ్ఛంగా ఉండాలంటే.. వాటికి ఆధారమైన మంచినీటి చెరువుల్లోని నీరు కూడా పరిశుభ్రంగా ఉండాల్సిందే. అయితే సీసలి గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం చెరువు నీరు చూస్తే పూర్తిగా పసరు బారి కనిపిస్తోంది. తాగునీరా, రంగునీరా అని ఆ చెరువు నీటిని చూస్తే సందేహపడాల్సిందే. ఇలాంటి నీటిని ఫిల్టర్‌బెడ్ ల్లోకి స్వచ్ఛత కోసం నింపితే ఆ ఫిల్టర్‌బెడ్‌లు కూడా మరమ్మతులకు గురవుతున్నాయి. స్వచ్ఛమైన నీరందించేందుకు తరచూ ఫిల్టర్‌బెడ్‌ల మరమ్మత్తులు చేస్తున్న పంచాయతీ సిబ్బంది, అధికారులు మంచినీటి చెరువు పై దృష్టి పెట్టకపోవడం అర్థంకాని పరిస్థితి. కాలువల ద్వారా నీరు వస్తున్నా చెరువులోకి నీటిని నింపకపోవడంతో పాటు ఔట్‌లెట్‌లు, ఇన్‌లెట్‌లు సరిగా లేక చెరువు నీరు ఆ దుస్థితిలో కనిపిస్తోందని సీసలి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రక్షిత నీరు అందని ద్రాక్షే.

గ్రామీణ నీటి సరఫరా పథకాలు గ్రామప్రజలకు మంచినీరు అందించడంలో విఫలమవుతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ పేరిట శుద్ధి చేసిన జలాలను గ్రామప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది. ఈ పథకాల నిర్వహణకు పంచాయతీ, ఆర్థిక సంఘం ప్రత్యేక నిధులు ప్రతీఏటా ఖర్చు చేస్తున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటికీ రక్షిత మంచినీరు అందడం లేదు. డెల్టాలో పలు గ్రామాల్లో మంచినీటి చెరువులకు వచ్చే ఔట్‌లెట్, ఇన్‌లెట్‌లు సక్రమంగా లేవు. దీనితో త్వరగా మంచినీటి చెరువులు పసరుబారుతున్నాయి. కాలువల ద్వారా నీరు వస్తున్నా ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో మంచినీటి చెరువులు పూర్తిస్థాయిలో నింపలేదు.

సీసలిలో పసరు నీరే దిక్కు..

సీసలి గ్రామంలో మంచినీటి చెరువుల్లో నీరు పసరు బారింది. సుమారు 5వేల మంది జనాభా గల ఈగ్రామంలో ప్రజలకు రక్షిత నీరు ఇప్పటికీ అందని ద్రాక్షగానే మారింది. కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. వడ్డిగూడెం, బంగాళాపేట ప్రాంతవాసులకు కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీరు అందడం లేదు. తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యనమదుర్రు డ్రెయిన్లోకి సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు

పాలకోడేరు : గొల్లలకోడేరు-పాలకోడేరు యనమదుర్రు డ్రెయిన్ పై నిర్మించిన వంతెనపై నుంచి సెప్టిక్ ట్యాంకు ద్వారా మలమూత్రాలను కాలువలోకి వదలడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే యనమదుర్రు డ్రెయిన్ కాలుష్యం బారిన పడటంతో ఆ రెండు గ్రామాల ప్రజలతో పాటు ఆ కాలువను చేర్చి ఉన్న గ్రామాల ప్రజలు ఆ కలుషిత జలాలతో ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు భీమవరం పరిసర ప్రాంతాల్లోని గృహాల్లోని సెప్టిక్‌ట్యాంకుల నుంచి తోడిన మానవ వ్యర్థాలను సెప్టిక్‌ట్యాంకుల ద్వారా అన్‌లోడ్ చేసేందుకు గొల్లలకోడేరు గ్రామం, పాలకోడేరు గ్రామాల మధ్యలో ఉన్న వంతెననే ఉపయోగించుకుంటున్నారు. ఆ బ్రిడ్జి పై పగలు, రాత్రి అనే తేడా లేకుండా గొట్టాల సహాయంలో నీటిలోకి వదిలి వెళ్ళిపోతున్నారు. దీనితో అటుగా వెళ్ళే ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలను కలుషితం చేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



గొల్లలకోడేరు-పాలకోడేరు యనమదుర్రు బ్రిడ్జి పై నుంచి సెప్టిక్ ట్యాంకు ద్వారా వ్యర్థాల్ని కాలువలోకి వదులుతున్న చిత్రం

నిరుద్యోగులకు పని కల్పిస్తాం

● ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి: నిరుద్యోగులైన వారందరికి పనికల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు తెలిపారు. ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా చేయాలనే లక్ష్యంతో ప్రారంభం అనే కార్యక్రమాన్ని మొదలుపెడుతున్నట్లు శివరామరాజు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతీ గ్రామీణ ప్రాంతంలో స్వయం ఉపాధి పథకాల ద్వారా, అవకాశాలు కల్పించి నిరుద్యోగులకు పనికల్పించడమేనని ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. స్మార్ట్ విలేజ్ కమిటీ టీం ప్రతీ ఇంటింటికీ వెళ్ళి సర్వేచేస్తుందన్నారు. నిరుద్యోగులకు అవసరమైన వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారు ఉపాధి పొందే అవకాశాలను కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో రాష్ట్రంలో పలు పరిశ్రమలు నూతనంగా వస్తున్నాయని యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

గరగపర్రు దళితుల అరెస్టు అన్యాయం

పాలకోడేరు : సమస్యలను చెప్పుకుందామని వెళ్ళిన గరగపర్రు దళితులను ఏలూరులో అక్రమ అరెస్టులు చేయించడం జిల్లా కలెక్టర్ భాస్కర్ నిరంకుశత్వానికి నిదర్శనమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా నాయకులు కారుమంచి క్రాంతిబాబు విమర్శించారు. శుక్రవారం ఏలూరులో జరిగిన కెవిపిఎస్, దళిత సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ భాస్కర్ తెలుగుదేశం నాయకుడిగా వ్యవహరిస్తున్నారన్నారు. గరగపర్రు దళితులకు సరైన న్యాయం జరగలేదని అన్నారు. కలెక్టర్‌ను కలవడానికి వెళుతున్న దళితులను అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వాధికారి ముసుగులో కలెక్టర్ దారుణంగా వ్యవహరిస్తున్నారన్నారు. గరగపర్రులో పర్యటించి ప్రత్యక్షంగా చూసి దళితులు ఏ రకంగా సమస్యలు ఎదుర్కొంటున్నారో చూడాలన్నారు. అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకోడేరు : మండలంలోని మోగల్లు సబ్‌స్టేషన్ పరిధిలోని పాలకోడేరు మినహా అన్ని గ్రామాలలో గొరగనమూడి సబ్‌స్టేషన్ పరిధిలోని గొరగనమూడి, విస్సాకోడేరు గ్రామాలను మినహాయించి మిగిలిన అన్ని గ్రామాల్లో విద్యుత్‌ను శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిలుపుదల చేస్తున్నామని మండల ఎలక్ట్రికల్ ఏఇ శ్రీనివాసరావు తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా విద్యుత్‌ను నిలిపివేస్తున్నామన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలి

ఉండి: ప్రతీ విద్యార్థి మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తితో పాటు దేశభక్తి కూడా కలిగి ఉండాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కనకదుర్గ అన్నారు. ఉండి మండలం చెరువుగట్టుపాలెం పాఠశాలలో రానున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పలుక్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు మెరుగైన ప్రతిభను చాటుకోవాలన్నారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పులిదిండి సత్యం తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.430=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.380=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.330=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.300=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.280=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.270=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.240=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.230=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

పొంచి ఉన్న ప్రమాదం...

అండలుగా డ్రెయిన్లోకి జారిపోతున్న ఆకివీడు పెదకాపవరం రహదారి

ఆకివీడు రూరల్ : ఆకివీడు పెదకాపవరం రహదారిలో కోళ్ళపర్రు వంతెన సమీపంలో రోడ్డు కొంతమేర బలహీనపడి చినకాపవరం డ్రెయిన్ లోనికి జారిపోవడానికి సిద్ధంగా ఉంది. రహదారి అండ విరిగిపోయి ఉంది. ఏ సమయంలోనైనా అండ కాలువలోనికి జారిపోతుంది. కాలువ తవ్వకం జరిగిన నేపథ్యంలో గట్టు గట్టిగా లేకపోవడం, భారీ వాహనాలు రహదారి గుండా వెళ్ళడంతో రోడ్డు బలహీనపడి జరిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు. భారీ వర్షం కురిస్తే అండ నేరుగా కాలువ లోనికి జారిపోయే ప్రమాదం ఉంది. ఈ రహదారి పై నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. చీకటిలో వాహనదారులు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం పొంచి ఉన్నట్టే. భారీ వాహనం ఏమైనా వస్తే ప్రమాదం తప్పదు. ఆర్ అండ్‌బీ అధికారులు, డ్రైనేజీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రమాదకర సంఘటనలు ఏమీ జరగకుండానే ఇక్కడ మరమ్మతులు నిర్వహించాలని రహదారి దిగువ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.


డ్రెయిన్లోకి అండజారుతూ ప్రమాదకరంగా మారుతున్న రహదారి

రైతులు అధికారుల సూచనలు పాటించాలి

ఆకివీడు: సార్వా సాగు రైతులు వ్యవసాయాధికారుల సూచనలమేర ఎరువులు-పురుగుమందులు వినియోగించాలని ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ వీ చలం అన్నారు. శుక్రవారం మాదివాడలోని వర్షాలకు దెబ్బతిన్న పొలాలను స్థానిక వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాసు, మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆగస్టు నెలలో వరిలో చేపట్టవలసిన వ్యవసాయ పనులు రైతులకు వివరించారు. కలుపు నివారణకు నాట్లు వేసిన మూడు నుంచి ఐదు రోజుల్లోపు 35-50గ్రాముల ఆక్సాడయర్బిల్‌ను 20 కిలోల ఇసుకలో కలిపి పొలంలో సమానంగా పడేలా వెదజల్లాలన్నారు. గడ్డి-వెడల్పాటి ఆకుల కలుపు నివారణకు 20-25రోజుల దశలో 100-120 మిల్లీలీటర్ల బిస్‌పైరిబాక్ సోడియం లేక మెట్ సల్ప్యూరాన్ మిథైల్+క్లారిమ్యులాన్ ఇథైల్ 8గ్రాములు పిచికారి చేయాలన్నారు.


వర్షాలకు దెబ్బతిన్న పొలాన్ని పరిశీలిస్తున్న మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు

మాగుడు తెగులు కనిపిస్తే ఎకరాకు 400మిల్లీలీటర్ల హెక్సాకొనజల్ లేక 200మిల్లీలీటర్ల ప్రాపికొనజల్ 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తాటాకు పురుగు నివారణకు ఒక లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6మిల్లిలీటర్లు లేక క్లొరిపైరిఫాస్ 2.5మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అవసరమైతే అధికారులను సంప్రదించాలన్నారు.

పదహారు మందిపై బైండోవర్ కేసులు

ఆకివీడు: ఆస్తి విషయంలో తరచూ గొడవలు పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్న పదహారు మందిపై ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్డీవోకు తరలించారు. ఆకివీడుకు చెందిన ఏ పార్టీకి చెందిన గంధం సత్తమ్మతో పాటు తొమ్మిది మంది, బి పార్టీకి చెందిన గంధం సుబ్బారావుతో పాటు ఐదుగురిపై గతంలో కేసులుండగా శుక్రవారం మరల వీరిపై కేసులు నమోదు చేశారు.


నర్సాపురం ఎంపీ గంగరాజుతో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

సమస్యలపై ఎంపీ గంగరాజుకు వినతి

ఆకివీడు: హైదరాబాద్ నుంచి నర్సాపురం ట్రైన్‌లో భీమవరం వెళ్తూ శుక్రవారం ఆకివీడులో దిగిన నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజుకు బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అధికార ప్రతినిధి నేరెళ్ళ పెదబాబు, పంచాయితీ బోర్డు సభ్యుడు షేక్ సుభానీ ఆకివీడులోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. రైల్వే ఫీడర్ రోడ్డు అధ్వానంగా మారడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారని అందుచేత త్వరితగతిన నిర్మాణం చేయాలంటూ ఆయనను కోరారు. ఎమ్మెల్యే శివతో మాట్లాడి నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ హామీ ఇచ్చారు. ఆకివీడు, భీమవరం, కైకలూరు, గుడివాడ నుంచి ప్రతీ రోజూ చేపల వ్యాపారులు కలకత్తా వెళుతుంటారని, ట్రైన్ లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని నేరుగా వెళ్ళేందుకు రైల్ సౌకర్యం కల్పించాలని వారు విన్నవించారు. స్వాగతం పలికినవారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు యర్రా రఘు, సత్యనారాయణ, ఎ.బాల, డి.విజయ్, రైల్వేబోర్డు మాజీ సభ్యుడు వాడపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.

మంత్రి శిద్దా రాఘవరావుకు షష్టి పూర్తి శుభాకాంక్షలు

ఆకివీడు: ప్రకాశం జిల్లా ఒంగోలులో రాష్ట్ర అటవీ-పర్యావరణశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు షష్టి పూర్తి- జన్మదిన వేడుకల్లో ఆకివీడు గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి పాల్గొని మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంచిని కోరే మనస్తత్వం, దానశీలి, ప్రజాసేవే పరమావధిగా పనిచేసే మంత్రి శిద్దా నిండునూరేళ్ళూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. గణపతితో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షుడు-ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు, పచ్చిగోళ్ళ శేషగిరిరావులు వెళ్ళారు.


మంత్రి రాఘవరావుతో ఆకివీడు సర్పంచ్ గణపతి


పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

ఘనంగా సామూహిక వ్రతాలు

ఆకివీడు: శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక పెద్దింట్లమ్మ దేవస్థానంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు-కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం సభ్యులు అరసవల్లి రాంబాబు, సమయమంతుల బాబు మాట్లాడుతూ మహిళలకు పసుపు-కుంకుమ-గాజులు ఉచితంగా అందజేశారు. పూజల్లో ఎంపీటీసీ మోరా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాలపై ఆసక్తి ఏదీ?

ఆకివీడు: పశువుల్లో పాల ఉత్పత్తి దిగుబడి పెరగడానికి పశుగ్రాస క్షేత్రాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అయితే రైతులు పెద్దగా ఉత్సాహం చూపకపోవడంతో లక్ష్యం చేరేట్లు కనబడటం లేదు. ఎకరం భూమిలో పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు కోసం రెండేళ్ళకు ప్రభుత్వం కౌలు రూపంలో ఏడాదికి రూ.25వేలు ఇస్తుంది. ప్రభుత్వ ప్రోత్సాహం బాగానే ఉన్నా, ఆక్వా చెరువుల కారణంగా కౌలు ధరలు చుక్కల్లో ఉండటంతో ఈ పశుగ్రాస క్షేత్రాలపై రైతుల నుంచి ఆశించిన మేర స్పందన లేదని అధికారులు అంటున్నారు.


నిరసనలో పాల్గొన్న కాపు సంఘం నేతలు

నల్లజెండాలతో కాపుల నిరసన

ఆకివీడు: కాపుల రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న ఉద్యమనేత ముద్రగడకు పాదయాత్ర చేయడానికి అనుమతులు ఇవ్వాలంటూ ఆకివీడులో రాధా-రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో నల్ల జెండాలతో శాంతియుతంగా ఉదయం నిరసనలు తెలిపారు. సాయంత్రం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మహిళలు-చిన్నారులతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కాపులను బీసీల్లో చేర్చుతానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో తూము రాము, గోవిందరావు, నంద్యాల సత్యప్రసాద్, మోటుపల్లి రాఘవేంద్ర, నక్కా మణికంఠ, బండారు వెంకటరత్నంనాయుడు, నిమ్మల నాగేంద్ర, ఆరేటి రాము, పుప్పాల టింకూ, ఎస్ వినోద్, చుండూరి బోగారావు తదితరులు ఉన్నారు.


కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న రవీంద్రభారతి స్కూల్ చిన్నారులు

ముందుగానే కృష్ణాష్టమి వేడుకలు

ఆకివీడు: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు విద్యార్థులు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ముందుగానే రవీంద్రభారతి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మూడు రోజులు వరుసగా పాఠశాలలకు సెలవులు రావడంతో శుక్రవారం విద్యార్థినులు గోపికలు-విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణుని గాథలు, బాల్యం విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉట్టి కొట్టించారు. కార్యక్రమంలో రవీంద్రభారతి ప్రిన్సిపాల్ పీఆర్‌ఎన్ గోవిందరాజు, జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

17 నుంచి సోపానం ఇంటర్వ్యూలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో స్వయం ఉపాధిసోపానం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జె.రేణుకమ్మ తెలిపారు. ఈనెల 17న దూబచర్ల ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 18న దూబచర్ల బ్యాంక్ఆఫ్ఇండియా, 21న కైకరం స్టేట్‌బ్యాంక్, 22న కాగుపాడు ఆంధ్రాబ్యాంక్, 23న నారాయణపురం స్టేట్‌బ్యాంక్, 24న ఉంగుటూరు యూనియన్‌బ్యాంక్, 26న చేబ్రోలు ఆంధ్రాబ్యాంక్, 29న బాదంపూడి స్టేట్‌బ్యాంక్ఆఫ్‌హైదరాబాద్ వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఆయా ఇంటర్వ్యూల్లో కాపు,యస్సీ,యస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ క్రిస్టియన్‌లకు చెందిన రుణాలకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు మండలపరిషత్‌కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

ప్రజా సేవ



సీసీ రహదారుల ఏర్పాటుకు కృషి

భగవాన్, సర్పంచ్ - బాదంపూడి

“ గ్రామంలో దాతల సహకారంతో ఎల్‌ఈడీ విద్యుత్ బల్బులను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామంలో సీసీ రహదారులతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ప్రధానంగా యస్సీ,యస్టీ ఏరియాలో ఎన్‌ఆర్‌ఐజీయస్ గ్రాంట్ ద్వారా సీసీ రహదారులు నిర్మిస్తున్నాం. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేస్తున్నాం. అనుమతులు లేకుండా లేఅవుట్‌లు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ”

● ఉంగుటూరు

15న ఆధ్యాత్మిక సాంస్కృతిక పోటీలు

భీమడోలు : భీమడోలు గ్రామంలో బ్రహ్మకుమారి పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా అధ్యాత్మిక సంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. భీమడోలు గణపతి సెంటర్ సమీపంలో ఉన్న పాఠశాలలో 15వ తేదీ 5 గంటల నుంచి జరిగే ఈ సంస్కృతిక పోటీల్లో ఫ్యాన్సీడ్రస్ కాంపిటేషన్, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహిస్తామని పాఠశాల సిబ్బంది తెలిపారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

ఉంగుటూరు: నారాయణపురంలో ఉషోదయ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ టీకాలు వేసినట్లు చేబ్రోలు పీహెచ్‌సీ హెల్త్‌సూపర్‌వైజర్ ఉమ తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఉషోదయ డైరెక్టర్ గుణ్ణంనరేన్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై
భీమడోలు :	
శ్రీనివాస	నక్షత్రం



గణపవరం సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న ఇందిరమ్మకాలనీ వాసులు



సెల్‌ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న టీడీపీ నేత లచ్చిరాజు

ఇందిరమ్మ కాలనీకి నీటి సరఫరా నిలిపివేత

కాలనీ వాసుల ఆగ్రహం..

గణపవరం సెంటర్‌లో రాస్తారోకో

ఏలూరు-భీమవరం-తాడేపల్లిగూడెం రహదారిలో కిలోమీటరు మేర నిలిచిపోయిన వాహనాలు

కార్యదర్శి హామీతో ఆందోళన విరమణ

గణపవరం:

రాష్ట్రంలోనే అతిపెద్ద మోడల్ కాలనీగా గుర్తింపు పొందిన గణపవరం ఇందిరమ్మ కాలనీ వాసులకు గ్రామపంచాయతీ తాగునీరు నిలుపుదలచేయడంతో కాలనీవాసుల ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. శుక్రవారం తాగునీరు బంద్‌చేయడంతో కాలనీవాసులంతా నినాదాలు చేసుకుంటూ గణపవరం మూడు రోడ్ల కూడలి సెంటర్‌కు చేరుకున్నారు. రాస్తారోకో నిర్వహించారు. రెండుగంటల పాటు ఆందోళన కొనసాగింది. ఏలూరు-భీమవరం, తాడేపల్లిగూడెం-గణపవరం మూడు రోడ్లలోను కిలోమీటరు పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. గణపవరం యస్సై హరికృష్ణ, నిడమర్రు యస్సై యం.వీరబాబుల నేతృత్వంలో రెండు పోలీస్‌స్టేషన్‌ల నుంచి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులకు సర్దిచెప్పేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. పోలీసులకు, ఆందోళనకారులకు వాగ్వివాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆర్‌ఐ సంధ్యాకుమారి, వీఆర్వోలు ప్రసాద్,కన్నబాబులు ఆందోళనవిరమించాలాని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అయినా కాలనీవాసులు వినిపించుకోలేదు. పంచాయతీఅధికారులు తాగునీరు నిలుపుదలచేయడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని, తాగునీరు ఇచ్చేవరకు కదిలే ప్రసక్తి లేదని భీష్మించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నంద్యాల మదన్‌మోహన్ లచ్చిరాజు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు సరిపల్లె శ్రీనివాసరాజు, ఎంపీటీసీ ఉన్నమట్ల సునీతలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపచేసేందుకు ప్రయత్నించారు. నీటిసరఫరా నిలుపుదలపై అధికారులను వారు తప్పుపట్టారు. గ్రామకార్యదర్శి కిషోర్ ఆందోళనకారుల వద్దకు చేరుకున్నారు. తెలుగుదేశంనాయకులు కార్యదర్శి మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్నది. ఇందిరమ్మకాలనీకి తక్షణమే తాగునీటిని పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను కాలనీవాసులు తాత్కాలికంగా విరమించారు.

ఇదీ నేపథ్యం..

ఇందిరమ్మ కాలనీలో ఉన్న వాటర్ ట్యాంకు నుంచి పక్కనే ఉన్న చిన రామచంద్రపురానికి తాగునీరు సరఫరా కావాల్సి ఉన్నది. అయితే దీనికి ఇందిరమ్మ కాలనీ వాసులు అభ్యతరం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీకే పూర్తిస్థాయిలో నీరు సరిపోవడం లేదని, అందువల్ల ఇతర కాలనీలకు తమ నీటిని ఇవ్వబోమని వారు తేల్చారు. దీనిపై చిన రామచంద్రపురం కాలనీ వాసులు గురువారం ఆందోళన చేశారు. ఇదిలావుండగా జగన్నాథపుం నుంచి ఇందిరమ్మ కాలనీలోని ట్యాంకుకు వెళ్ళే మెయిన్ వాటర్ పైప్‌లైన్‌లను అడ్డుకుంటామని చిన రామచంద్రపురం గ్రామస్థులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ వారు ఇందిరమ్మ కాలనీ వాసులకు నీటి సరఫరా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.

పంచాయతీలు, సొసైటీలకు చేప నారు

మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్

ఉంగుటూరు: బాదంపూడి మంచినీటి మత్స్య అభివృద్ధి కేంద్రంలో పెంచుతున్న చేప నారును ఆశాఖ కమిషనర్ రామశంకర్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని పంచాయతీలు, సొసైటీలకు నారు సరఫరా చేస్తున్నామన్నారు. వివరాలను ఆశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.అంజలిని అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా యస్సీ,యస్టీ మత్స్యకార సొసైటీలకు నారును ఉచితంగా పంపిణీ చేస్తున్నదని, ఆ సొసైటీలు తల్లి చేపలు పెంచుకుని వాటి ద్వారా చేప నారును ఉత్పత్తి చేసే స్థాయికి రావాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీడైరెక్టర్ వివిరావు, ఏడీఏ రాధాకృష్ణ, బాదంపూడి ఎఫ్‌డివో ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చేప నారును పరిశీలిస్తున్న కమిషనర్ రామశంకర్‌నాయక్

స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ

కాశీపాడు (గణపవరం): గ్రామ సీమల్లో బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన ద్వారానే ఆరోగ్య సీమలుగా రూపొందుతాయని సర్పంచ్ తోట దుర్గాభవానీ అన్నారు. శుక్రవారం కాశీపాడులో స్వచ్ఛభారత్‌లో భాగంగా బహిరంగ మలమూత్రవిసర్జన నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ బలగం శ్రీనివాస్, మండల వ్యవసాయఅధికారి పార్థసారథి, కార్యదర్శి నాగరాజు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

గణపవరం: భువనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదలచేస్తున్నామని తాడేపల్లిగూడెం డీఈ ఎస్.జనార్ధనరావు తెలిపారు. శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ నాయకుల స్వీట్లు పంపిణీ

గణపవరం: అద్భుతమైన వాగ్ధాటి, సుదీర్ఘ అనుభవం ఉన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేయడం అభినందనీయమని బీజేపీ జిల్లా పూర్వాధ్యక్షులు ఆర్‌వియస్ రాజు అన్నారు. శుక్రవారం వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గణపవరం కన్యకాపరమేశ్వరీవర్తకసంఘ భవనంలో స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్యనాయుడితో కలిసి తాను పార్టీలో పని చేశానని, తాను జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో గణపవరం, నిడమర్రు మండల గ్రామాల్లో జెండా స్థూపావిష్కరణ చేశామని గుర్తుచేశారు.

కంటి వైద్య పరీక్షలు

గణపవరం: సరిపల్లెలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 110 మందికి కళ్ళజోళ్ళను, ఉచితంగా మందులు అందించారు. శస్త్రచికిత్సకు ఎంపిక చేసిన వారిని రాజమండ్రి రిఫర్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎఫ్ ఉపాధ్యక్షులు నక్రేన్‌పిథేన్ కాంగ్, జిఎం లతాకూమ్‌వే, సర్పంచ్ గేదెల పాండురంగారావు పాల్గొన్నారు

పూళ్ళలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

భీమడోలు : పూళ్ళ గ్రామంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఎంఆర్ టీకా పంపిణీ చేశారు. పూళ్ళ ప్రభుత్వపాఠశాల, ప్రజ్ఞా ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు వైద్యసిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌వో లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 33 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల్లోని విద్యార్థులందరికీ టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆరోగ్యకార్యకర్తలు ప్రమీల, విజయకుమారి, అజీముల్లా బేగ్, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీకి సిద్ధమైన వలంటీర్లు

వైద్య కేంద్రంలో స్వచ్ఛభారత్

భీమడోలు : ప్రజలు ఆరోగ్యకరమైన అలవాట్లను మెరుగుపరుచుకోవాలని భీమడోలు సామాజిక వైద్య కేంద్రం వైద్యురాలు నిర్మలాగ్లోరీ అన్నారు. నెహ్రూయువజన కేంద్రం ఆధ్వర్యంలో భీమడోలు సామాజిక వైద్యకేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యకేంద్ర పరిసర ప్రాంతాలను వాలంటీర్లు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్లు లావణ్య, గణేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మసీద్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గన్ని

మసీద్‌కు మరమ్మతులు పూర్తి

ఉంగుటూరు: ఉంగుటూరులోని మసీద్‌ను రూ.2లక్షలతో మరమ్మతులు చేసి పునరుద్ధరించారు. శుక్రవారం ఎమ్మెల్యే గన్నివీరాంజనేయులు మసీద్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా శ్రీలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్‌పాతూరి విజయ్‌కుమార్, స్థానిక నాయకులు బండారు మధు, రెడ్డిసూర్యచంద్రరావు, మసీద్ అధ్యక్షులు షేక్‌నజీజ్, కార్యదర్శి రెహమాన్ పాల్గొన్నారు.



చేబ్రోలులో బాలికలకు ఉచిత బస్‌పాసులు అందించిన దృశ్యం

వైసీపీ నాయకుల వితరణలు

ఉంగుటూరు: చేబ్రోలు గ్రామంలో వైసీపీ నాయకులు వితరణ చేసిన పనులను నియోజకవర్గ ఇన్‌చార్జి పుప్పాలవాసుబాబు ప్రారంభించారు. గ్రామానికి చెందిన మంతెన ప్రకాష్ రూ.20వేలతో అంగన్‌వాడీ కేంద్రానికి మెస్ ఏర్పాటు చేశారు. యెలిశెట్టినానాజీ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి ఎలిమెంటరీ పాఠశాలకు గేటును అందజేశారు. అలాగే బాలికల హైస్కూల్‌లో 103 మంది విద్యార్థినులకు బస్‌పాస్‌లు అందించారు. ఆయా కార్యక్రమాల్లో వాసుబాబుతో పాటు గ్రామ సర్పంచ్ కరణంబుజ్జి, ఎస్ఎంసీ చైర్మన్ కోటేశ్వరరావు, మండల వైసీపీ కన్వీనర్ మరడా వెంకటమంగారావు, పుప్పాల గోపి, బూరుగుపల్లి ఆంజనేయులు, కె.మోహన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పివి రమణ పాల్గొన్నారు.